# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం, 14 జూన్ 2024 | సంపుటి: 17 | సంచిక: 41 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , జేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:47 PM. దిన ఆనందాది యోగము : చర యోగము , ఫలితము: వృధా ప్రయాణములు, చెడు వార్తలు వినుట

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com


## జి 7 దేశాల సదస్సులో పాల్గొననున్న మోడీ

**ప్రధాని మోడీ ఇటలీ పయనం**



న్యూఢిల్లీ,జూన్13: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటలీకి పయనమయ్యారు. ప్రధాని జార్జియా మెలోనీ ఆహ్వానం మేరకు ఆ దేశంలో ప్రారంభమైన జీ7 దేశాల వార్షిక సదస్సులో ఆయన పాల్గొననున్నారు. కేంద్రంలో వరుసగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు మిగతా 2లో..

## బక్రీద్ రోజు గోవధ నిషేధం

**అధికారులను ఆదేశించిన హైకోర్టు**



హైదరాబాద్,జూన్13: బక్రీద్ పండగ సందర్భంగా గోవధ జరగకుండా చూడాలని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు గోవులను తరలించకుండా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. జంతు వధ చట్టం పటిష్ఠంగా అమలు చేస్తున్నట్లు హైకోర్టుకు ప్రభుత్వ తరఫు న్యాయవాది తెలిపారు. మూడు కమిషనరేట్ల మిగతా 2లో..

# నీట్‌లో 1563 మందికి గ్రేస్‌మార్కుల తొలగింపు

## వారికి మరోమారు పరీక్షరాసే అవకాశం



- లేదంటే గ్రేస్‌మార్కులు లేకుండా ఇంటర్వ్యూ
- సుప్రీంకు తెలియచేసిన కేంద్ర ప్రభుత్వం
- నీట్ కౌన్సిలింగ్‌పై స్టేకు సుప్రీం నిరాకరణ
- విచారణ జూలై 8కు వాయిదా

న్యూఢిల్లీ,జూన్13: ఎంబీబీఎస్, బీడీఎస్..ఇతర వైద్య కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించిన జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష (నీట్)- యూజీ 2024లో అక్రమాలు చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తిన వేళ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. నీట్ ఫలితాల్లో 1500 మందికి పైగా అభ్యర్థులకు ఇచ్చిన గ్రేస్ మార్కులను తొలగిస్తామని సుప్రీంకోర్టుకు తెలియజేసింది. వారికి మళ్లీ పరీక్ష రాసే అవకాశం కల్పిస్తామని చెప్పింది. ఈ ఏడాది జరిగిన నీట్ పరీక్షలో 1563 మంది విద్యార్థులకు అదనంగా గ్రేస్ మార్కులు ఇచ్చారు. ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యపుస్తకాల్లో మార్పులు, పరీక్ష కేంద్రాల వద్ద సమయం కోల్పోవడంతో వీటిని కలిపారు. అయితే దీనిపై అభ్యంతరాలు వ్యక్తమవడంతో పాటు నీట్ పరీక్షలో అక్రమాలపై ఆరోపణలు రావడంతో గతవారం కేంద్ర విద్యాశాఖ నలుగురు సభ్యులతో కమిటీ వేసింది. కోల్పోయిన సమయానికి పరిహారంగా గ్రేస్ మార్కులు పొందిన 1563 విద్యార్థులపై ఈ కమిటీ విచారణ జరిపి నివేదిక సమర్పించింది.

కమిటీ నిర్ణయాలను కేంద్రం గురువారం సుప్రీంకోర్టుకు తెలియజేసింది. 'కోల్పోయిన సమయానికి పరిహారంగా గ్రేస్ మార్కులు పొందిన ఆ 1563 మంది విద్యార్థుల స్కోర్ కార్డులను మిగతా 12లో..



# ఆగస్టు 15 నాటికి ఎన్కూరు.. లింకు కెనాల్ పూర్తి

## లక్షా 20 వేల ఎకరాలకు గోదావరి నీళ్లను అందిస్తాం

- సీతారామ ప్రాజెక్టు రీ డిజైనింగ్ పేరిట 20వేల కోట్లు పెంచారు
- ఏన్కూరు లింకు కెనాల్ కు 72 కోట్ల నిధులు మంజూరు
- గత ప్రభుత్వం 8వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరా కూడా సాగునీరు ఇవ్వలేదు
- సీతారామ ప్రాజెక్ట్ లిఫ్ట్ ఇరిగేషన్ పంప్ హౌస్ పనులను పరిశీలించిన మంత్రుల బృందం
- ఇరిగేషన్ అధికారుల సమీక్షలో మాట్లాడిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఉత్తంకుమార్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూన్ 13, ప్రజాజ్యోతి
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం అమ్మవారి పల్లి గ్రామంలోని సీతారామ ప్రాజెక్ట్ హెడ్ రెగ్యులేటరీ వద్ద గురువారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రాష్ట్ర నీటిపారుదల, ఆహారం పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార చేనేతల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. హెలిక్యాప్టర్లో చేరుకుని సీతారామ ప్రాజెక్టు వ్యూ పాయింట్ సందర్శించి, ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు. వ్యూ పాయింట్ వద్ద సాగునీటి అధికారులు ఏర్పాటుచేసిన సీతారామ ప్రాజెక్ట్ ఫోటో ప్రజెంటేషన్ ను మంత్రుల బృందం తిలకించారు. ఇప్పటివరకు పూర్తయిన సీతారామ ప్రాజెక్టు పనుల వివరాలను డిప్యూటీ సీఎం, మిగతా 12లో..


# పాఠ్యపుస్తకాలు వెనక్కు..

## తెలుగు పాఠ్య పుస్తకాలపై గందరగోళం

### ముందు మాటలో సీఎంగా కేసీఆర్ పేరు..

సిఎం పేరు మార్చకుండా విద్యాశాఖ ప్రింట్

పాఠ్య పుస్తకాలను వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు



హైదరాబాద్,జూన్ 13:
ఒకటి నుండి 10 వ తరగతి వరకు తెలుగు పాఠ్య పుస్తకాన్ని, వర్క్ బుక్ లను విద్యార్థుల నుండి వెనక్కి తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. స్కూళ్లు రీఓపెన్ కావడంతో.. విద్యార్థులకు ప్రభుత్వం పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసిన విషయం తెలిసిందే. ముందు మాటను మార్చకుండా విద్యాశాఖ ప్రింట్ చేయడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. ముందు మాటలో ముఖ్యమంత్రిగా కేసీఆర్, విద్యాశాఖ మంత్రిగా సబితా ఇంద్రా రెడ్డిల పేర్లు 2015లో విద్యాశాఖలో ఉన్న మిగతా 2లో..

## పాఠ్యపుస్తకాలను తిరిగి తెప్పించడం దారుణం

**ముందుమాటలో కేసీఆర్ పేరు ఉంటే తప్పేంటి?**

**డబ్బులు వృథా చేయడంతప్ప మరోటి కాదు**

**ప్రభుత్వ నిర్ణయంపై మండిపడ్డ సబిత, దేశిపతి**

హైదరాబాద్,జూన్13: తెలుగు పాఠ్యపుస్తకాల్లో కేసీఆర్ పేరుంటే తప్పేంటని మాజీ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పక్క రాష్ట్రంలో జగన్ బొమ్మలతో కూడిన కిట్లను పిల్లలకు యథావిధిగా పంపిణీ చేయాలని, ప్రజాధనం వృథా చేయొద్దని అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ సీఎం చంద్రబాబు హుందాగా వ్యవహరించారు. ఆయనను చూసి నేర్చుకోవాలని రేవంత్‌కు సబిత చురకలంటించారు. ఒకటి నుంచి పదో తరగతి మిగతా 12లో..

## భద్రతా సలహాదారుగా అజిత్ దభోల్

**మరోమారు నియామకానికి ప్రధాని ఆమోదం**

**కాశ్మీర్‌లో ఉగ్రదాడులపై కేంద్రం సీరియస్**

**భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ సమీక్ష**


**ఉగ్రమూకలను ఏరేయాలని ఆదేశం**

న్యూఢిల్లీ,జూన్13: ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో కేంద్రంలో నూతన సర్కారు కొలువు దీరింది. ఈ క్రమంలోనే దేశ భద్రత అంశానికి సంబంధించి కీలకమైన నిర్ణయం మిగతా 2లో..

# కాళేశ్వరంపై విచారణవేగవంతం

## హరీష్‌రావుకు నోటీసులు ఇచ్చే అవకాశం!

### కాళేశ్వరం విచారణ కమిషన్ ముందుకు ఇంజనీర్లు



హైదరాబాద్,జూన్ 13:
కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో బ్యారేజీల నిర్మాణంపై విచారణ ఊపందుకుంది. ఏజెన్సీలను అఫిడవిట్ ఫైల్ చేయమని కాళేశ్వరం కమిషన్ చైర్మన్ చీఫ్ జస్టిస్ చంద్రఘోష్ స్పష్టం చేశారు. ఆ అఫిడవిట్లపై విచారణ కొనసాగుతోందని వివరించారు. టెక్నికల్ అంశాలు సిద్దమైన తర్వాత ప్రజా ప్రతినిధులకు నోటీసులు ఇస్తామని పేర్కొన్నారు. ఆ తర్వాత భారీ నీటిపారుదల శాఖా మంత్రి, ముఖ్యమంత్రిని విచారణకు పిలుస్తామని వెల్లడించారు. జూలై రెండో వారం లేదంటే ఆ తర్వాత విచారణకు పిలుస్తామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ మంత్రి హరీశ్ రావుకు త్వరలో నోటీసులు అందే అవకాశం ఉంది. ఆ తర్వాత కేసీఆర్‌కు ఇస్తారని తెలుస్తోంది. మిగతా 2లో..

# రాష్ట్రంలో మహిళాశక్తి క్యాంటీన్లు

## ఏర్పాట్లపై అధికారులతో సిఎస్ సమీక్ష

### ఇతర రాష్ట్రాల క్యాంటీన్ల పనితీరుపై ఆరా



హైదరాబాద్,జూన్ 13: సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో 'మహిళా శక్తి క్యాంటీన్ సర్వీస్'లను ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. రాష్ట్రంలో క్యాంటీన్ సర్వీస్‌ల ఏర్పాటుపై గురువారం సచివాలయంలో మిగతా 2లో..

## ఎంసిఆర్ హెచ్‌ఆర్‌డిలో క్యాంప్ కార్యాలయం

### సిఎం రేవంత్ అనుమతితో కొత్త భవన నిర్మాణం

హైదరాబాద్,జూన్13: మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో అధునాతన వసతులతో సీఎం క్యాంప్ ఆఫీసు సిద్ధమవుతోంది. కమాండ్ కంట్రోల్‌లో తొలుత క్యాంప్ ఆఫీస్ చేద్దామనుకున్నా వద్దనుకున్నట్లు సమాచారం. గతంలో మానవవనరుల సంస్థలో క్యాంప్ కార్యాలయం ఉంటుందని ప్రచారం జరిగింది.

మిగతా 2లో..

# అరుణాచల్ సిఎంగా పెమాఖండూ

## వరుసగా మూడోసారి ప్రమాణం



ఇటానగర్,జూన్13: అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పెమా ఖండూ గురువారం ప్రమాణస్వీకారం చేశారు. ఆయన ముఖ్యమంత్రిగా కొనసాగడం వరుసగా ఇది మూడోసారి. ఆయనతో పాటు ఉపముఖ్యమంత్రిగా బిజెపికి చెందిన చౌనా మే కూడా ప్రమాణ స్వీకారం చేశారు.అరుణాచల్ ప్రదేశ్ మిగతా 2లో..

## టీజీ లాసెట్, పీజీఎల్‌సెట్ 2024 ఫలితాలు విడుదల

హైదరాబాద్,జూన్ 13: టీజీ లాసెట్, పీజీఎల్‌సెట్ 2024 ఫలితాలు గురువారం విడుదల అయ్యాయి. మధ్యాహ్నం ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆర్ లింబాద్రి, ఓయూ ఇంచార్జి వీసీ దాన కిశోర్ కలిసి ఫలితాలను విడుదల చేశారు. ఫలితాలలను వెబ్‌సైట్ లింక్÷-లో అందుబాటులో ఉంచారు. లాసెట్, పీజీఎల్‌సెట్‌కు కలిపి 20,268 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. 29,258 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. లాసెట్ ఫలితాల్లో 72.66 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు. జూన్ 3వ తేదీన టీఎస్ లాసెట్ పరీక్షలను నిర్వహించారు. ఉదయం 9 నుంచి 10.30 వరకు మొదటి సెషన్ జరిగింది. ఇక మధ్యాహ్నం 12.30 నుంచి 2 గంటల వరకు రెండో సెషన్, సాయంత్రం 4 నుంచి 5.30 గంటల వరకు మూడో సెషన్ పరీక్షను నిర్వహించారు.

# పగ, ప్రతీకారా రాజకీయాలకు పరాకాష్ట

## 24 గంటల కరెంట్ ఇచ్చినందుకు కేసీఆర్‌కు నోటీసులా!

### సిఎం రేవంత్‌కు దాసోజు బహిరంగ లేఖ



హైదరాబాద్,జూన్ 13: పగ ప్రతీకార రాజకీయాల కుయుక్తులకు పరాకాష్టగా సీఎం రేవంత్ రెడ్డి పాలన మారిందని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ అన్నారు. ఆయన పాలన చాలా అధ్వాన్నంగా ఉందని విమర్శించారు. విద్యుత్ లోటుతో సతమతమవుతున్న రాష్ట్రానికి మిగులు విద్యుత్తు అందించి వెలుగులు విరజిమ్మే తెలంగాణగా తీర్చిదిద్దినందుకు కేసీఆర్‌కు సంజాయిషీ నోటీసులు ఇస్తారా అని ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి దాసోజు శ్రవణ్ బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ రైతాంగానికి 24 గంటలు ఉచిత విద్యుత్తు అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపినందుకు కేసీఆర్‌కు సంజాయిషీ నోటీసులా అని దాసోజు శ్రవణ్ ప్రశ్నించారు. ప్రతి ఇంటికి, ప్రతి పరిశ్రమకు నిరంతర విద్యుత్తు సరఫరా చేసి, అభివృద్ధికి దారితీసినందుకు కేసీఆర్‌కు సంజాయిషీ నోటీసులా అని మిగతా 2లో..

## దేశీయంగా బొగ్గు ఉత్పత్తి పెంచుతాం

**స్వయంసమృద్ధి సాధించేలా కృషి**

**బాధ్యతలు స్వీకరించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

న్యూఢిల్లీ,జూన్13: బొగ్గు ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధిస్తామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. విదేశాలపై ఆధారపడే రోజులు పోయేలా చూస్తామని అన్నారు. మోదీ హయాంలో కోతలు లేకుండా విద్యుత్ అందిస్తున్నామని కిషన్‌రెడ్డి అన్నారు. అధికంగా బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని చెప్పారు. దిల్లీలో గురువారం ఆయన కేంద్రమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. మనం ఇతర దేశాల నుంచి బొగ్గు దిగుమతి చేసుకుంటున్నాం. రానున్న రోజుల్లో దిగుమతి తగ్గించి మిగతా 2లో..





## ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న ప్రమాణం

### ప్రమాణం చేయించిన చైర్మన్ గుత్తా

హైదరాబాద్,జూన్13: గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ప్రమాణ స్వీకారం చేశారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సమక్షంలో ప్రమాణం చేశారు. మండలి చైర్మన్ ఛాంబర్ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఇప్పటి వరకు ఏ పదవి చేయలేదని తనను గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా గెలిపించిన అందరికి దన్యవాదాలని అన్నారు. తనపై నమ్మకంతో ఓట్లు వేసిన గ్రాడ్యుయేట్లందరికి ధన్యవాదాలని బాధ్యత గలిగిన వ్యక్తిగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణా రావు, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంఛార్జి దీపా దాస్ మున్షీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఆదాయం పెరగాలంటే... కిలోబియ్యం పోవాల్సిందే !

తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వం అందచేస్తున్న కిలో రూపాయి బియ్యం పథకం గుదిబండగా మారింది. ఆదాయ మార్గాలపై అధ్యయనం చేస్తున్న ప్రభుత్వ పెద్దలు ఈ గుదిబండ పథకాన్ని మాత్రం కదిలించడం లేదు. కొత్తగా రేషన్ కార్డులు ఇసతామంటున్న పాలకులు ముందుగా పేదరికంలో ఉన్న కుటుంబాలను గుర్తించాలి. వారికి మాత్రమే రేషన్ కార్డులు ఇవ్వాలి. కేవలం బియయం కార్డులు మాత్రమే ఇవ్వాలి. ఎపిలో అధికారం చేపట్టిన సిఎం చంద్రబాబు ప్రక్షాళన ఈ దిశగా మొదలు పెడితే మంచిది. ఇబ్బడిముబ్బడిగా పెన్షన్లు, రేషన్ కార్డులు, కిలో రూపాయి బియ్యం పథకాలను సమీక్షించకుంటే గుదిబండగా మారి, ప్రజల ఆదాయాన్ని కొల్లగొడుతాయి. పేదలకు పట్టెడన్నం పెట్టాలన్న సంకల్పంతో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆరామారావు కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టారు. దాదాపు 41 ఏళ్ల కిందటి మాట. కానీ ఇప్పుడు అదే బియ్యం ధర 40 నుంచి 50కిచేరింది. కానీ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కిలో రూపాయకే బియ్యం ఇస్తున్నారు. ఈ బియ్యాన్ని అమ్ముకోవడం, వ్యాపారంచేసుకోవడం అన్నది జరుగు తోంది. చాలామంది హోటళ్లకు అమ్ముకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై దాదాపు 20రూపాయలకు పైగగానే సబ్సిడీ ఇస్తోంది. ఇలా ఖర్చుతో కూడుకున్న పథకం అమలు చేయడం ఎంతవరకు న్యాయం. ప్రజల డబ్బును ఇలా అధికారికంగా దుర్వినయోగం చేయడం సరికాదు. ఖచ్చితంగా సమీక్షించాల్సిన పథకాల్లో కిలో రూపాయి బియ్యం పథకం ముందు వరసలో ఉంటుంది. చంద్రబాబు మాత్రమే దీనిని తొలుత సమీక్షించి నిర్ణయం తీసుకోగలరు. కొత్తిమీర పది, ఉల్లిగడ్డలు 50కి చేరిన తరుణంలో ఇంకా కిలో రూఆయికే బియ్యం ఇస్తామంటే కుదరదు. ఇది ప్రజలను వంచించడం తప్ప మరోటి కాదు. గతంలో ఇదే పథకాన్ని సమీక్షించి కిలో 5 రూపాయలు చేసిన ఘనత చంద్రబాబుది. ఉమ్మడి ఎపిలో ఆయన దీనిని సమీక్షించి, ప్రజాభిప్రాయంతో 5 రూపాయలకు కిలో బియ్యం చేశారు. కానీ కిరణ్ కుమార్ రెడ్డి సిఎం అయ్యాక దీనిని కిలో రూపాయి బియ్యంగా మార్చి దివాళా పథకంగా చేశారు. ప్రజల డబ్బును దుబారా చేస్తున్న ఈ పథకం విధానాన్ని విధిగా సమీక్షించాలి. పక్కదారి పడుతున్న పథకంపై కన్నేయాల్సిందే. నిరుపేదలకు ఉచిత పథకాలపై సమీక్షించ కుంటే తెలుగు రాష్ట్రాల్లో ఆర్థికమాంద్యం కూడా తీవ్ర ప్రభావం చూపగలదు. ప్రజలు చెమటోడ్చి పన్నుల రూపంలో కట్టిన డబ్బులు వృధా పథకాలతో దుబారా చేస్తున్న పథకాలకు చరమగీతం పలకాలి. ప్రజల డబ్బులకు జవాబుదారీగా ఉండాల్సిన పాలకులు తమకు అనుగుణంగా, ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను కొనసాగించడం సరికాదు. నిరుపేదల కడుపు నింపడానికి పంపిణీ చేయాల్సిన రాయితీ బియ్యం యథేచ్ఛగా నల్ల బజారుకు తరలి అక్రమార్కుల పరం అవుతోంది. సిబ్బంది కొరత, కొరవడిన తనిఖీలకు ప్రజల అమాయకత్వం జత కలవడంతో ప్రజా పంపిణీ వ్యవస్థ గాడి తప్పింది. బియ్యం అక్రమ రవాణా చేయడం నిత్యకృత్యంగా మారినా అరికట్టాల్సిన అధికారులు చేష్టలుడిగి ప్రేక్షక పాత్రకు పరిమితమవుతున్నారు. రేషన్ దుకాణాల సమయపాలనకు తిలోదకాలు ఇవ్వడం,నిత్యావసర సరకులు వచ్చినా రాలేదని గద్దించడం, కార్డులను డీలర్లు తమ వద్దే ఉంచుకొని బియ్యాన్ని స్వాహా చేస్తూ రాష్ట్రాలను దాటిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అమాయక ప్రజలు చేసేది లేక ఆవేదన చెందుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆనాటి ముఖ్యంత్రి ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాలకు బియ్యం అందచేయాలన్న లక్ష్యంతో కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని అమలు చేశారు. ఆనాడది సంచలన నిర్ణయంగా నిలిచింది. ఆ తరవాత చంద్రబాబు సిఎం అయ్యాక దానిని ఐదు రూపాయలకు పెంచారు. దీంతో కొంత దుబారా తగ్గిందనే చెప్పాలి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిక మళ్లీ కిలో రెండు రూపాయలకు చేశారు. ఇలా చేయడం వల్ల కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలు దాగి ఉన్నాయి. దీనిని కిరణ్ కుమార్ రెడ్డి సర్కార్ కిలో రూపాయికే మార్చడం ద్వారా అక్రమాలకు తెరలేపారు. కిలో రూపాయికి బియ్యం ఇవ్వడం వల్ల ఏదో ఘనకార్యం చేశామని గొప్పగా ప్రకటించుకున్నారు. రూపాయికి కొత్తిమీర కూడా లభించని ఈ రోజుల్లో ఇంకా ఈ పథకాన్నికొనసాగించడం ఆర్థిక భారం తప్ప మరోటి కాదు. ఆర్థిక మందగమనం నేపథ్యంలో అనేక పథకాలను సమీక్షించాల్సి ఉంది. బియ్యం పథకంపై ఆజమాయిషీ లేకపోవడం వల్ల చౌక బియ్యాన్ని తినడానికి బదులు అమ్ముకోవడానకే ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఇది కొందరికి వనరుగా, మరికొందరికి ఆదాయ వనరుగా మారింది. ఈ బియ్యంతో హోటళ్లలో టిఫిన్లు తయారవు తున్నాయి. అలాగే సరిహద్దులు దాటి సన్నబియ్యంగా మారుతున్నాయి. పాలకుల దూరాలోచన లేని కారణంగా ఈ బియ్యం కేవలం వ్యాపార దృక్పథంతో సాగుతున్నాయి.

తెలంగాణ జిల్లాలకు మహారాష్ట్ర అతి సమీపంలో ఉండటం, అక్కడ బియ్యం ధర అధికంగా ఉండటంతో పేదల ఆకలి తీర్చాల్సిన రాయితీ బియ్యాన్ని అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. రైళ్లలో అక్రమ రవాణా జరుగుతున్నా, బియ్యాన్ని పోలీసులు పట్టుకోవడం నిత్యం జరుగుతున్నా అవకతవకలకు అడ్డుకట్ట పడడం లేదు. దీనిపై సమీక్షించి కఠినంగా వ్యవహరించడంతో పాటు కిలో రూపాయిని కనీసం ఐదు రూపాయలకు పెంచాల్సిన అవసరం ఉంది. ఈ మొత్తాన్ని రైతుల కు మద్దతు ధరలకు కేటాయిస్తే మరీ మంచిది. వేలకోట్లు దండగమారి పథకానికి ఖర్చు చేస్తున్నారు. వేలకోట్లు ఈ పథకం కోసం ఖర్చవుతున్నా మళ్లీ సమీక్ష చేయలేక పోతున్నారు. ఎక్కడ ఓట్లు పోతాయో అన్న అభయం వెన్నాడుతున్నట్లుగా ఉంది. రేషన్ కార్డులు తగ్గించడమంటే పేదవారికి బియ్యం దక్కకుండా అడ్డుకోవడం కాదు. రేషన్ బియ్యం తినే ప్రతిఒక్కరికీ బియ్యం అందిస్తాం అంటూ ప్రజలు కట్టే పన్నులకు పాతరేస్తున్నారు. చౌకధరలకు తీసుకుని బయట అమ్ముకునే వారిని గుర్తించి తొలగించడం లేదు. కార్డులు తగ్గించకున్నా అక్రమాలపై దృష్టి పెట్టడం లేదు. పేదలకు బియ్యం అందించాలన్న సదుద్దేశ్యాన్ని ఎవరూ కాదనలేరు. కానీ రూపాయికే ఇవ్వాలనుకోవడం, అలా ఇచ్చిన బియ్యం అక్రమంగా తరలకుండా కఠినంగా చర్య తీసుకోకపోవమే ఆక్షేపణీయం. అందుకే ఆదాయవనరులపై దృష్టి పెట్టేముందు..దీనిని సమీక్షించి దుబారా అరికట్టగలిగితే ఆదాయం కిందనే చూడవచ్చు.

## పగ, ప్రతీకారా రాజకీయాలకు
# పరాకాష్ట

మొదటిపేజీ తరువాయి..

నిలదీశారు. ప్రతీకార రాజకీయాలను పక్కనబెట్టి, ప్రజాసంక్షేమం కోసం కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి హితవు పలికారు. గత ప్రభుత్వంలో మాదిరిగా 24 గంటల విద్యుత్తు సరఫరా చేయాలని ప్రజలను డిమాండ్ చేస్తున్నారని దాసోజు శ్రవణ్ తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను, అభివృద్ధిని అడ్డుకునే మీ దుష్ప్రయత్నాలను విరమించాలని సూచించారు. కేసీఆర్ నాయకత్వంలో వెలుగులు విరజిమ్మిన రాష్ట్రం, కరెంట్ లోటుతో సతమతమవుతున్న ప్రస్తుత పరిస్థితిని మీ ప్రతీకార రాజకీయాలతో మరింత కష్టతరం చేయడం సరికాదని హితవు పలికారు. హామీల అమలు చేతకాని గుంపు మేస్త్రీగా డివెర్షన్ పాలిటిక్స్ చేస్తూ సంజాయిషీల ప్రతీకార రాజకీయాలకు తెరలేపారని విమర్శించారు. రుణ మాఫీ, రైతు భరోసా, ఉద్యోగాలు, 4 వేల పెన్షన్, నిరుద్యోగ భృతి, 2 లక్షల ఉద్యోగాలు, మహిళకు 2500 రూపాయలు లాంటి పథకాలు అమలు చేయడం చేతగాక.. కేసీఆర్‌ను బద్నాం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ కుయుక్తులను పక్కనబెట్టి రాష్ట్రాభివృద్ధి కోసం, సంక్షేమం కోసం ఆలోచనలు, కృషిని కేంద్రీకరించాలని సూచించారు. మీ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల ఆకాంక్షలను, వారి అభివృద్ధిని అణగదొక్కే ప్రయత్నాలను విరమించాలని హితవు పలికారు.

## అరుణాచల్ సిఎంగా
# పెమాఖండూ

మొదటిపేజీ తరువాయి..

కెటి పర్నాయక్ వారితో ప్రమాణస్వీకారం చేయించారు. పెమా ఖండూతో పాటు మరో 11 మంది మంత్రులు ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణస్వీకారం చేసిన వారిలో ఖండూ సహా మరో పది మంది క్యాబినెట్ మంత్రులు బియురామ్ వాహ్గే, న్యాటో దుకామ్, గాబ్రియేల్ డెన్వాంగ్ వాంగ్సు, వాంగ్కి లోవాంగ్, పసాంగ్ దోర్జీ సోనా, మామా నటుంగ్, దాసంగ్లు పుల్, బలో రాజా, కెంటో జిని మరియు ఓజింగ్ టేసింగ్ ఉన్నారు.

## దేశీయంగా బొగ్గు ఉత్పత్తి
# పెంచుతాం


మొదటిపేజీ తరువాయి..

దేశీయంగా ఉత్పత్తి పెంచుతాం. ఖనిజాల అన్వేషణ, తవ్వకాల ద్వారా ఉపాధి కల్పనకు కృషి చేస్తాం. బొగ్గు, గనుల మంత్రిత్వ శాఖల అధికారులు ఒక బృందంగా నిబద్ధతతో పనిచేస్తాం కిషన్‌రెడ్డి చెప్పారు. బొగ్గు, గనుల శాఖ మంత్రి తనకు ప్రధాని నరేంద్ర మోదీ బాధ్యతలు అప్పగించారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. దేశంలో విద్యుత్ లేకుండా, ఏ పని కూడా కాదని.. విద్యుత్ కోతల కారణంతో అనేక మంది రైతులు దేశంలో ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. మోదీ వచ్చిన తర్వాత విద్యుత్ కష్టాలు లేవన్నారు. పవర్ మినిస్ట్రీ, రైల్వే మినిస్ట్రీ, పర్యావరణ శాఖలకు, బొగ్గు గనుల శాఖకు అనుబంధం ఉందని కిషన్ రెడ్డి తెలిపారు. అన్ని మంత్రిత్వ శాఖలను కలుపుకొని ముందుకు వెళ్తామని కిషన్ రెడ్డి తెలిపారు. రానున్న రోజుల్లో మనకు కావాల్సిన బొగ్గును మనం ఉత్పత్తి చేసుకుంటామని వెల్లడించారు. ఉపాధి అవకాశాలు పెంచడంపై నిర్ణయాలు తీసుకుంటామన్నారు. భారత్ మూడో ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు అందరం పని చేయాలన్నారు. ప్రధాని మోదీ దేశ ఆకాంక్షలు కోసం ముందుకు వెళుతున్న ఆయనతో పాటు అందరూ నడవాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ బాధ్యతలు స్వీకరించారు. దిల్లీలోని హోంశాఖ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.

## పాఠ్యపుస్తకాలు
# వెనక్కు..

మొదటిపేజీ తరువాయి..

అధికారుల పేర్లు ప్రింట్ చేశారు.దీంతో ముందు మాట చాప్టర్ వివాదం కావడంతో ఆ పుస్తకాలన్నింటిని వెనక్కి తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశం చేసింది. ఇప్పుడున్న సీఎం రేవంత్ రెడ్డి పేరు కాకుండా మాజీ సీఎం పేరును పుస్తకాల్లో ప్రస్తావించడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డి పేరు కాకుండా పాఠ్యపుస్తాకాలు ఎలా ముద్రిస్తారని సీరియస్ అయ్యారు. పిల్లలకు తప్పుదోవ పట్టించుటకే ఇలాంటివి చేస్తున్నారా? అంటూ మండిపడ్డారు. ఈ తప్పిదం ఎవరి వల్ల అయ్యిందనేది దర్యాప్తు చేస్తామని తెలిపారు. తొందరలోనే కొత్త పాఠ్య పుస్తకాలు ప్రింట్ చేసి పిల్లలకు పంచడం జరుగుతుందని అన్నారు. నారాయణ పేట జిల్లా విద్యార్థుల పాఠ్యపుస్తకాల పంపిణీలో గందరగోళం జరిగిందని మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ఆగ్రహం వ్యక్తం చేశారు. పుస్తకాల్లోని ముందుమాటలో మాజీ సిఎం కేసిఆర్, గత మంత్రులు, అధికారుల పేర్లు ఉండటం గుర్తించి విద్యాశాఖ అధికారులపై ఎమ్మెల్యే శ్రీహరి మండిపడ్డారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే శ్రీహరి ఫిర్యాదుతో పాఠశాల విద్యాశాఖ స్పందించింది. పాఠ్యపుస్తకాలని, వర్క్ బుక్స్ ను వెనక్కు తీసుకునేందుకు ఆదేశాలు జారీ చేశారు. త్వరలోనే కొత్త పాఠ్యపుస్తకాలు అందిస్తామని తెలిపింది.





## కాళేశ్వరంపై
# విచారణవేగవంతం

మొదటిపేజీ తరువాయి..

అంతకుముందు కాళేశ్వరం కమిషన్‌ను హైడ్రాలజీ, నిపుణుల కమిటీ ఇంజనీర్లు కలిశారు. మధ్యంతర నివేదిక రెండు వారాల్లో సమర్పించాలని నిపుణులకు కమిషన్ స్పష్టం చేసింది. పూర్తిస్థాయి నివేదిక వీలయినంత త్వరగా అందజేయాలని రెండు కమిటీల ఇంజనీర్లకు కాళేశ్వరం కమిషన్ సూచించింది. టెక్నికల్ అంశాలకు సంబంధించిన విషయంలో అఫిడవిట్ ఫైల్ చేయాలని నిపుణుల కమిటీలకు కాళేశ్వరం కమిషన్ సూచించింది. త్వరలో మరోసారి ఫీల్డ్ విజిట్ చేస్తామని జస్టిస్ చంద్ర ఘోష్ వివరించారు. ఫిడవిట్ దాఖలు చేసిన ప్రతి ఒక్కరిని బహిరంగ విచారణలో భాగస్వామ్యం చేస్తామని కమిషన్ ఛైర్మన్ జస్టిస్ చంద్ర ఘోష్ స్పష్టం చేశారు. విజిలెన్స్ రిపోర్ట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కమిషన్ ఇప్పటికే కోరింది. విజిలెన్స్ రిపోర్ట్ అందకపోవడంతో మరోసారి ప్రభుత్వానికి లేఖ రాయనుంది. బ్యారేజీల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై టెక్నికల్ అంశాలు పూర్తయిన తర్వాత ఆర్థికపర అంశాల మీద కమిషన్ దృష్టిసారించే అవకాశం ఉంది. : కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ ఏడో బ్లాక్ కుంగుబాటు, పియర్స్, గేట్లు దెబ్బతినడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో సీపేజీలు సహా పలు సమస్యలపై విచారణ కొనసాగుతోంది. విచారణలో భాగంగా జస్టిస్ పీసీ ఘోష్ న్యాయ విచారణ కమిషన్ను హైడ్రాలజీ, నిపుణుల కమిటీ ఇంజినీర్లు కలిశారు. ఈ మేరకు రెండు వారాల లోపు మధ్యంతర నివేదిక, సాధ్యమైనంత త్వరగా పూర్తిస్థాయి నివేదికను అందించాలని రెండు కమిటీల ఇంజనీర్లను కమిషన్ ఆదేశించింది. టెక్నికల్ అంశాలకు సంబంధించిన విషయంలో అఫిడవిట్ ఫైల్ చేయాలని నిపుణుల కమిటీలకు ఆయన సూచించారు.

జూన్ 14న మరి కొంతమంది అధికారులు, ఇతర వ్యక్తులు విచారణకు హాజరు కావాలని కమిషన్ చీఫ్ పీసీ ఘోష్ ఆదేశించారు. త్వరలోనే ఆయన మరోసారి సడన్ ఫీల్డ్ విజిట్ చేయనున్నట్లు తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్ బహిరంగ విచారణకు సిద్ధమవుతోంది. ఈ మేరకు అఫిడవిట్ దాఖలు చేసిన ప్రతి ఒక్కరినీ బహిరంగ విచారణలో భాగస్వామ్యం చేయనున్నారు. విజిలెన్స్ రిపోర్టు ఇవ్వాలంటూ కమిషన్ ప్రభుత్వాన్ని గతంలో ఆదేశించినప్పటికీ ఇంతవరకూ రిపోర్టు కమిషన్‌కు అందలేదు. దీంతో విజిలెన్స్ రిపోర్టు కోసం మరోసారి ప్రభుత్వం, విజిలెన్స్ శాఖకి లేఖ రాయనున్నట్లు తెలుస్తోంది. టెక్నికల్ అంశాలు పూర్తయిన తర్వాత ఆర్థికపరమైన అంశాల మీద దృష్టి పెట్టనున్నట్లు సమాచారం.

## ఎంసిఆర్ హెచ్ఆర్‌డిలో క్యాంప్ కార్యాలయం

మొదటిపేజీ తరువాయి..

ఈ క్రమంలో కొత్తగా కొన్ని భవనాల నిర్మాణానికి అనుమతులు ఇచ్చారు. ఆరువేల చదరపు అడుగుల విస్తీర్ణంలో జీ ప్లస్ 1 భవనంగా దీనిని నిర్మిస్తున్నారు. మంత్రులు, సీనియర్ అధికారులతో సీఎం అత్యవసర సమావేశాలు నిర్వహించేందుకు వీలుగా ఈ భవనం రూపుదిద్దుకుంటోంది. జీ ప్లస్ 1 ప్లాన్ లో ఈ భవనం నిర్మిస్తున్నారు. ఇందులో సమావేశపు హాలు, నాలుగు సూట్లు, వంటగది ఉంటుంది. తక్కువ నిర్మాణ వ్యయంలో పూర్తి చేయాలన్న ముఖ్యమంత్రి సూచనల మేరకు రోడ్లు భవనాల శాఖ అధికారులు దగ్గరుండి పర్యవేక్షిస్తూ ఈ క్యాంప్ ఆఫీసును నిర్మింపజేస్తున్నారు. వచ్చే 3-4 నెలల్లో క్యాంపు కార్యాలయం సిద్ధమవుతుందని అధికారులు తెలిపారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి జూబ్లీ హిల్స్ లోని తన నివాసం నుంచే విధులు నిర్వర్తిస్తున్నారు. అధికారిక, అనధికారిక సమావేశాలు అక్కడే నిర్వహిస్తున్నారు. సచివాలయంలో అధికారులతో రేవంత్ కీలక సమావేశాలు నిర్వహిస్తున్నారు. గత కొద్ది రోజులుగా బంజారాహిల్స్ లోని రోడ్ నంబర్ 12లో ఉన్న కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సీఎం సమావేశాలను నిర్వహిస్తున్నారు. ఇటీవల రుణమాఫీ పథకంపై అధికారులు, మంత్రులతో సీఎం రివ్యూ చేశారు. సీఎం నివాసానికి కేవలం 2 కి.మీ.ల దూరంలోనే ఉన్నందున, కార్యాలయ సమయాల్లో ట్రాఫిక్ నిలిచిపోవాల్సిన అవసరం ఉండదని ఎంసీఆర్‌హెచ్ఆర్‌డీని క్యాంపు కార్యాలయానికి ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. ఇన్‌స్టిట్యూట్‌లో హెలిప్యాడ్ కూడా ఉంది, ఇతర ప్రాంతాల నుంచి నేరుగా అక్కడ దిగాలనుకున్నా అదీ ఉపయోగపడుతుందని సీఎం భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఇంతకుముందు సిఎంలు ఇన్స్టిట్యూట్‌లో గతంలో అనేక సమీక్ష సమావేశాలు నిర్వహించారని, కోవిడ్ -19 మహమ్మారి సమయంలో, కొత్త సచివాలయం నిర్మాణంలో ఉన్నప్పుడు ఈ భవన సముదాయం కీలక సమావేశాలకు ఉపయోగపడింది. ఈ భవనం పూర్తయితే ఎంసీహెచ్ఆర్డీలో సీఎం క్యాంప్ కార్యాలయం కొనసాగుతుంది..

## రాష్ట్రంలో మహిళాశక్తి
# క్యాంటీన్లు

మొదటిపేజీ తరువాయి..

ఏర్పాటుచేసిన సమీక్షా చేపట్టారు. సమావేశానికి రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్, ఆరోగ్య శాఖ కమిషనర్ కర్ణన్, దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ హనుమంత రావు, టూరిజం శాఖ డైరెక్టర్ నిఖిల, టూరిజం



కార్పొరేషన్ ఎండీ రమేష్ నాయుడు, తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని ప్రధాన కార్యాలయాలు, కలెక్టరేట్లు, పర్యాటక ప్రాంతాలు, దేవాల యాలు, బస్ స్టాండ్లు పారిశ్రామిక ప్రాంతాల్లో మహిళా సంఘాల నిర్వహణలో ప్రత్యేకంగా క్యాంటీన్‌లను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఇప్పటికే,'అన్న' క్యాంటీన్ల పేరుతో కేరళలో, దీదీకా రసోయ్ అనే పేరుతో బెంగాల్‌లో నడుస్తున్న క్యాంటీన్‌ల పనితీరుపై అధ్యయనం చేసినట్లు వివరించారు. రానున్న రెండేళ్లలో కనీసం150 క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. ఈ క్యాంటీన్‌ల నిర్వహణను గ్రామైక్య సంఘాలకు అప్పగించనున్నట్టు తెలిపారు. క్యాంటీన్ నిర్వహణపై ఈ సంఘాలకు ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వనున్నట్టు వివరించారు. ఈ క్యాంటీన్‌ల పనితీరు, నిర్వహణ, వీటి ఏర్పాటుకు ఎంత విస్తీర్ణంలో స్థలం అవసరం, వీటి ఏర్పాటుకు రోడ్ మ్యాప్ తదితర అంశాలపై సవివరంగా ప్రణాళికను రూపొందించాల్సింగా గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్ శాఖ కమిషనర్‌ను సీఎస్ ఆదేశించారు.

# జగన్నాథ ఆలయంలో తెరుచుకున్న నాలుగు ద్వారాలు

## నాలుగు ద్వారాలు తెరిపిస్తామన్న హామీ అమలు
## నాలుగు ద్వారాల ద్వారా భక్తులకు అనుమతి

పూరి,జూన్13: ఎన్నాళ్లుగానో మూసిన తలుపులు తెరుచుకున్నాయి. భక్తుల హృదయాలు పులకరించాయి. దేవదేవుడి దర్శనానికి నాలుగు ద్వారాలు



తెరిచారు. ఇన్నాళ్లు ఒక్క ద్వారం గుండానే పూరీ జగన్నాథుడిని దర్శించుకున్న భక్తులు..ఇప్పుడు నాలుగు దిక్కుల నుంచి జగన్నాథుడి దర్శనం చేసుకోవచ్చు. నలు దిక్కుల వ్యాపించిన నారాయణుడిని, నాలుగు ద్వారాల నుంచి వచ్చి భక్తితో నమస్కరించుకోవచ్చు. ఒడిశాలో అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ.. తన ఎన్నికల హామీని నెరవేర్చుకుంది. తాజాగా గురువారం పూరీ జగన్నాథ స్వామి ఆలయంలోని నాలుగు ద్వారాల నుంచి భక్తులను అనుమతిస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీజేపీ సర్కార్, ఈ సంచలన నిర్ణయం తీసుకుంది. పూరీ జగన్నాథ ఆలయంలో 4 ప్రవేశ ద్వారాలు ఉన్నాయి. కొవిడ్ టైమ్‌లో అప్పటి ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్, వీటిలో మూడింటిని మూసివేశారు. వాటిని అప్పటినుంచి తెరవలేదు. మూతపడ్డ ప్రవేశ ద్వారాలు.. ఎన్నికల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఎట్టకేలకు ఈ ద్వారాలను బీజేపీ సర్కార్ ఓపెన్ చేయడంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఒడిశా కొత్త ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ, ఆయన మంత్రి వర్గ సహచరులు పూరీ జగన్నాథుడిని దర్శించుకున్నారు. ఇక పూరీ జగన్నాథ ఆలయంలో అభివృద్ధి పనుల కోసం 500 కోట్ల రూపాయలను బ్జడెట్‌లో కేటాయించనుంది ఒడిశా నయా సర్కార్.పూరీలోని జగన్నాథుడి ఆలయానికి నాలుగు దిక్కుల్లో నాలుగు ప్రవేశ ద్వారాలు ఉన్నాయి. తూర్పు దిక్కున ఉండే ద్వారాన్ని? సింహ ద్వారం అంటారు. దీనికి రెండు వైపులా సింహాల విగ్రహాలు ఉంటాయి. ఆలయంలో ప్రవేశించడానికి ఏర్పాటు చేసిన ప్రధాన ద్వారం కూడా ఇదే. ఇది గ్రాండ్ రోడ్డుకు ఎదురుగా ఉంటుంది. సింహాన్ని మోక్షానికి ప్రతీకగా చెబుతారు. ఈ ద్వారం గుండా ఆలయంలోకి ప్రవేశించేవారికి మోక్ష ప్రాప్తి కలుగుతుందని భక్తుల నమ్మకం. ఇదే ద్వారంలో కాశీ విశ్వనాథుడు, గౌడీయ నరసింహ, భాగ్య హనుమాన్ దేవతల విగ్రహాలు కూడా ఇక్కడే కొలువు దీరి ఉంటాయి. ఇక పశ్చిమంలో ఉండే ద్వారాన్ని వ్యాఘ్ర ద్వారం అంటారు. వ్యాఘ్రం అంటే పెద్దపులి. ఈ ద్వారానికి రెండువైపులా పులుల ప్రతిమలు ఉంటాయి. పులిని ధర్మానికి ప్రతీకగా చెబుతారు. ఇక ఉత్తర భాగంలో నుంచి ఆలయంలోకి ప్రవేశించే ద్వారాన్ని .హస్తి ద్వారం అంటారు. దీనికి ఇరువైపులా ఏనుగు విగ్రహాలు కొలువుదీరి ఉంటాయి. ఇక ఆలయానికి దక్షిణ భాగంలో ఉండే ద్వారాన్ని, అశ్వ ద్వారం అంటారు. ఈ ద్వారానికి రెండువైపులా గుర్రాల ప్రతిమలు ఉంటాయి. గుర్రాలను కోరికలకు చిహ్నాలుగా చెబుతారు. ఈ ద్వారం గుండా ఆలయంలోకి ప్రవేశించేవాళ్లు కోరికలను వీడాలని చెబుతారు. ఈ నాలుగు ద్వారాలు ధర్మానికి, జ్ఞానానికి, వైరాగ్యానికి, ఐశ్వర్యానికి ప్రతీకలు అని పండితులు చెబుతుంటారు.

## బక్రీద్ రోజు గోవధ నిషేధం

మొదటిపేజీ తరువాయి..

పరిధిలో 150చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఇప్పటికే గోవుల తరలింపుపై 60 కేసులు నమోదు చేసినట్లు హైకోర్టుకు న్యాయవాది తెలిపారు. ఎవరైనా జంతువుల అక్రమ వధకు పాల్పడితే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.

## జి 7 దేశాల సదస్సులో
# పాల్గొననున్న మోడీ

మొదటిపేజీ తరువాయి..

చేపట్టిన అనంతరం చేపడుతున్న తొలి విదేశీ పర్యటన ఇదే. దీనిపై ఆయన హర్షం వ్యక్తంచేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. జీ7 చర్చల్లో భాగంగా కృత్రిమ మేధ, ఇంధనం, ఆఫ్రికా, మధ్యధరా, గ్లోబల్ సౌత్ అంశాలపై ప్రధానంగా దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో పాల్గొనే ఇతర నేతలతో భేటీ అయ్యేందుకు ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. ఇటలీలోని బోర్గో ఎగ్నాజియా ప్రాంతంలోని ఓ లగ్జరీ రిసార్ట్‌లో జీ7 దేశాల సదస్సు (జూన్ 13-15) ప్రారంభమైంది. అమెరికా, ఫ్రాన్స్ అధ్యక్షులు జో బైడెన్, ఇమాన్యుయేల్ మెక్రాన్, జపాన్, కెనడా, బ్రిటన్ ప్రధానులు ఫుమియో కిషిదా, జస్టిన్ ట్రూడో, రిషి సునాక్, జర్మనీ ఛాన్స్‌లర్ ఓలాఫ్ షోల్జ్ తదితర నేతలు ఇప్పటికే అక్కడికి చేరుకున్నారు. జార్జియా మెలోనీ వారికి స్వాగతం పలికారు. ఇదిలాఉండగా.. గతేడాది జపాన్‌లోని హిరోషిమా వేదికగా జరిగిన జీ7 దేశాల సదస్సుకు మోదీ హాజరైన విషయం తెలిసిందే. అందులో భాగంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, ఇతర ప్రపంచ నేతలతో చర్చలు జరిపారు.

## భద్రతా సలహాదారుగా
# అజిత్ దభోల్

మొదటిపేజీ తరువాయి..

తీసుకుంది. జాతీయ భద్రత సలహాదారుగా విశ్రాంత ఐపీఎస్ అధికారి అజిత్ దభోల్ ను మరోసారి నియమించింది. 'ఎన్ఎస్ఏ'గా ఆయన నియామకానికి క్యాబినెట్ నియామకాల కమిటీ ఆమోద ముద్ర వేసింది. దీంతోపాటు విశ్రాంత ఐఏఎస్ అధికారి పీకే మిశ్రాను ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శి పదవిలో కొనసాగిస్తూ.. అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. జూన్ 10 నుంచి మొదలుకొని ప్రధాని మోదీ పదవీకాలం పూర్తయ్యేవరకు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడేవరకు డోభాల్ ఎన్ఎస్ఏగా ఉంటారని సిబ్బంది వ్యవహారాలశాఖ పేర్కొంది. పదవీకాలంలో ఆయనకు క్యాబినెట్ మంత్రి హోదాను కేటాయిస్తారు. మోదీ నేతృత్వంలోని ఎన్డీయే తొలిసారి అధికారంలో వచ్చిన సమయంలో 2014 మే 30న అజిత్ దభోల్ తొలిసారి ఎన్ఎస్ఏగా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌గా పనిచేశారు. ఉమ్మడి ఉత్తరప్రదేశ్‌లో 1945లో జన్మించారు. 1968 బ్యాచ్కేరళ కేడర్ ఐపీఎస్ అధికారిగా వృత్తిజీవితం మొదలుపెట్టి.. 2005లో ఐబీ డైరెక్టర్‌గా పదవీవిరమణ పొందారు. 2014లో మోదీ ప్రభుత్వంలో అయిదో జాతీయ భద్రత సలహాదారుగా నియమితులయ్యారు. 2016లో పీఓకేలో భారత్ జరిపిన లక్షిత దాడులు, 2019లో బాలాకోట్ వైమానిక దాడుల్లో కీలకంగా వ్యవహరించారు. డోక్లాం విషయంలో చైనాతో పరిస్థితులను చక్కబెట్టడంలో కృషి చేశారు. జమ్ముకశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రదాడిపై ప్రధాని నరేంద్ర మోదీ ఆరా తీశారు. అక్కడి భద్రతపై సమీక్ష జరిపారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఉగ్రవాదులను ఎదుర్కొనేందుకు అవసరమైన సామర్థ్యాన్ని మరింతగా పెంచుకోవాలని అధికారులకు సూచించారు. గత నాలుగు రోజులుగా జమ్ముకశ్మీర్‌లో ఉగ్రదాడులు జరుగుతున్నాయి. భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఇద్దరు ముష్కరులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. పాకిస్థాన్‌కి చెందిన ఉగ్రవాదులే ఈ దాడులకు తెగబడుతున్నట్టు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఇప్పటికే కొందరి ఊహా చిత్రాలనూ విడుదల చేశారు. ఈ క్రమంలోనే మోదీ అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ఈ భేటీలో అజిత్ దోవల్ మోదీ అక్కడి స్థితిగతులూ పూర్తి స్థాయిలో వివరించారు. సాయుధ బలగాలు ఈ దాడులను ఎదుర్కొనేందుకు ఎలాంటి చర్యలు చేపడుతుందో కూడా తెలిపారు. ఈ మేరకు మోదీ కొన్ని సూచనలు చేశారు. అవసరమైనతే భారీ మొత్తంలో సాయుధ బలగాలను మొహరించి ఉగ్రవాదుల్ని ఏరి వేయాలని ఆదేశించినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. దీనిపైనే మోదీ అమిత్ షాతో కూడా మాట్లాడారు. జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాతోనూ ప్రధాని మోదీ మాట్లాడారు. స్థానిక అధికార యంత్రాంగం ఉగ్రదాడులను అడ్డుకునేందుకు ఎలాంటి చర్యలు చేపడుతోందో అడిగి తెలుసుకున్నారు. దొడ జిల్లాలో మరోసారి ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో ఓ సైనికుడు గాయపడ్డాడు. దొడ జిల్లాలో ఇలా దాడి జరగడం రెండోసారి. నాలుగు రోజుల్లో నాలుగు సార్లు జమ్ముకశ్మీర్‌లో కాల్పుల మోత మోగింది. జూన్ 9వ తేదీన రేసీ జిల్లాలో ఓ బస్సుపై ఉగ్రవాదులు దాడి చేశారు. ఈ ఘటనలో 9 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ఆ తరవాత భద్రతా బలగాలు ఉగ్రవేట మొదలు పెట్టాయి. కథువా జిల్లాలో సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాయి. ఈ క్రమంలోనే ఎన్‌కౌంటర్ జరిగింది. దొడలో ఎత్తైన పర్వతాల్లో నలుగురు ఉగ్రవాదులు నక్కి ఉన్నారు. అక్కడి వరకూ వెళ్లి వాళ్లను మట్టుబెట్టడం సవాల్‌గా మారుతోంది. చత్తర్‌గల్లా వద్ద వాళ్ల కోసం గాలిస్తుండగా ఉన్నట్టుండి భద్రతా బలగాలపై కాల్పులు జరిపారు ఉగ్రవాదులు. ఈ ఘటనలో రాష్ట్రీయ రైఫిల్స్‌కి చెందిన ఐదుగురు సైనికులతో పాటు ఓ సీనియర్ పోలీస్ అధికారి గాయపడ్డారు.




తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనాల శాఖ
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, (R&B) రంగారెడ్డి జిల్లా

ఇ-ప్రొక్యూర్‌మెంట్ NIT ప్రకటన నం. 1/RD/DB/HD/D2/2024-25, Dt: 12.06.2024

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) రంగారెడ్డి జిల్లా, గోషామహల్ ద్వారా రిజిస్టర్డ్ సంస్థలు/కాంట్రాక్టర్లు క్లాస్-V మరియు అంతకంటే ఎక్కువ 2 (రెండు) పనులకు 1) రూ. 15.94 లక్షలు 2) రూ. 8.56 లక్షలు ఆన్‌లైన్‌లో టెండర్లు ఆహ్వానిస్తున్నారు. ఇతర వివరాలను www.eprocurement.gov.in వెబ్‌సైట్‌లో 13.06.2024 సాయంత్రం 4.00 గంటల నుండి చూడవచ్చు. టెండర్ల స్వీకరణకు చివరి తేదీ: 27.06.2024 మధ్యాహ్నం 3.30 వరకు. టెండర్లు తెరవడానికి చివరి తేదీ: 27.06.2024 సాయంత్రం 4 గం.లు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B)
రంగారెడ్డి జిల్లా

DIPR R.O. No. : 78-DP/CL/ADVT/1/2024-25, Date: 13-06-2024

## జూన్ 18, 19 తేదీల్లో ఈపి ఆపరేటర్ ట్రైనీ సెలక్షన్

మందమర్రి , జూన్ 13 ప్రజాజ్యోతి :
మందమర్రి ఏరియా జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో జూన్ 18, 19 తేదీలలో జరగబోయే ఈపి ఆపరేటర్ ట్రైని సెలక్షన్ కొరకు మందమర్రి జిఎం ఏ. మనోహర్ ఆధ్వర్యంలో కమిటీ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ మందమర్రి, బెల్లంపల్లి ఏరియాలో 187 అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న



వారికి ఈ నెల 18,19 తేదీలలో సెలక్షన్ ఉంటుందని తెలిపారు. ఈ సెలక్షన్ మందమర్రి ఏరియా సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో ఉదయం 6 గం.ల నుండి నిర్వహించబడుతుందన్నారు. అదేవిధంగా గ్రౌండ్ కు వ్యాయామం కొరకు వచ్చే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు జూన్ 16 నుండి 19 తేదీ వరకు గ్రౌండ్ మూసివేయబడుతుందని, ప్రజలు సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీజిఎం ఐఈడి రాజన్న, డీజిఎం (సివిల్) శ్రీనివాసులు, కేకే ఓసిపి ఇంజనీర్ రాజు, ఎస్ఈ వర్క్ షాప్, నాగరాజు నాయక్, డివైపిఎం మైత్రేయ బంధు, డివైపిఎం సత్య బోస్, ఎస్ఎస్ఓ (ఎస్%ఉ%పిసి) రవి పాల్గొన్నారు.

## బదిలీలు పదోన్నతులను పారదర్శకంగా నిర్వహించండి

టియుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు తోడిశెట్టి రవికాంత్.

నిర్మల్ జూన్ 13 ( ప్రజా జ్యోతి )
ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులను పారదర్శకంగా నిర్వహించాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియుటిఎఫ్) జిల్లా అధ్యక్షులు తోడిశెట్టి రవికాంత్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ. రవీందర్ రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా



మాట్లాడుతూ రెండుసార్లు పదోన్నతుల ప్రక్రియలో పాల్గొని నాట్ విల్లింగ్ ఇచ్చిన వారు అనర్హులైనప్పటికీ వీరి పేర్లు మళ్ళీ సీనియారిటీ జాబితాలో చేర్చారని, ఉద్యోగంలో చేరినప్పటి తేదీ,పుట్టిన తేదీ మొదలగు వివరములు సరిచేయాలని, లేనియెడల ఉపాధ్యాయులు చాలా నష్టపోతారని, తగు మార్పులు చేసి సీనియారిటీ జాబితాను విడుదల చేసి వెబ్ ఆప్షన్ ప్రక్రియ ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోల ధర్మరాజ్, ఎ.లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, ఎన్. రాజేశ్వర్ పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మహిళ మృత దేహం లభ్యం

**కుర్షీద్ నగర్ మమతా జిన్నింగ్ మిల్ వద్ద లభ్యమైన మృతదే హం**

**సంబంధీకులు అదిలాబాద్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ నందు సంప్రదించాలి**

**అదిలాబాద్ డిఎస్పి జీవన్ రెడ్డి**

ఆదిలాబాద్ బ్యూరో జూన్ 13, (ప్రజా జ్యోతి)
ఆదిలాబాద్ పట్టణంలోని కుర్షీ ద్ నగర్ ప్రాంతం లో మమత జిన్నింగ్ మిల్ వద్ద కాళీ ప్రదేశం లో రోడ్డు ప్రక్కన గాయాలతో ఒక మహిళ మృతదేహం లభిం చిందని ఆదిలాబాద్ డిఎస్.పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. మ హిళ దాదాపు 30 సం" వయ సు, ఆనవాళ్లు శరీరం ఎరుపు రంగు తో ఉండి గులాబీ రంగు చీర, జాకెట్ ధరించి ఉందని తెలిపా రు. మహిళను ఎక్కడో గాయ పరిచి, చంపి సంఘటన స్థలంలో మృత దేహం పడేసిన ట్లు తెలియజేశారు. మహిళ ముఖంపై, ఒంటిపై గాయాలు ఉండడంతో ఆదిలాబాద్ రెం డవ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు జ రుపుతున్నట్లు తెలియజేశారు. ఈ విషయంపై సంబంధికులు, ప్రజలు ఎవరైనా సంప్రదించాలంటే, సమాచారం తెలియజే యాలంటే ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి 871265991 4, ఆదిలాబాద్ రెండవ పట్టణ సీఐ అశోక్ 8712659920 కు సంప్రదించాలన్నారు. మహిళ మృతదేహం ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రి లో ఉ ందన్నారు.



## జి నగేష్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపినా బిజెపి నాయకులు

బోథ్,జూన్,13, (ప్రజా జ్యోతి):
బోథ్ మండలంలోనిలో కౌఠ బి గ్రామానికి చెందిన బిజెపి నాయకులైన ఆ గ్రామ మాజీ ఉపసర్పంచ్ గడ్డల రమణ, ముత్యం రాములు వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు రమణలు, గురువారం నా డు. ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు జి నగేష్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించినారు.



# శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన సిపి.

### బాధితులకు పోలీసులు అండగా ఉంటూ, సత్వర న్యాయం చేస్తామని నమ్మకం ,భరోసా కలిగించాలి

### నేరాలను అదుపు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి: రామగుండం కమిషనర్ ఎం శ్రీనివాస్

నస్పూర్ జూన్ 13 (ప్రజా జ్యోతి)
నస్పూర్ మున్సిపాలిటీ పరిధి శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ను గురువారం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేశారు .తనిఖీ కి వచ్చిన కమిషనర్ కు ఏసీపీ వెంకటేశ్వర్లు , సీఐ మోహన్,ఎస్సై. సంతోష్ లు పుష్పగుచ్ఛం అందించి ఆహ్వానించారు . అనంతరం పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు, పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ కేంద్రం ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సి పి. ఎం . శ్రీనివాస్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవరిస్తూ కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని జాప్యం చేయకుండా పరిష్కరించాలని అన్నారు . బాధితులకు పోలీస్ అండగా ఉంటూ సత్వర న్యాయం చేస్తారనే నమ్మకం భరోసా కలిగించే విధంగా ప్రవర్తించాలన్నారు. పోలీసు సిబ్బంది



ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులను క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఫ్రీ, ఫెయిర్ , ప్రశాంతంగా ఎన్నికల ముందు ప్రచార కార్యక్రమాలు, ఎన్నికలు ఓటింగ్ ప్రక్రియ, కౌంటింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు . ఇప్పటి నుంచి సాధారణ విధులపై దృష్టి



పెట్టడంలో భాగంగా పోలీస్ స్టేషన్ సందర్శించే నేరాలకు సంబంధించిన వివరాలు, లా అండ్ ఆర్డర్ సమస్యల పై, పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలు తెలుసుకొని త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. జూలై 1 -2024 నుంచి భారత ప్రభుత్వం నూతన నేర న్యాయ చట్టాలు -,భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం ,చట్టాలు అమలు అవుతున్న నేపథ్యంలో పలు కేసుల దర్యాప్తు, విచారణలో పాటించాల్సిన నూతన విధానాలపై సిబ్బందికి పూర్తి పరిజ్ఞానం ఉండాలన్నారు. దానిలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్ అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించేలా రామగుండం పోలీస్ కమీషనరేట్ లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది అని,పోలీస్ స్టేషన్ పరిధిలో విసబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, బీట్లు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహిస్తూ నేరాలను నియంత్రణ చెయ్యాలని ఆదేశాలు జారి చేయడం జరిగిందని తెలిపారు . ఈ కార్యక్రమం లో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు , శ్రీరాంపూర్ సీఐ మోహన్ , శ్రీరాంపూర్ ఎస్ఐ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆశాలకు నష్టం కలిగించే, ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలి.

### ఆశాల సమస్యలు పరిష్కరించాలి: సిఐటియు డిమాండ్

### సిఐటియు జిల్లా కార్యదర్శి బొమ్మెనసురేష్

నిర్మల్ జూన్ 13 ( ప్రజా జ్యోతి )
గురువారం రోజు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా



కలెక్టర్ కార్యాలయంలో లో ఏవో కి ఆశాల సమస్యలను పరిష్కారం చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెనసురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 33 సంవత్సరాలు మైదాన ప్రాంతంలో గత 19 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. ప్రారంభం నుంచి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగ్ లు పొందరు.రిజిస్టర్ రాయడం సర్వేలు చేయడం,ఆన్లైన్ పని చేయడం,బిపి, షుగర్, థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నారు.ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను ప్రజలకు అందిస్తున్నారు.తగిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు ప్రజలకు



వివరిస్తున్నారు.వీటితోపాటు గర్భిణి,బాలింతలు,చిన్నపిల్లలు, ఇతర ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నారు. కరోనా మహమ్మారి కాలంలో కరోనాను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారు. (డబ్ల్యూ.ఎచ్.ఓ.) ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశా వర్కర్లకు అవార్డులను కూడా ప్రకటించింది. అన్ని పనులను నిర్వహిస్తూ. ఇంత సీనియారిటీ ఉన్న ఆశ వర్కర్లకు కొత్తగా ఎగ్జామ్స్ నిర్వహించి కొత్తగా ఆశాల జ్ఞాపకశక్తిని మళ్ళీ నిరూపించుకోవాలని చెప్పడం సమంజసం కాదు. కావున వెంటనే పరీక్షల నిర్వహణ ఆలోచనను వెంటనే విరమించుకోవాలి.ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కారం చెయ్యాలి. ఆశాలకు నష్టం కలిగించే ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలి. ఆశలకు పని భారం తగ్గించాలి. జాబ్ కార్డు ఇవ్వాలి. కనీస ఫిక్స్ వేతనం 26,000 రూ చెల్లించాలి. పిఎఫ్, ఈ ఎస్ ఐ , పెన్షన్ ఇన్సూరెన్స్ 50లక్షల సౌకర్యం కల్పించాలి. ప్రతినెలా 2వ తేదీన వేతనాలు చెల్లించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఆశలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.
సమస్యలు పరిష్కరించని ఎడల ఆందోళన పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.గంగామణి, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బి. సుజాత, అధ్యక్షులు సిహెచ్. చంద్రకళ, ఉపాధ్యక్షులు విజయ, ఇంద్రమల, అనసూర్య, కోశాధికారి రామలక్ష్మి జిల్లా సహాయ కార్యదర్శిలు మంజుల, మౌనిక, రాధా, సుగ్న, సులోచన, కమల, సరిత, తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండ తహసిల్దార్ కార్యాలయంలో ఇష్టారాజ్యం

**భార్య కు బదులుగా భర్త విధు లు**

**విధులు నిర్వహించ కుండానే జీత భత్యాలు**

**కార్యాలయంలో అద్దె ఉద్యోగి**

**స్థానికంగా ఉండని సిబ్బంది**

ఆదిలాబాద్ బ్యూరో జూన్ 13, (ప్రజా జ్యోతి)
ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రంలో ఉన్న తహసి ల్దార్ కార్యాలయంలో అధికారు లతో పాటు సిబ్బంది ఇష్టారా జ్యంగా




వ్యవహరిస్తున్నారు. మారుమూల ప్రాంతమైన సిరి కొండలో ఉ న్నతాధికారుల పర్య వేక్షణ ఏమాత్రం లేకపోవడం వ ల్ల రెవెన్యూ సిబ్బంది ఆడిందే ఆట పాడిందే పాటగా మారిం ది. ఉద్యోగులు కార్యాలయంలో విధులు తమ ఇష్టారాజ్యంగా ని ర్వహిస్తున్నారు. అడిగే వారు ఎ వరూ లేకపోవడంతో వారిది ఆ డిందే ఆట పాడిందే పాటగా మారింది. మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న సిరికొండ మం డలంలో ఇదివరకే అనేక గ్రామా లలో రైతులకు బోగస్ పట్టా పా స్ పుస్తకాలు పంపిణీ చేశారని, లక్షలాది రూపాయలు వసూలు చేశారని ఆరోపణలు ఎదుర్కొం టున్న తరుణంలో మరిన్ని అవి నీతి అక్రమాలు చోటు చేసుకుం టున్నాయి. సిరికొండ మండల కేంద్రంలో ప్రభుత్వ భూములు మాయమవుతున్నాయి.అంతే కాదు ఉద్యోగులకు సిబ్బందికి మధ్య సమన్వయం లేకపో వ డం వల్ల ప్రజలు తీవ్రంగా నష్ట పోవాల్సి వస్తుంది. ఉన్నతాధి కారుల కళ్ళుగప్పి తహసిల్దార్ కార్యాలయంలో ఉ ండే సిబ్బంది సైతం విధులు ఇస్తారాజ్యంగా నిర్వర్తిస్తున్నట్లు ఆరోపణలు ఉ న్నాయి. ఈ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న మహిళ ఉద్యోగి గత ఆరు నెలలుగా ఏమాత్రం విధు లు నిర్వహించకుండానే ఆ మ హిళ ప్రతిరోజు హాజరవుతున్న ట్లు రిజిస్టర్లు హాజరు శాతం పూ ర్తిగా వేసి ప్రతినెలా క్రమం తప్ప కుండా జీతభత్యాలు చెల్లిస్తు న్నారు. ఈ ఉద్యోగిని విధులకు హాజరు కాకున్నా జీతభత్యాలు పూర్తిగా ఇవ్వడం పట్ల పలు అ నుమానాలు వ్యక్తం అవుతు న్నాయి. అధికారులు ప్రతీ నెల చేతివాటం ప్రదర్శిస్తున్నారని, ఆ ఉ ద్యోగిని కి సగం వారికి స గం అన్నట్లుగా ఈ జీతాలు చె ల్లిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నా యి. ఈ మహిళా ఉద్యోగిని స్థానం లో మరో దినసరి వేత నం తో అక్రమంగా బినామీ (అద్దె) ఉద్యోగిని నియమించి నట్లు తెలుస్తోంది. ఆ ఉద్యోగికి ప్రతి నెల కేవలం 5000 రూపా యలు వేతనం ఇస్తూ రెగ్యులర్ ఉద్యోగి విధులను అప్పజెప్పు తున్నట్లు ఆరోపణలు ఉన్నా యి. ఈ వ్యవహారం గత ఆరు నెలలుగా సాగుతున్నప్పటికీ తాసిల్దార్ ఏ మాత్రం పట్టించు కోవడం లేదని, ఆ బినామీ (అద్దె )ఉద్యోగికి సహకరిస్తు న్నట్లు ఆరోపణలు వినిపిస్తు న్నాయి. దీనిలో తహ సిల్దార్, డిప్యూటీ తహసిల్దార్, హస్తం కూడా ఉ న్నట్లు ఆరోపణ లు ఉన్నాయి. అంతేకాకుండా ఇదే కార్యాలయం లో మరో ఉద్యోగి భార్యకు బదులుగా భర్త విధు లు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. గత ఆరు నెలలుగా ఒక మహి ళ ఉద్యోగి ఏమాత్రం విధులు ని ర్వహించడంలేదు. అయితే ఆ మహిళా ఉద్యోగికి బదులుగా ఆమె భర్త ఇక్కడ విధులు నిర్వ హిస్తున్నారు. ఈ తహసిల్దార్ కార్యాలయంలో దాదాపు 18 మంది ఉద్యోగులు విధులు ని ర్వహిస్తున్నారు. కార్యాలయం లో అనేకమంది ప్రతి రోజు విధు లకు డుమ్మా కొడుతున్నారు.ఆ వచ్చిన కొద్దిపాటి ఉద్యోగులు కూడా సక్రమంగా విధులు నిర్వ హించడం లేదు. సర్వేల పేరట, లీవ్ ల పేరట, విధులకు ఎగనా మం పెడుతున్నారు. ఇక్కడ గతంలో వీఆర్ఏ గా పని చేసిన ఒక ఉద్యోగి ని ఇక్కడి నుండి బదిలీ చేశారు. గతంలో ప్రభు త్వం వీఆర్ఏ వ్య వస్థను రద్దు చేసి ఇతర శాఖలో విలీనం చే స్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వివిధ కేటగిరీలలో ఆ వీఆర్ఏ లను సర్దుబాటు చేశారు. అయి తే ఇక్కడ గత 30 సంవ త్సరా లుగా విధులు నిర్వహిస్తున్న ఆ వీఆర్ఏ ఇటీవల ఇతర శాఖలో నీటి పారుదల శాఖకు కేటాయి స్తూ ఇచ్చోడ కు బదిలీ చేశారు. అయితే అక్కడ ఆయనను వి ధులలోకి తీసుకోలేకపో యా రు. మీ సర్వీసు కాలం ఎక్కువ గా లేదని తిరిగి పంపించేశారు. తిరిగి ఆ విఆర్ఏ ఉద్యోగి సిరి కొండ తాసిల్దార్ కార్యాలయం లోనే దినసరి వేతనం తో స్వీప ర్ గా పనిచేస్తున్నారు. బదిలీ అయినా ఆ వీఆర్ఏ తన కు రావలసిన బెనిఫిట్స్ అన్ని కోల్పోవాల్సి తనను బదిలీ చేసిన చోట తీసుకోవడం లేదని కనీసం బదిలీ పై వెళ్లిన స్థానం లో మళ్లీ తీసుకోవడం లేదని తన పరిస్థితి ఏమిటని ఇటీవల జిల్లా కలెక్టర్ తో మొర పెట్టు కు న్నా ఎలాంటి స్పందన లేదు. అంటే ఈ కార్యాలయం లో ఉ ద్యోగులు ఎవరికి వారే యము నా తీరే అన్నట్లుగా ఇష్టారాజ్యం గా వ్యవహరిస్తున్నట్లు తెలు స్తోంది.

**భార్య స్థానంలో భర్త విధులు కు అనుమతి ఉంది**

భార్యకు బదులుగా భర్త విధు లకు హాజరు కావచ్చు అని ని బంధన ఉందని ప్రభుత్వ ఉ త్త ర్వులు సైతం ఉన్నాయని స్థా నిక తహసిల్దార్ విజయ్ కుమా ర్ పేర్కొన్నారు. తక్కువ వేత నం తో దినసరి వేతనంతో అ ద్దె ఉద్యోగిని విధులు నిర్వహిస్తు న్నారు కదా అని ప్రశ్నించ గా తహసిల్దార్ ఆ మహిళా ఉద్యో గి భర్త విధులు నిర్వహిస్తున్నార ని, ఇది ప్రభుత్వం నుంచి తమ కు అనుమతులు ఉన్నాయని పేర్కొన్నారు. గత ఆరు నెలలు గా ఒక మహిళ జూనియర్ అసి స్టెంట్ గా పనిచేస్తున్న మహిళ ఉద్యోగి విధులు నిర్వహించ కుండానే జీతభత్యాలు మొత్తం ఎలా చెల్లిస్తున్నారని ప్రశ్నించగా ఆమె సెలవు పై వెళ్లిందని, ఇటీ వలే ఆమె లాంగ్ లీవ్ కూడా పె ట్టు కుందని తహశీల్దార్ సమా ధానం దాటవేశారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో జూన్ 13, (ప్రజా జ్యోతి)
వర్షాకాలంలో సీజనల్ వ్యాధు లు ప్రబలకుండా పరిశుభ్రత తో పాటూ జాగ్రత్తలు పాటించేలా గ్రామాల్లో అవగాహన కల్పించా లని జిల్లా పాలనాధికారి రాజర్షి షా వైద్యాధికారులను ఆదేశిం చారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యా ధికారుల తో జిల్లా పాలనాధి కారి రాజర్షి షా సీజనల్ వ్యాధు ల పై తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రభుత్వ ఆసుపత్రి లో సాధార ణ ప్రసవాల పై సమీక్ష నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రా రంభమైనందున వర్షాలు, వర దల వలన నష్టం కలగకుండా ముందస్తుగా శిథిలమైన, కూలి పోయే స్థితిలో ఉన్న వాటిని గుర్తించి వెంటనే కూల్చి వెయ్యా లని, లోతట్టు ప్రాంతాలను గు ర్తించి వరదల తాటికి నివాస గృహాలు మునిగిపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల ని



సూచించారు. వాతావరణం లో వచ్చిన మార్పుల వలన సీజన్ వ్యాధులు ప్రబలే ప్రమా దం ఉన్నందున, త్రాగు నీరు కలుషితం కాకుండా చూసుకో వాలని, లీకేజీలను గుర్తించి మ రమ్మతులు చేపట్టాలని అన్నా రు. మంచినీటి ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ ద్వారా శుభ్ర ప రచాలని, పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించి చెత్త కు ప్పలను మురికి కాలువలను ఎప్పటికప్పుడు శు భ్రం చేసుకో వాలన్నారు. గ్రామాలలో పారి శుధ్యంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సీజ నల్ వ్యాధులైన డెంగ్యూ, మలే రియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలకుండా ముం దస్తు చర్యలు చేపట్టాలన్నారు.
వైద్యాధికారులు సమావేశాలు ఏర్పాటు చేసుకొని అన్ని అంశా ల పై చర్చించుకోవాలని అన్నా రు. ట్రైబల్ స్కూల్స్, కేజీబీవీ లను ప్రతీ రోజూ సందర్శించి విద్యార్థుల ఆరోగ్య స్థితిగతుల ను ఎప్పటికప్పుడు తెలుసుకొ ని ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతీ మంగళవా రం, శు క్రవారాలలో డ్రైడే ను నిర్వహించి మురుగు కాలువల పరిశుభ్రత, గుంతలలో, కూల ర్లు, కొబ్బరి బోండాలు, తదితర వాటిలో నీరు నిలువ లేకుండా చూడాలని, దోమలు, ఈగలు వాలకుండా శుభ్రత పాటించా లని అన్నారు. ఆర్ బి ఎస్ కె 8 టీమ్ లు జిల్లాలో ఉన్నాయని, ఈ టీమ్ లు అప్రమత్తంగా ఉం డాలని, యాక్షన్ ప్లాన్ తయారు చేసి రిపోర్ట్ సమర్పించాలని ఆ దేశించారు. శ్యామ్ మామ్ పిల్ల లను గుర్తించి వారికి సరైన పో షకాహారం అందించి గ్రోత్ పెరిగే లా చూడాలని అన్నారు. సాధా రణ ప్రసవాలు ప్రభుత్వ ఆసుప త్రి లో జరిగేలా చూడాలని, ఆశ వర్కర్లకు వెయిటింగ్ రూమ్ ఏ ర్పాటు చేయాలని అన్నారు.
ఆసుపత్రులలో అవసరమైన మందులు అందుబాటులో ఉం చాలని, గత ఏడాది హై రిస్క్ ఏరియాల పై దృష్టి సారించాల ని, అత్యవసర సేవల కోసం అంబులెన్స్ లను అందుబాటు లో ఉంచాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికా రి నరేందర్, వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిషేధం విధించినా ఆగని గుట్కా విక్రయాలు

ఆదిలాబాద్ జిల్లాలో విచ్చల వి డిగా లబిస్తున్న గుట్కా

నిషేధం మాటున అమాంతం పెరిగిన ధరలు

చూసి చూడనట్లు వ్యవహరిస్తు న్న పోలీసులు

ఆదిలాబాద్ బ్యూరో జూన్ 13, (ప్రజా జ్యోతి)
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గుట్కా విక్రయాలు విచ్చలవిడి గా కొనసాగుతున్నాయి. అధికా రుల నిర్లక్ష్యం అసమర్థత వల్ల గుట్కా విక్రయాలకు అడ్డు అ దుపు లేకుండా పోతోంది.తాజాగా రాష్ట్ర ప్రభుత్వం తెలం గాణ రాష్ట్రంలో గుట్కా విక్ర యాలను పూర్తిగా నిషేధించిం ది. గత నెల 24వ తేదీ నుంచి ఈ నిషేధం అమలులోకి వ చ్చింది. అయినప్పటికీ పోలీసు లు, అధికారుల నిర్లక్ష్యం అస మర్థత కొట్టొచ్చినట్టు కనిపిస్తుం ది. తద్వారా వ్యాపారాలు వి చ్చలవిడిగా గుట్కావిక్రయాలు జరుపుతున్నారు. ప్రభుత్వం ఈ గుట్కాలపై నిషేధం విధించడం వల్ల వ్యాపారాలు గుట్కా నిల్వ లను మరింత రహస్య ప్రాంతా లకు తరలించి పెద్ద మొత్తంలో దాచుకున్నారు. వాటి ధరలు ఒక్కసారిగా అమాంతం పెంచి విక్రయిస్తున్నారు. నిషేధం ము సుగులో గుట్కా ధరలు ఆకా శాన్ని అంటాయి. గుట్కా తినే వారు రోజురోజుకు పెరగడం వల్ల విచ్చలవిడిగా విక్రయాలు జరుగుతున్నాయి. రెట్టింపు ధర లకు విక్రయిస్తున్నప్పటికీ రహ స్యంగా గుట్కా ప్రియులు కొను గోలు చేస్తున్నారు. అధిక ధరలు పెట్టి కొనుగోలు చేస్తున్నారు. ఇటీవల ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో మహారాష్ట్ర నుంచి పెద్ద మొత్తంలో గుట్కాను దిగు బడి చేసుకుని ప్రత్యేక మిషన్లు ఏర్పాటు చేసి కల్తీ చేసి విక్రయి స్తుండగా పోలీసులు దాడి చేసి పట్టుకున్న విషయం విధితమే. పట్టణ ప్రాంతాల్లో పెద్ద మొత్తం లో ప్రత్యేక గోడాన్ లను ఏర్పా టు చేసుకొని ఈ గుట్కా నిల్వ చేసుకున్నారు. మండల కేంద్రా ల నుండి గ్రామీణ ప్రాంతాలకు ప్రతిరోజు లక్షలాది విలువగల గుట్కా ప్యాకెట్లు తరలి పోతు న్నాయి. కొందరు వ్యాపారులు ప్రత్యేకంగా వీటిని సరఫరా చే స్తున్నారు. దినంలో కాకుండా రాత్రి సమయంలో కూడా ఈ వ్యాపారం సాగిస్తున్నట్లు తెలు స్తోంది. రాత్రి సమయాల్లో గో డాంల నుండి రహస్యంగా గ్రా మీణ ప్రాంతాలకు ఈ గుట్కా తరలిస్తున్నట్లు సమాచారం. అదిలాబాద్, ఇచ్చోడ, బోథ్, నేరడిగొండ, గుడి హత్నూర్, బజార్ హత్నూర్, ఇంద్రవెల్లి, జైనథ్, తలమడుగు, బేల, జైనూర్, ఉట్నూర్, తదితర మండలాల నుండే కాకుండా నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్, ముధోల్, బైంసా, నిర్మల్, ప్రాం తాల నుండి పెద్ద మొత్తంలో గుట్కా అక్రమ రవాణా అవు తున్నట్లు






సమాచారం. మహా రాష్ట్ర సరిహద్దు గ్రామాలు ఆది లాబాద్ ఉ మ్మడి జిల్లా చుట్టూ రా ఉండడం వల్ల రహస్యంగా పెద్ద మొత్తంలో గుట్కా ప్యాకె ట్లు దిగుమతి అవుతున్నాయి. మహారాష్ట్ర ప్రాంతం నుంచి ది గుబడి చేసుకొని ఈ ప్రాంతంలో విచ్చల విడిగా అధిక ధరలకు విక్రయిస్తున్నారు. పోలీసులు, అధికారులు ఈ గుట్కా విక్ర యాలను చూసి చూడనట్లు వ్య వహరిస్తున్నారు. దీంతో వ్యా పారులు మరింత రెచ్చిపోయి ఇదే అవకాశంగా మలుచుకొని విచ్చలవిడిగా గుట్కా విక్రయి స్తూ లక్షలాది రూపాయలు వెన కేసుకుంటున్నారు. ఈ గుట్కా విక్రయాలు గిరిజన ప్రాంతాలకు కూడా పాకుతున్నాయి. గిరిజన ప్రాంతాలలో రహస్యంగా దాచి పెట్టుకుని విక్రయిస్తున్నారు. గిరి జనులు ఎక్కువగా నివసించే ప్రాంతాలలో ఈ గుట్కా విక్ర యాలు విచ్చలవిడిగా సాగుతు న్నాయి. అమాయక గిరిజను లు అమాయకత్వాన్ని ఆసరా గా చేసుకుని వ్యాపారులు వి చ్చలవిడిగా గిరిజన ప్రాంతాల లో గుట్కా విక్రయాలు జరుపు తున్నారు. ఇకనైనా ప్రభుత్వాధి కారులు పోలీసులు విచ్చల వి డిగా సాగుతున్న ఈ గుట్కా వి క్రయాలపై దృష్టి సారించ వల సిన అవసరం ఎంతైనా ఉంది.

# విద్యార్థులను సన్మార్గంలో నడిపేది ఉపాధ్యాయులే

వనపర్తి టౌన్, జూన్ 13 (ప్రజా జ్యోతి): ప్రతి విద్యార్థిని సన్మార్గంలో నడిపేది ఉపాధ్యాయులేనని ఉపాధ్యాయులు శ్రద్ధాశక్తులతో విద్యార్థులకు విద్యాబోధన చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గురువారం వనపర్తి పట్టణం గాంధీనగర్లో ఏర్పాటుచేసిన ప్యూపిల్స్ స్కూలు ఆయన ప్రారంభించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నారి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధన ఉండాలని ప్రైవేట్ పాఠశాలల్లో బోధించే విద్యను వ్యాపార దృష్టితో చూడకూడదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మహమ్మద్ అజాం పాఠశాల ఉపాధ్యాయులు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థను పటిష్టపరుచుకుందాం

వనపర్తి టౌన్, జూన్ 13 (ప్రజా జ్యోతి): వనపర్తి జిల్లాలో విద్యావ్యవస్థను పటిష్టపరచుకుందామని, జిల్లాలోని నిరుపేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించి ఉత్తమ విద్యాను అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గురువారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లాలోని కస్తూర్బా విద్యాలయాల ప్రత్యేక అధికారులకు, ఎస్సీ ఎస్టీ మైనార్టీ, బీసీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలు జిల్లా విద్యాధికారులతో ఎమ్మెల్యే ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కావలసిన నివేదికలను తయారు చేసి ఇవ్వాలని అధికారులకు ఆయన సూచించారు. పాఠశాలలో విద్యను అభ్యసించేందుకు చాలామంది విద్యార్థులు అభ్యర్థనలు తీసుకువస్తున్నారని అలాంటి



విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని జిల్లా పరిధిలోని పాఠశాలలో కళాశాలలో వారికి విద్యను అభ్యసించేందుకు అవకాశం కల్పించాలని అందుకు సంబంధించిన అనుమతులు తాను తీసుకువస్తానని ఎమ్మెల్యే వారికి సూచించారు. ప్రతి ఒక్కరు నిరుపేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పూర్తిస్థాయిలో విద్యావ్యవస్థను ప్రతిష్ట పరిచేందుకు సహాయ సహకారాలు అందించాలని ఆయన వారిని కోరారు.

# సంగంబండ,భూత్పూర్ రిజర్వాయర్లకు నీటి విడుదల

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 13 (ప్రజా జ్యోతి): గత కొన్ని రోజుల నుండి ఎగువ ప్రాంతమైన కర్ణాటకలో కురుస్తున్న వర్షాలకు స్వల్పంగా కృష్ణా నదిలో వరద పెరగడంతో కృష్ణానది నుండి చిన్న గోప్లాపూర్ భీమా ఫేజ్-1 పంప్ హౌస్ లో స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఒక మోటర్ ను ఆన్ చేసి భూత్పూర్, సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లకు నీటిని విడుదల చేయడం జరిగింది. గురువారం ఉదయం నారాయణపేట జిల్లా మక్తల్ మండలం చిన్న గోప్లాపూర్ భీమా ఫేజ్ -1 పంప్ హౌస్ లో స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఇరిగేషన్ అధికారులతో కలిసి పంప్ హౌస్ లో ఉన్నటువంటి మోటార్లను నీటి లెవెల్స్ ను పరిశీలించి స్విచ్ ఆన్ చేసి భూత్పూర్ రిజర్వాయర్ కు మరియు ఖానాపూర్ భీమా ఫేజ్-2 పంప్ హౌస్ కు ఒక పంపు ద్వారా నీటిని విడుదల చేశారు. అనంతరం సాయంత్రం మూడు గంటల ప్రాంతంలో మక్తల్ మండలం ఖానాపూర్ భీమా ఫేజ్-2 పంప్ హౌస్ లో ఒక పంపును ఆన్ చేసి సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు నీటిని విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి రైతులతో కలిసి వెళ్లి పంపింగ్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎగువ ప్రాంతాన వర్షాలు కురవడంతో కృష్ణా నదిలో వరద వృద్ధి పెరగడం వల్ల జూరాలకు ఇన్ ఫ్లో పెరుగుతున్నందున ఇదే సమయంలో నది నుండి నీటిని పంపింగ్ చేసుకొని సంగంబండ,భూత్పూర్ రిజర్వాయర్లను నింపుకుంటే రైతులు ఖరీఫ్ లో పంట పొలాలను సాగు చేసుకుని నారుమడ్లు కట్టుకునేందుకు మీరు ఉపయోగపడుతుందని ఇరిగేషన్ అధికారులతో వెళ్లి నీటి లెవెల్స్ ను చూసి ఒక పంపు ద్వారా నీటిని విడుదల చేయడం జరిగింది అన్నారు. ఎప్పటికప్పుడు కృష్ణా నదిలో వరద ఉధృతిని గమనిస్తూ నీటిని విడుదల చేయడం జరుగుతుందని ప్రకృతి సహకరించి వర్షాలు బాగా కురిస్తే ఇరిగేషన్ అధికారుల సలహాలతో వారి పర్యవేక్షణలో మిగతా పంపులను ఆన్ చేసి నీటిని విడుదల చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.
రైతులకు ఖరీఫ్ సీజన్లో పంటలను సాగు చేసుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి కృష్ణా నది నుండి రిజర్వాయర్లకు నీటిని విడుదల చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు,ఇరిగేషన్ అధికారులు డిఈ వెంకటరమణ,ఏఈ నాగ శివ,ఇంటిగ్రేటెడ్ ఇంజనీర్ చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బడి బస్సులు భద్రమేనా?

- ప్రమాదపుటంచుల్లో పిల్లల తరలింపు
- సరైన ధ్రువ పత్రాలు లేకుండానే రోడ్లపైకి బస్సులు
- జిల్లాలో 166బస్సులకు గాను.. 119మాత్రమే పిట్ నెస్
- అధికారుల తనిఖీలో ఒక బస్సు సిజ్, మిగతా 47 బస్సులు దర్జగా రోడ్లపైన
- నామ మాత్రంగా అధికారుల తనిఖీలు
- అనుమతులు లేకుంటే సిజ్ చేస్తామని అధికారుల హెచ్చరిక




వనపర్తి జిల్లా ప్రతినిధి, 13(ప్రజా జ్యోతి): వేసవి సెలవులు ముగిసి పాఠశాలలు పున:ప్రారంభమయ్యాయి. మరి పిల్లలను పాఠశాలలకు తరలించే బస్సులు భద్రమేనా? అనే సందేహం ఇప్పుడు వనపర్తి జిల్లాలో సర్వత్ర వ్యక్తమవుతోంది. పుట్ట గొడుగుల్లా వెలసిన ప్రైవేటు పాఠశాలలు.. రూ.లక్షల్లో పీజులు వసూలు చేస్తున్నప్పటికీ ఫిట్నెస్ లేని బస్సులలో పిల్లలను తరలిస్తూ తరచూ.. ప్రమాదాలకు కారకులవుతున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు కాలం చెల్లిన బస్సులకు కలర్లు వేస్తూ అనుభవం లేని డ్రైవర్లతో బస్సులను నడుపుతూ అధికారుల కళ్లు కప్పుతున్నాయి. కండిషన్ లేని బస్సులలో పిల్లలను తరలిస్తూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయి. దీంతో జిల్లాలో బడి బస్సుల్లో పిల్లలను పంపించాలంటేనే తల్లిదండ్రులు బయపడే పరిస్థితి నెలకొంది.
జిల్లాలో 166 ప్రైవేట్ పాఠశాలల బస్సులు వేసవి సెలవులు ముగిసి విద్యా సంస్థలు మళ్లీ మొదలయ్యాయి. ఆటపాటలతో సరదాగా గడిపిన పిల్లలు బడి బాట పట్టారు. దీంతో దూరప్రాంతల నుంచి వనపర్తి జిల్లాకు పల్లె ప్రాంతాల నుంచి పట్టణ, మండల కేంద్రాలకు విద్యార్థుల కోసం వచ్చే స్కూల్ బస్సులు రోడ్డెక్కాయి. అయితే వాటిలో ఎక్కువగా కండిషన్లు లేని బస్సులే ఎక్కువగా ఉన్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అయితే జిల్లా వ్యాప్తంగా సుమారుగా 166 ప్రయివేటు బస్సులు ఉన్నాయి. విద్యా సంవత్సరం మొదలైన ఇప్పటి వరకు కేవలం 119బస్సులకు మాత్రమే పిటినెస్ పరీక్షలు చేశారు.అందులో నిబంధనలు పాటించని ఒక బస్సును సిజ్ చేశారు.ఇంకా 47 బస్సులకు పిట్ నెస్ పరీక్షలు చేయించాల్సి ఉంది. కానీ రోడ్ల పైన దర్జాగా తిరుగుతున్నాయి.కొన్ని ప్రయివేటు విద్య సంస్థల యాజమాన్యాలు ట్రాన్స్ పోర్ట్ పేరిట విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుంచి వేలకు వేల ఫీజులు కట్టించుకుంటున్నాయి. కానీ పిల్లల రక్షణ మాత్రం గాలికి వదిలేశాయి. ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేకుండానే ప్రయివేటు విద్యా సంస్థలకు చెందిన సగం బస్సులు రోడ్డు ఎక్కేశాయి. విద్య సంవత్సరం ప్రారంభానికి ముందే ఆర్టీఏ ఆఫీసులో ఫిట్ నెస్ సర్టిఫికెట్ పొందాల్సి ఉండగా చాలా వరకు స్కూల్ బస్సులు అటు వైపు వెళ్లడం లేదనే విమర్శలు ఉన్నాయి.విద్యార్థులను స్కూళ్లకు తరలించే బస్సుల కండిషన్ల విషయంలో విద్యాసంస్థల యాజమాన్యాలు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నాయని పిల్లల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఆర్టీఏ అధికారులు సైతం ఈ విషయంలో చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 15ఏళ్ళు దాటినా బస్సులను రవాణా కు ఉపయోగించకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ అవేమి పరిగణలోకి తీసుకోని కొన్ని స్కూల్ యాజమాన్యాలు 15ఏళ్ళు దాటినా బస్సులకు కలర్లు వేసి రోడ్డు ఎక్కిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.
నిబంధనలు తప్పనిసరి
స్కూల్ బస్సులో తప్పనిసరిగా ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఉండాలి. కానీ ఇది చాలా బస్సుల్లో అలంకరప్రాయంగా మారింది. పసుపు రంగు బస్సుపై విద్యాసంస్థ పేరు అడ్రస్, ఫోన్ నెంబర్ ఇరువైపులా ఉండాలి. ప్రతి బస్సులో ఒక అసిస్టెంట్, 60 ఏళ్లలోపు వయస్సు ఉండి, హెవీ వెకిల్స్ పై ఐదు సంవత్సరాల అనుభవం, మంచి కంటి చూపు ఆరోగ్యం కలిగిన డ్రైవర్ ఉండాలి. బస్సుకు సంబంధించిన అన్ని పేపర్లు,డ్రైవర్ కు విద్యార్థులు అందరు కనిపించేలా కుంభకారపు అద్దం బస్సులో ఏర్పాటు చేయాలి. నాణ్యమైన టైర్లను వినియోగించాలి. ఇలాంటి నిబంధనలు ఉన్నప్పటికీ ప్రయివేటు స్కూల్ యాజమాన్యాలు పాటించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.ఆర్టీఏ అధికారులు సైతం తూతూమంత్రంగా ఫిట్ నెస్ చెకింగ్ చేస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు. కేవలం బస్ నెంబర్ ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్లు చూసి ఫిట్ నెస్ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా స్కూల్ యాజమాన్యాలు పిల్లలను తరలించే బస్సుల విషయంలో నిబంధనలు పాటించి పిల్లల రక్షణ పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని.. అధికారులు సైతం కఠినంగా వ్యవహరించి ప్రయివేట్ స్కూల్ బస్సులను తనిఖీ చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఫిట్నెస్పై స్పెషల్ డ్రైవ్ చేస్తున్నాం, మానస, డిటిఓ, వనపర్తి జిల్లా
స్కూల్ బస్సుల ఫిట్ నెస్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం. జిల్లాలో దాదాపు 166 స్కూల్ బస్సులకు గాను ఇప్పటి వరకు 119 బస్సుల తనిఖీ పూర్తి చేసాం.అందులో ఒక బస్సును సిజ్ చేశాం.మిగతా బస్సులను కూడా తనిఖీ చేస్తాం. ఫిట్ నెస్ లేకుండా పిల్లలను తరలిస్తే ఆ బస్సును గుర్తించి సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

# నీట్ పరీక్ష లీకేజీ పై సమగ్ర విచారణ జరిపించాలి

## లీకేజ్ బాధితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలి

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి. రాజు

మహబూబ్ నగర్ జూన్ 13 (ప్రజా జ్యోతీ బ్యూరో ) దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతు దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారని ఈ నెల మొదటి వారంలో ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. వారి అనుమానాలకు సాక్ష్యం ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం మరల వారి యొక్క పరీక్ష కేంద్రం ఒకటే కావడం వలన వారి అనుమానాలకు బలాన్నిస్తుందని కావున తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేయాలనీ దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు




కేంద్ర ప్రభుత్వానికి చెప్పిన కూడా వారి మాటని పెడచెవిన పెట్టి, నిర్లక్ష్యం చేయడం ద్వారా వేలాది మంది ప్రతిభగల విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై, పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. లీకేజ్ బాధితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలన్నారు.ాఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, జిల్లా నాయకులు సురేష్, రాజశేఖర్, రమేష్, మధు, శంకర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ దానియేలు మరణం ఊహించుకోలేకపోతున్నాము

అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) జూన్ 13: జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం చాగపురం గ్రామములో,పాస్టర్ దానియల్ మరణం



ఊహించలేకపోతున్నాము.
పాస్టర్ దానియేలు మరియూ కొడుకు బుధవారం కర్నూలు నుండి చాగపూరనికి ఎక్సెల్ సూపర్ స్కూటర్ మీదవస్తున్న సమయములో మానవపాడు స్టేజి దగరకురాను పెట్రోల్ అయిపోయింది,ఆ సమయంలో తన కొడుక్కి పెట్రోల్ తేమని పంపించాడు బండి ఎక్కడైతే ఆగిపోయిందో అక్కడే ఆబండి దగ్గర నిలబడి ఉండగా ఆరాత్రి అగి ఉన్న ద్విచక్ర వాహనన్ని గుర్తు తెలియని వాహనం ఢీకోట్టింది తన కుమారుడు వచ్చి చూసేసరికి పాస్టర్ దానేయేలు చనిపోయాడు,విషయం తెలుసుకున్న అలంపూర్ మాజీ శాసనసభ్యుడు డాక్టర్ వియం. అబ్రహం, చాగపురం గ్రామానికి వచ్చి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసినా అనంతరం మాజీ ఎమ్మెల్యే, పాస్టర్లు మాట్లాడుతూ.. గద్వాల జిల్లాలో అల్లంపూర్ నియోజకవర్గం అందరి పాస్టర్లను ఎవరితో కూడా భిన్నభిప్రాయం లేకుండా అందరిని నవ్వించేవాడు,అందరితో కలిసి ఉండేవాడు.దేవుని పనిలో అలసట లేకుండా మంచిగా పని చేసేవాడు ఎవరు ఏమన్నా మళ్లీ తిరిగి వ్యతిరేకించే వాడే కాదు,అనేక మందిరాలకు పెద్ద పెద్ద సేవకులతో మాట్లాడి సహాయం అందించడంలో మొట్టమొదటి వేక్తి పాస్టర్ దానియేలు అని చెప్పవచ్చు ఆలాంటి వేక్తి ఈ జిల్లాలోనే ఉండరు,అవేక్తి చనిపోయాడు అంటే పాస్టర్లుగాని నేను కూడా జీవించుకోలేకపోతున్నానని మాజీ ఎమ్మెల్యే పాస్టర్లు మాట్లాడడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి రాజకీయ నాయకులు, పాస్టర్లు, బంధువులు,స్నేహితులు పెద్ద ఎత్తున పాల్గొని పాస్టర్ దానియేలు మృతదేహాన్ని భూస్థాపన చేయడం జరిగింది.

# అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతుల పనులను పూర్తి చేయాలి ।కలెక్టర్ ఉదయ్ కుమార్

నాగర్ కర్నూల్ జిల్లా (ప్రజా జ్యోతి ప్రతినిధి) జూన్ 13:

రాష్ట్ర ప్రభుత్వం అమ్మ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పించడమే.. కాక అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నందున నాణ్యమైన విద్య అందుతుందని కలెక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు. గురువారం నాగర్ కర్నూలు జిల్లా ఉప్పునుంతల మండల కేంద్రంలోని బాలుర ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా బాలుర ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి విద్యార్థుల గణితంలో విద్యార్థుల ప్రతిభను పరిశీలించి అభినందించారు. అమ్మ ఆదర్శ పాఠశాల విడుదలైన నిధులతో చేపట్టిన పనులను కలెక్టర్ పరిశీలించారు.
అదేవిధంగా గతంలో మన ఊరు మనబడి ద్వారా చేపట్టాల్సిన పెయింటింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఉప్పునుంతల మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలలుగా ఎంపిక చేసిన 33 పాఠశాలలకు ఒక్కో పాఠశాలకు లక్ష రూపాయల చొప్పున పాఠశాల కావలసిన మౌలిక వసతులు మరమ్మత్తులకు సంబంధించిన నివేదికలను వెంటనే సమర్పించాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల



కల్పనకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలనిసూచించారు.
అనంతరం అచ్చంపేట ఆర్టీవో కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాలల పురోగతిపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ..అచ్చంపేట మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాలల ఎంపిక చేసిన 56 పాఠశాలలను క్షేత్ర స్థాయిల సందర్శించి ఒక్కో పాఠశాలకు లక్ష రూపాయల చొప్పున అవసరమైన మౌలిక వసతుల పనులను గుర్తించి నివేదికను వెంటనే సమర్పించాలని అధికారులకు సూచించారు.కలెక్టర్ వెంట ఆర్డీఓ మాదవి, ఎంపీడీవో బాలచంద్ర సుజన్, యంఈఓ రామారావు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీగా ఎన్నికైన నవీన్ రెడ్డికి అభినందనలు తెలిపిన రావుల,నిరంజన్ రెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 13(ప్రజా జ్యోతి) :ఉమ్మడి పాలమూరు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నవీన్ రెడ్డి గెలుపొందిన



సందర్భంగా ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ తరపున స్థానిక సంస్థలో ఎమ్మెల్సీగా ఎన్నికైన నవీన్ రెడ్డితో శాసనమండలి చైర్మన్. గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకారంలో మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే.రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజి మంత్రి.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిలు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు.

# బలవన్మరణానికి పాల్పడిన యువకుడు

## - నాగర్ కర్నూల్ కేంద్రంలో కలకలం రేపిన ఘటన

లినాగర్ కర్నూల్ జిల్లా (ప్రజా జ్యోతి ప్రతినిధి) జూన్ 13బీ నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో బట్టల




షాపులో ఉరివేసుకొని యువకుడు అశోక్ రెడ్డి (25)బలవన్మరణానికి బుధవారం రాత్రి పాల్పడిన సంఘటన జిల్లా కేంద్రంలో కలకలం రేపింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి.. బొందల పల్లి గ్రామానికి చెందిన యువకుడు ఆరు మాసాల క్రితం జిల్లా కేంద్రంలోని నాగునూల్ చౌరస్తాలో బట్టల షాప్ పెట్టుకుని జీవనం కొనసాగుతున్నాడని ప్రజలు తెలిపారు. కాగా అదే షాప్ లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని పోలీసులు పేర్కొన్నారు. కాగా అన్ని కోణాల్లో దర్యాప్తు నిర్వహించి పూర్తి వివరాలను తర్వాత వెల్లడిస్తామన్నారు

## భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్



**హనుమకొండ, జూన్13(ప్రజా జ్యోతి):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 55 డివిజన్ భీమారం లో నాతి భాస్కర్, వీరస్వామి తల్లి నాతి రాజేశ్వరి అనారోగ్యంతో మరణించగా ఆమె భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, సంగాల ప్రేమ్, డైనీ, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమర్ధవంతమైన విధి విధానాల వల్లే పర్యావరణ పరిరక్షణ

* విశ్రాంత రసాయన శాస్త్ర ఆచార్యులు సోము శ్రీహరి



**హన్మకొండ, జూన్13(ప్రజా జ్యోతి):** సమర్ధవంతమైన విధి విధానాల వల్లే పర్యావరణ పరిరక్షణ అని విశ్రాంత రసాయన శాస్త్ర ఆచార్యులు ఆచార్య సోము శ్రీహరి అన్నారు. విశ్వవిద్యాలయ రసాయన శాస్త్ర విభాగ సెమినర్ హాల్ లో విభాగ అధిపతి ఆచార్య టి. సవిత జ్యోత్స్న సారధ్యం లో ప్రభుత్వ పాలిటెక్నిక్ అధ్యాపకుల 3 వారల ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ప్రోగ్రాం లో "పర్యావరణ కాలుష్యం" అనే అంశం పై సోము శ్రీహరి విస్తృత ఉపన్యాసం చేశారు.ముఖ్యంగా వ్యవసాయంలో సాగు భూమి పై విచ్చలవిడిగా పరిమితికి మించి రసాయనాల వాడకం, గృహ, పారిశ్రామిక వ్యర్థాల నిర్వహణ సరిగా లేకపోవటం, ఉపాది, వ్యవసాయం పేరుతో అటవీని నాశనం చేయటం, నగరాలు, పట్టణాల లో చెట్లను పెంచలేక పోవటం, సాంకేతికత అభివృద్ధి తరణంలో ఆధునిక యంత్రాలు, వాహనాల ద్వార వచ్చే ధ్వని, వాయు కాలుష్యం పెరగటం తో మానవ జీవనం పై అత్యంత ప్రభావం చుపెడుతున్నాయి అని అన్నారు, ప్రతి ఒక్కరు పర్యావరణ స్పృహ కలిగి ఉన్నప్పుడే భూగ్రహన్ని కాపాడగలం అన్నారు, కేవలం ప్రభుత్వము పై బాధ్యత పెట్టటం కూడా సరికాదు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకుల తో పా టు పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫిజిక్స్ విభాగ నూతన అధిపతిగా డాక్టర్.జి.మంజుల బాధ్యతలు స్వీకరణ..



**హన్మకొండ, జూన్13(ప్రజా జ్యోతి):**కాకతీయ విశ్వవిద్యాలయ ఫిజిక్స్ విభాగ నూతన అధిపతిగా డాక్టర్.జి.మంజుల ప్రస్తుత విభాగ అధిపతి సి.జే. శ్రీలత నుంచి బాధ్యతలు స్వీకరించారు. కాకతీయ యూనివర్సిటీ ఫిజిక్స్ డిపార్ట్మెంట్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న డాక్టర్.జి.మంజుల 2010 వ సంవత్సరంలో సహాయ ఆచార్యులుగా ప్రవేశించారు, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్సు ఎన్.సి.సి ఆఫీసర్ గా కుడా పని చేశారు. 2019 – 2021 సంవత్సరాలలో భౌతిక శాస్త్ర విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలుగా పని చేశారు. 22 కి పైగా జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పరిశోధన పత్రాలు సమర్పించారు. ఉత్తమ ఎన్.సి.సి ఆఫీసర్ గా, అంతర్జాతీయ ఉత్తమ పరిశోధన పత్ర అవార్డు లు పొందారు. ఈ సందర్భంగా డాక్టర్ మంజులను పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అబినందించారు.

## మోడల్ స్కూల్లో అడ్మిషన్లకి ఆహ్వానం



**కేసముద్రం, జూన్ 13 ( ప్రజా జ్యోతి):** మండలంలోని కలవాల మో డల్ స్కూల్ కాలేజీ నందు 2024 -25 సంవత్సరానికి గాను అడ్మిషన్ల ప్రక్రియ మొదలైనదని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ యం. శాంతి కిరణ్ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్ స్కూల్లో 6, 7 ,8 ,9,10 తరగతులకు మరియు ఇంటర్మీ డియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపిసి, సిఈసి ,ఎంఈ గ్రూ పుల నందు ఆఫ్ లైన్ అడ్మిషన్ల కొరకై సరైన ధ్రువీకరణ పత్రాలతో కాలేజ్ అడ్మిషన్ కమిటీని సంప్రదించి అడ్మిషన్ పొందవచ్చునని , కా లేజీలో అడ్మిషన్ పొందిన బాలికలకు ప్రత్యేకంగా వసతి గృహం సౌక ర్యం, కాలేజీ నందు పరిమితమైన సీట్లు కలవని సంప్రదించిన వి ద్యా ర్థులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

# విషవాయువులు వెదజల్లే

# విద్య హెర్బ్స్ కారం మిల్లు మాకోద్దు..!

* మూకుమ్మడిగా కదిలిన మరిపెడ గ్రామస్తులు
* మున్సిపల్ కమిషనర్ కు వినిత పత్రం అందజేత



**మరిపెడ, జూన్13( ప్రజా జ్యోతి)** మరిపెడ మున్సిపల్ కేంద్రంలో గత కొంతకాలంగా విషవాయువులు వెదజల్లుతూ,ప్రజలలో వివిధ రుగ్మతలకు కారణమవుతున్న విద్య హెర్బ్స్ ఫ్యాక్టరీని తక్షణమే మూసివేయాలని మరిపెడ గ్రామస్థులు డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ కేంద్రంలోని డా. బీమ్ రావు అంబేడ్కర్ విగ్రహం వద్ద తొలుత సమావేశమై మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామికి మున్సిపల్ కార్యాలయంలో విద్య హెర్బ్స్ మూలాన గ్రామంలో జరుగుతున్న అనర్థాలు, ప్రజల అరోగ్య దుస్థితిపై వివరించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ రాజుకు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరము జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అద్వైత్ కుమార్‌కు విద్య హెర్బ్స్ మూలాన మరిపెడ తో పాటు చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రజల ఆరోగ్యంపై దుష్ప్రభావం కలుగుతుందని వివారించారు.ఇప్పటికే కారం మిల్లు వ్యర్థాలతో గ్రామం శివారులోని నల్లచెరువు కలుషితమై,చేపల ఉత్పత్తి పూర్తిగా దెబ్బ తిందన్నారు. నీళ్ళు కలుషిత మై మూగ జీవాలు నీళ్ళు తాగటం లేదన్నారు.ప్యాక్టరీ వ్యర్థాల వలన సమీపంలోని పంట పొలాలు,మామిడి తోటల్లో ఉత్పత్తి తగ్గిందన్నారు.అక్రమ సమాచారంతో వివిధ ప్రభుత్వ శాఖల అనుమతులను తెచ్చుకొని మిర్చి ఫ్యాక్టరీ నిర్మించారని కలెక్టర్ కు పిర్యాదు చేశారు.ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న విద్య హెర్బ్స్ మిర్చి ఫ్యాక్టరీని పూర్తిగా మూసివేయాలని కోరారు. కార్యక్రమంలోకార్యక్రమంలో గంట్ల గోవర్ధన్ రెడ్డి,డాక్టర్ అజీజ్, దేవరశెట్టి లక్ష్మీనారాయణ, వేర్మరెడ్డి ప్రవీణ్ రెడ్డి, కుడితి నరసింహారెడ్డి, పర్వతం చంద్రశేఖర్, ఉడుగుల రాజు, వంగవీటి భరత్, ఉప్పల సతీష్ గంధం భద్రయ్య, బాషిపంగు శివ, వెన్నె భరత్, బాల నాగు శివ శంకర్, అజయ్ చారి, బాల కృష్ణ చారి, సాదిక్, గంధం వీరన్న,నిర్మల రాజు ,గంధసిరి చొక్కం తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్ వెంటనే చెల్లించాలి



– సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శి తుమ్మల.వెంకటరెడ్డి.

**వెంకటాపురం జూన్ 13 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం పెండింగ్ లో ఉన్న తునికాకు బోనస్ సొమ్ములు వెంటనే కార్మికులకు చెల్లించాలని సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శి తుమ్మల.వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం వాజేడు, వెంకటాపురం మండలాలకు చెందిన 30 గ్రామాల తునికాకు కార్మికులు వందల సంఖ్యలో మండల కేంద్రంలో భారీర్యాలీ నిర్వహించారు.అనంతరం అటవీశాఖ డివిజన్ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు.తునికాకు కార్మికుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అటవీశాఖ సిబ్బందికి అందజేశారు.ఈ సందర్భంగా తుమ్మల. వెంకటరెడ్డి మాట్లాడుతూ..2016 నుంచి కునికాకు కార్మికులకు చెల్లించాల్సిన బోనస్ సొమ్ములు ఇంతవరకు చెల్లించడంలో స్థానిక అధికారులు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు.గతంలో సిపిఐ(ఎం)గిరిజన సంఘం ఆధ్వర్యంలో బోనస్ చెల్లింపుల్లో జరుగుతున్నా జాప్యం జిల్లా అటవీశాఖ సృష్టికి తీసుకెళ్లామన్నారు.ఎకౌంట్లో తప్పులు,ఐఎఫ్ఎస్సి కోడ్ మారడం వల్ల కొందరి అకౌంట్లో తునికాకు బోనస్ సొమ్ములు జమకాలేదని దానిని సరిచేసి తునికాకు బోనస్ సొమ్ములు జమ చేస్తామని హామీని ఇచ్చారని అన్నారు.ఆరు నెలలు గడుస్తున్నా ఇంతవరకు తునికాకు కార్మికులకు కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం వహించడంతో నేటికీ బోనస్ సొమ్ములు కార్మికుల ఖాతాల్లో జమ కాలేదన్నారు.ఈ ఏడాది తునికాకు సేకరించిన కార్మికులకు నెలలు గడుస్తున్న ఇంతవరకు సొమ్ములు చెల్లించడంలో అధికారులు జాప్యం చేస్తున్నారన్నారు.ఈ విషయాన్ని జిల్లా అటవీ శాఖ అధికారి దృష్టికి ఫోన్లో తీసుకువెళ్లడంతో.రేపు గ్రామానికి ఒకరు చొప్పున డివిజన్ అటవీశాఖ కార్యాలయానికి రావాలని,వారిసమక్షంలో బోనస్ సొమ్ములు చెల్లింపులపై చర్యలు తీసుకుంటామని హామీని ఇవ్వడంతో ధర్నాను విరమించారు,ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొప్పుల. రఘుపతి,గ్యానం.వాసు,జిల్లా కమిటీ సభ్యులు వంకా.రాములు,కుమ్మరి.శ్రీను, నాయకులు దామోదర్, నరసింహచారి, 30 గ్రామాల తునికాకు కార్మికులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ఆర్సీ,డబ్ల్యూఈఓ ములుగు జిల్లా కార్యాలయం ప్రారంభం

– ములుగు జిల్లా అధ్యక్షుడిగా దబ్బకట్ల మనోజ్



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** జాతీయ మానవ హక్కుల పిల్లలు & ఉమెన్ ఎంపవర్మెంట్ ఆర్గనైజేషన్ ములుగు జిల్లా కార్యాలయాన్ని సంస్థ జాతీయ అధ్యక్షుడు ఫౌండర్ మహమ్మద్ మొహీనుద్దీన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మొహీనుద్దీన్ మాట్లాడుతూ మానవ హక్కుల వాటి వల్ల జరిగే ప్రయోజనాలు గ్రామ గ్రామాన ప్రతీ మహిళలకు, పిల్లలకు చేరాలని అందుకోసమే జిల్లా కేంద్రం, మండలకేంద్రాల్లో కార్యాలయాలు ప్రారంభిస్తున్నామని అన్నారు.సమాజంలో మహిళలకు,పిల్లలకు భద్రత కల్పిస్తూ వారి హక్కులను ఎలా పొందాలనే అనే అంశంపై వారిలో అవగాహన కల్పిస్తూ గ్రామంలో కమిటీలు వేస్తున్నామని అన్నారు. అలాగే ములుగు జిల్లా అధ్యక్షుడిగా దబ్బకట్ల మనోజ్ కుమార్ ను నియమిస్తున్నట్లు చైర్మన్ మొయినుద్దీన్ తెలిపారు. జాతీయ మానవ హక్కుల పిల్లలు & ఉమెన్ ఎంపవర్మెంట్ ఆర్గనైజేషన్ ద్వారా ఎంతో మందికి న్యాయం జరిగిందని అలాగే ఎవ్వరికైనా మానవ హక్కుల ఉల్లంఘున జరిగితే మా ఆర్గనైజేషన్ ను సంప్రదించి తగు న్యాయం పొందవచ్చని చైర్మన్ తెలియజేశారు.ఈ ఆర్గనైజేషన్ లో మహిళలు పెద్దఎత్తున సభ్యత్వం పొందడం శుభసూచకమని చైర్మన్ మొహీనుద్దీన్ అన్నారు.త్వరలోనే అన్ని జిల్లాల్లో మహిళా విభాగం కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ వేణుగోపాల్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షుడు సంపెట సుధాకర్,మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఫ రానా సుల్తానా,ఉపాధ్యక్షుడు కళ్యాణి,సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు మంజుల, మూడు జిల్లాల ఇంచార్జులు గణిపాక కుమార్,ములుగు జిల్లా కార్యదర్శి ఎం.ప్రకాష్, ఉపాధ్యక్షుడు ఓడపల్లి సురేష్,ఆకులపెల్లి రాజు, వివిధ జిల్లాల, మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## మీలో ఒక్కడిగా ఉంటా.. మీ కష్టాల్లో పాలు పంచుకుంటా..

* కార్మికులు సంఘటితంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం
* హమాలీ సంఘం సమావేశంలో దాస్యం వినయ్ భాస్కర్



**హన్మకొండ, జూన్13( ప్రజా జ్యోతి):** కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తానని బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,మాజీ ప్రభుత్వ చీప్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.బాలసముద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో హమాలీ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వినయ్ భాస్కర్ హాజరై మాట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకున్నా సంఘటిత, అసంఘటిత కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పని చేస్తానని అన్నారు.కార్మికుల అభివృద్ధి కోసం అనేక సంఘాలతో నిరంతరం మాట్లాడి వారి యొక్క సమస్యలను పరిష్కరిస్తున్నానని, హమాలీ కార్మికుల సమస్యలకు కూడా పరిష్కరించే దిశగా పనిచేస్తానని తెలిపారు. కార్మికుల కోసం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో హనుమకొండ జిల్లాలో సుమారు 6 కోట్లు విలువచేసే భూమిని కార్మిక సంఘం భవన నిర్మాణం కోసం కేటాయించామని తెలిపారు.గతంలో కార్మికుల కోసం మే మాస ఉత్సవాలను 30 రోజులు నిర్వహించమని ఈ సంవత్సరం ఎలక్షన్ కోడ్ ఉన్నందువల్ల మూడు రోజులు మాత్రమే నిర్వహించుకోగలిగామని తెలిపారు. గతంలో నిర్వహించిన మే మాసోత్సవం కార్యక్రమాలను గురించి కెసిఆర్ అడిగి తెలుసుకున్నారని, అది విన్నప్పటినుండి కార్మికుల కోసం వారి అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాల రూపొందించారని అందులో భాగంగా 33 జిల్లాలలో కార్మిక భవన నిర్మాణల కోసం భూమిని కేటాయించడం జరిగిందన్నారు.కార్మికుల కోసం ఉచిత హెల్త్ క్యాంపులు, అవగాహన కార్యక్రమాలు, వారి పిల్లల చదువుల కోసం ఆర్థిక అవసరాలు తీర్చడానికి ఎంతగానో ఈ సంఘాలు ఉపయోగపడతాయని, వారికి తనవంతుగా చెయూతను అందిస్తానని అన్నారు. ఆటో కార్మికులు,తాపీ మేస్త్రి కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు,రిక్షా కార్మికులు,పేపర్ బాయ్స్, షాప్ లో పనిచేసేటువంటి కార్మికులు, హోటల్స్ లో పనిచేసేటువంటి కార్మికులు ఇలా అనేక సంఘాలతో మమేకమై పనిచేస్తూ వారి యొక్క సమస్యల పరిష్కారానికి నిరంతరం తోడ్పడుతున్నానని అన్నారు.ఏ ఇబ్బందుల్లో ఉన్న మీకు అండగా ఉండి, మీలో ఒక కుటుంబ సభ్యుడిగా కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని అన్నారు. మీ సమస్యలను కూడా ఓనర్స్ దృష్టికి తీసుకువెళ్లి హమాలీల కూలీల రేట్లు పెంచేందుకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఏంజాల మల్లేశం,మన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు సంజీవ్, ట్రేడ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గాదరబోయిన కొమురయ్య, ఉపాధ్యక్షులు గోంగళ్ల వెంకన్న, కార్యదర్శి సన్నబోయిన రవి,కార్యవర్గ సభ్యులు మల్లేష్, రామ్మూర్తి, కుమారస్వామి, రాములు, కొండయ్య, యాకయ్య, అంజయ్య, రాజు,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను 100 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి పరచాలి..

* ధర్మ సమాజ్ పార్టీ ఎల్కతుర్తి మండల కన్వీనర్ బొంకూరి రాజు



**హన్మకొండ, జూన్13(ప్రజా జ్యోతి):** హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి పరచాలి అని ధర్మ సమాజ్ పార్టీ ఎల్కతుర్తి మండల కన్వీనర్ బొంకూరి రాజు అన్నారు. గురువారం ఎలకదుట్టి మండల కేంద్రంలోని ధర్మ సమాజ్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో బొంకూరి రాజు మాట్లాడుతూ మూడు జిల్లాల సరిహద్దుగా ఉన్న ఎల్కతుర్తి మండల కేంద్రంలో ప్రజలకు ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్య వచ్చిన ప్రైవేట్ కార్పొరేట్ హాస్పటల్ కు వెళ్లి అక్కడ వారు వేసే బిల్లులకు డబ్బులు కట్టలేక అప్పుల పాలై నిరుపేద కుటుంబాలు చిన్న భిన్నం అవుతున్నాయి. మూడు జిల్లాల సరిహద్దుగా ఉన్న ఎల్కతుర్తి మండలంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని100 పడకల ఆస్పత్రిగా అన్ని ల్యాబ్ రేటరీ సౌకర్యాలతో నిత్యం వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా అభివృద్ధి పరచాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో అడ్డూరి సుదర్శన్, ప్రభాకర్ ,మేకల విజయ్, రాజేందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయంకృషి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం...



**హన్మకొండ జూన్ 13( ప్రజా జ్యోతి):** ఎస్ఎస్సి 95 - 96 జడ్.పి.హెచ్.ఎస్ స్టూడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఇల్లంద వారి ఆధ్వర్యంలో ములుగు రోడ్ లోని స్వయంకృషి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సెక్రటరీ పోశాల శ్రీనివాస్ మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యుడైన నూక. శ్రీధర్ బీటెక్ చదువుతున్న తన కూతురు తనుజ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పూర్వం ఈ ఆశ్రమంలో అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని రాబోయే రోజుల్లో ఈ వెల్ఫేర్ అసోసియేషన్ నుండి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు నూక. శ్రీధర్, సట్ల రమేష్, మంజుల, రజిత, భవ్య తదితరులు పాల్గొన్నారు.

## మురిపిరాల అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమం



**రాయపర్తి మండలం జూన్ 13 ప్రజా జ్యోతి.**మండలంలోని మరిపిరాల గ్రామంలో ని అంగన్వాడి కేంద్రం 2లో గురువారం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అంగని వాడి కేంద్రం నిర్వాహకురాలు పెందోట పద్మ సూపర్వైజర్ మాధవి లతలు ఒక ప్రకటనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా విద్యను అభ్యసించి దేశానికి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని నైపుణ్యతను సాధించాలని చక్కటి చదువులు చదివి వృద్ధి లోకి రావాలని వారు కోరారు.

## వెలవెలబోయిన మండల సర్వసభ్య సమావేశం

* పూర్తిస్థాయిలో హాజరుకాని మండల అధికారులు

**వర్ధన్నపేట, జూన్ 13 (ప్రజా జ్యోతి):** వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటరమణ అధ్యక్షతన ఎంపీపీ అన్నమనేని అప్పారావు ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట జడ్పీటిసి మార్గం బిక్షపతి హాజరైనారు. మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు పూర్తిస్థాయిలో హాజరు కాలేదు. దాంతో సర్వసభ్య సమావేశం సభ ఖాళీ కుర్చీలతో వెలవెలబోయింది. పూర్తిస్థాయిలో ఎంపీటీసీలు హాజరు కాలేదు ,అన్ని శాఖల అధికారులు హాజరు కాలేదు . వచ్చిన అధికారులు సభ మధ్యలో లేచి వెళ్లిపోయారు. సమస్యలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. సమావేశంలో ఎంపీపీ అప్పారావు జెడ్పిటిసి మార్గం బిక్షపతి అధికారుల తీరుపై మండిపడ్డారు. సమావేశానికి హాజరుకాని అధికారులపై సభలో తీర్మానం చేసి కలెక్టర్ కి నివేదిక పంపిస్తామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు...



## పరిమళించిన మానవత్వం

మరోసారి మానవత్వం చాటుకున్న వెంపటి గ్రామ యువత

తుంగతుర్తి జూన్ 12 (ప్రజా జ్యోతి)
మనిషిగా పుట్టిన తర్వాత మానవత్వంతో మెలగాలి. విభిన్న కుటుంబాల పట్ల దయ, సానుభూతి చూపించాలి. వాళ్లకు చేతనైనంత సాయం చేయాలి. వారి పట్ల మానవత్వంతో మెలగడం వల్ల సమాజంలో గౌరవం దక్కుతుంది. అందుకు నిదర్శనమే వెంపటి గ్రామ ప్రజల ధార్మానికథ తో పాటు యువత మానవత్వం. గ్రామంలో ఎవ్వరికి ఆపద వచ్చిన మేమున్నామంటూ పెద్ద మనస్సు తో ముందుకు వచ్చి వెంపటి గ్రామ



వాట్సాప్ గ్రూపులలో సమాచారం ఇవ్వడంతో ముందుకు వచ్చి ఆర్థిక సహాయాన్ని అందించి ఆ కుటుంబానికి కొండంత భరోసాను కల్పిస్తూ పదిమందికి ఆదర్శంగా నిలుస్తున్న వెంపటి గ్రామ ప్రజలకు యువతకు సలాం. వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన కొడారి రామక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఎప్పటిలాగే వాట్సప్ గ్రూపులో ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలనే సంకల్పంతో సమాచారం ఇవ్వడంతో గ్రామ ప్రజలు, యువత పంపిన డబ్బులు ₹60,000 రూపాయలు రాగ విగ్నేశ్వర అసోసియేషన్ ఆధ్వర్యంలో ₹16000 రూపాయలతో పాటు 25 కేజీల బియ్యం ఆ కుటుంబానికి అందజేసి మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. అట్టి ఆర్థిక సహాయాన్ని గురువారం గ్రామ యువకులు మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా సొంత గ్రామ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అభినందిస్తున్నారు.

## మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి - సిఐటియు

గ్రామపంచాయతీ వర్కర్స్ నూతన కమిటీ ఎన్నిక

మిర్యాలగూడ, జూన్ 13,( ప్రజా జ్యోతి ): గ్రామపంచాయతీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులతో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుంటుందని ఆరోపించారు. గ్రామపంచాయతీ కార్మికులకు, ఉద్యోగులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతినెల జీతం ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు 20 లక్షల ఉచిత ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ పిఎఫ్ ఈఎస్ఐ వర్తింపజేయాలని, కాంట్రాక్టు విధానాన్ని రద్దుచేసి వారి ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని కోరారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా మంద ఆమాక్, ఉపాధ్యక్షులుగా వరికొప్పుల సైదమ్మ, శోభన్ బాబు, కార్యదర్శిగా గంధం సైదులు, సహాయ కార్యదర్శిగా గంజి బిక్షం, కోశాధికారిగా టి. శ్రీనివాస్ రెడ్డి తోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు రూప్లా, బుచ్చయ్య, నాగయ్య, సైదులు, మహేష్, కిషన్, సైదా, శివ, దావీద్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పేద ఇంటి మహిళకు ఆర్థిక సాయం

**-ఎంజీఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50000/- వేల రూపాయల ఆర్థిక చేయూత**
**-ఎంజీఎఫ్ ఫౌండేషన్ వారికి అభినందనలు తెలిపిన మున్సిపల్ వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి**

హుజూర్ నగర్ జూన్ 13 (ప్రజా జ్యోతి) పట్టణ పరిధిలో మూడో వార్డు పేద కుటుంబానికి చెందిన కాజ బేగం కుమార్తె ఎస్ కే జహీన్ వివాహ



కార్యక్రమానికి కు ముతూట్ జార్జ్ ఫౌండేషన్ వారి 50,000 వేల రూపాయల ఆర్థిక సాయం బ్రాంచ్ మేనేజర్ నరేష్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ ఎంజి మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద కుటుంబంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ప్రతి నెల 1500 రూపాయలు చొప్పున సంవత్సరానికి 18000/- అందిస్తున్నామని అదేవిధంగా సింగిల్ విడో డాటర్ స్కీం ద్వారా వివాహ కార్యక్రమానికి 50000/- వేల రూపాయల చేయూతన అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేష్, నాగులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకనే విమర్శలు

ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు తగదు: మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్

తుంగతుర్తి జూన్ 13 (ప్రజా జ్యోతి)
తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ చేస్తున్న అభివృద్ధి తొ పాటు ప్రజల నుండి పొందుతున్న ఆదరభిమానాలు చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీలో ఉన్న బీఆర్ఎస్ కోవర్టులు కుట్రలు పన్నుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ మాట్లాడుతూ... ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యే మందుల సామెల్ అక్రమంగా ఇసుకను తీసుకువెళ్తున్నారని కాంగ్రెస్ పార్టీలో ఉండి బీఆర్ఎస్ పార్టీ కోవర్టులుగ పనిచేస్తున్న కొంతమంది ద్రోహులు ఆరోపించడం సిగ్గుచేటని విమర్శించారు. ఎవరైతే అసత్య ఆరోపణలు చేస్తున్నారో అట్టి వ్యక్తులే గతంలో పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా పనిచేసిన గాదరి కిషోర్ కుమార్ తో అంటకాగి అక్రమ ఇసుక దందాను కొనసాగించారని, ఇప్పుడు ఎమ్మెల్యే మందుల సామెల్ వచ్చిన తర్వాత వారి అక్రమ వ్యాపారాలకు అడ్డుకట్ట పడడంతో అది జీర్ణించుకోలేక ఇలాంటి అసత్య ఆరోపణలు



చేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా ఈ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ల వద్దకు ఎవ్వరు కూడ నా నియోజకవర్గ నుంచి పనుల కోసం వెళ్లవద్దని ఎమ్మెల్యే చెబుతున్నాడని అబద్ధపు దుశ్రప్రచారాలు చేయడం తగదు అన్నారు. వారు అనుకున్నట్టు ఈ ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకులతో మంత్రులతో, ఎమ్మెల్యేలతో ఎమ్మెల్యే మందుల సామెలు కు మంచి సత్సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఇటీవల ఎంపీ ఎన్నికల్లో తనకంటే ఎక్కువ మెజార్టీని ఈ నియోజకవర్గ నుంచి ఇచ్చిన ఘనత ఎమ్మెల్యే మందుల సామెల్ ది అన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే పై చేస్తున్న ఆరోపణలు మానుకోవాలని లేకుంటే మీకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఎంపీ ఎన్నికల తో పాటు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలకు మండల పార్టీ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, పట్టణ అధ్యక్షులు వీరబోయిన రాంబాబు, ఓబీసీ సెల్ అధ్యక్షులు రుద్ర రామచంద్రు, జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి, నాయకులు కొండరాజు, కటకం జలంధర్, బొంకూరి నాగయ్య, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాటశాలల పై చర్యలు తీసుకోవాలి

ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్

భువనగిరి, జూన్ 13(ప్రజాజ్యోతి)
అధిక ఫీజులు వసూలు, చేస్తున్న ప్రవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పాలన అధికారికి యాదాద్రి భువనగిరి



జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు మంగ ప్రవీణ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ప్రయివేట్ పాఠశాల లో పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లను నిరోధించి నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలను మరియు ఇతర సామాగ్రి అమ్ముతున్న పాఠ శాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఇష్టానుసారంగా వివిధ పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, పాఠ్యపుస్తకాలు, ఇతర వస్తువులను అధిక ధరలకు విద్యార్థి తల్లిదండ్రులను బెదిరించి విక్రయిస్తున్నారని వాపోయారు. దీనిపై ప్రభుత్వ అధికారులు చట్ట విరుద్ధంగా నడుపుతున్న పాఠశాలలపై ప్రత్యేక నిఘా పెట్టి అధిక ఫీజుల వసూళ్లకు పాల్పడిన పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని కోరారు. లేనిపక్షం లో డి ఈ ఒ కార్యాల యాన్ని ముట్ట డిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ యు ఐ, జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు, జిల్లా కార్యదర్శి ఎండి. మసూద్, అసెంబ్లీ అధ్యక్షులు బోల్లేపల్లి వినయ్ భువనగిరి, మండల అధ్యక్షులు ఉపేందర్ గౌడ్, పట్టణ ఉప అధ్యక్షులు కార్తీక్ ఎండి. అసద్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మిర్యాలగూడ కు చిన జీయర్ స్వామి రాక

కొనసాగుతున్న శ్రీ కృష్ణ ఆలయ ద్వితీయ బ్రహ్మోత్సవాలు

మిర్యాలగూడ, జూన్ 13,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ దేవాలయంలో ద్వితీయ బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగగా కొనసాగుతున్నాయి. ఈ వేడుకలకు శుక్రవారం ఆధ్యాత్మిక గురువు, రామానుజ పీఠాధిపతి త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమంలో పాల్గొంటారని ఆలయ కమిటీ



అధ్యక్షుడు డాక్టర్ బండారు కుశలయ్య గురువారం తెలిపారు. ఈనెల 12 నుండి 17వ తారీకు వరకు జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలను చిన జీయర్ శిష్యులు యాజ్ఞాచార్య శ్రీమాన్ చక్రవర్తుల సుధన్వాచార్య ప్రత్యక్ష పర్యవేక్షణలో ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం నాడు సంతాన ప్రాప్తి కోసం జరిపే వైనతేయ యాగ్నిక క్రతువును నిర్వహించారు. శుక్రవారం జరిగే ఎదుర్కోళ్ల ఉత్సవాన్ని చిన్నజీయర్ స్వామి స్వయంగా నిర్వహిస్తారని తెలిపారు. 15వ తారీఖున కళ్యాణోత్సవం, తిరువీధి ఉత్సవం, అన్నదాన కార్యక్రమం, 16వ తారీఖున శ్రీ సుదర్శన నరసింహ ఇష్టి నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవోపేతంగా నిర్వహించే బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి భక్తులు వేలాదిగా వచ్చి తరించాలని కోరారు.

## ప్రతిభ తో జాతీయ స్థాయి క్రికెట్ క్రీడల్లో రాణించాలి - రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్

మిర్యాలగూడ, జూన్ 13,( ప్రజా జ్యోతి ):
క్రికెట్ క్రీడాకారులు స్థానిక పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ దనవత్ తిరుపతి నాయక్ లు కోరారు. గురువారం మిర్యాలగూడ మండలం జంకుతండ గ్రామంలో భగత్ సింగ్ యూత్ ఆద్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసి మాట్లాడారు. క్రికెట్ టోర్నమెంట్లో గెలుపు ఓటములు సహజమని, గెలిచినవారు మరింత ప్రతిభ చూపాలని, ఓడినవారు పట్టుదల స్ఫూర్తిగా తీసుకొని మరో మారు గెలిచేందుకు ప్రయత్నించాలని కోరారు. యువత ఆటలతో పాటు చదవులోనురాణించాలని సూచించారు. అనంతరం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో ప్రథమ బహుమతి పొందిన మణికంఠ వారియర్స్ జట్టుకు 30వేల నగదు, షీల్డ్, రెండవ బహుమతి పొందిన భగత్ సింగ్ యూత్ 25వేల నగదు, షీల్డ్, మూడవ బహుమతి పొందిన భగత్ సింగ్ టీం కు15వేల నగదు, షీల్డ్ లతో పాటు, ప్రతిభ కనబరిచిన వారికి వ్యక్తిగత బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీందర్, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు మక్ల నాయక్, బిచ్య నాయక్, చిన పాండు, మహేందర్, భగవాన్, మంగ్య నాయక్, మోతీలాల్, క్రీడాకారులు దీవకార్,



నరేందర్, మహేందర్, రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

## ధరణిసమస్యలు వెంటనే పరిష్కరించాలి

యాదాద్రి జిల్లా కలెక్టర్

భువనగిరి, రూరల్ జూన్ 13(ప్రజాజ్యోతి):
గురువారం నాడు జిల్లా కలెక్టరు హనుమంత్ కే. జెండగే బొమ్మల రామారం, బీబీనగర్ తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించి ధరణి దరఖాస్తుల పరిష్కార పనులను పరిశీ లించారు. పారదర్శకతతో



క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ధరణి దర ఖాస్తులనుక్లియర్ చేయాలని, పెండింగ్ లేకుండా క్లియరెన్స్ వేగంగా జరుగాలని తహశీలు దార్లను ఆదేశించారు. కార్య క్రమాలలో బొమ్మల రామారం తహసిల్దార్ పి. శ్రీనివాస్ బీబీనగర్ తహసీల్దార్ మంతపురపు శ్రీధర్, డిప్యూటీ తహశీల్దార్ భగత్, తదితరులు ఉన్నారు.

## నూతన ఆటోమొబైల్ షాప్ ప్రారంభం

ప్రజలకు నాణ్యమైన వస్తువులను విక్రయించాలి
ఎన్ ఎస్ జి కమాండర్ సత్తార్ ఖాన్

కోదాడ టౌన్ జూన్ 13 ( ప్రజా జ్యోతి)
ప్రజలకు నాణ్యమైన వస్తువులను విక్రయించి వారి మన్ననలు



పొందాలని, వ్యాపారని దిన దినాభివృద్ధి చేసుకోవాలని ఢిల్లీ ఎన్ఎస్ జి టీం కమాండర్ సత్తార్ ఖాన్ పేర్కొన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని నూతనంగా ఏర్పాటు చేసిన దివ్య ఆటోమొబైల్స్ షాపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రజలు ప్రేమ ఆప్యాయత మరువలేని ఉన్నారు. ఇతర రాష్ట్రాల నుండి వ్యాపార నిమిత్తం జీవించే వారికి తెలంగాణ ప్రజలు పూర్తిస్థాయిలో మద్దతు తెలుపుతూ సోదర భావంతో మెలగడం గొప్ప ఆనందానికి ఇస్తుందన్నారు. షాప్ యజమానులు సైతం నాణ్యతలో ఎక్కడ రాజీ పడకుండా ప్రజలకు మంచి వస్తువులను విక్రయిస్తు. ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ సీఐ చలమంద రాజు, ప్రొప్రైటర్ నీమారామ్ పటేల్, జై సింగ్, ఆటోమొబైల్ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, పాష తదితరులు పాల్గొన్నారు

## వాహనాల వేలం ద్వారా ఎక్సైజ్ శాఖకు 2.95 లక్షల ఆదాయం

తుంగతుర్తి జూన్ 13 (ప్రజా జ్యోతి)
తుంగతుర్తి ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో గురువారం వివిధ వాహనాలకు నిర్వహించిన వేలం పాటలో ఎక్సైజ్ శాఖకు 2.95



లక్షల ఆదాయం వచ్చింది. ఈ మేరకు కార్యాలయంలో 12 వాహనాలను(ద్విచక్ర వాహనాలు) వేలంపాట నిర్వహించగా కేవలం 8 వాహనాలు మాత్రమే వేలంపాటలో పాట పాడి పలువురు దక్కించుకున్నారు. దీంతో ఎక్సైజ్ శాఖకు 2.95 లక్షల ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ లక్ష్మణ్ నాయక్, సీఐ లు రజిత, డి టి ఎఫ్ సి ఐ మల్లయ్య, ఎస్సైలు మూర్తి, జయప్రకాష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కిట్స్ లో ప్రాంగణ ఎంపికల్లో ఐదుగురు విద్యార్థినిలు ఎంపిక

ప్రాంగణ ఎంపికలు నిర్వహించడంలో కోదాడ కిట్స్ కళాశాల అగ్రస్థానం
ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థినులకు కళాశాల యాజమాన్యం అభినందనలు


కోదాడ టౌన్ జూన్ 13 (ప్రజా జ్యోతి)
కోదాడ కిట్స్ మహిళఇంజనీరింగ్ కళాశాలలో గురువారం లక్ష్మీ చెన్నకేశవ ఎంటర్ప్రైజెస్ కంపెనీకి డిజిటల్ మార్కెటింగ్ కోసం గురువారం కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో కళాశాలకు చెందిన ఐదుగురు విద్యార్థినిలు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థినులకు ఏడాదికి 2.5 లక్షల రూపాయల వేతనం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన విద్యార్థినులను కళాశాల యాజమాన్యం ఘనంగా అభినందించింది. ఈ కార్యక్రమంలో కంపెనీ యజమాని హరిబాబు కళాశాల అకడమిక్అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున రావు ప్రిన్సిపాల్ గాంధీ ఏవో కృష్ణారావు కళాశాల హెచ్వోడీలు అధ్యాపకులు పాల్గొన్నారు.



## గవర్నర్ ను కలిసిన మల్లెపాక సాయిబాబా

తుంగతుర్తి జూన్ 12 (ప్రజా జ్యోతి)
సూర్యాపేట జిల్లా బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లెపాక లసాయిబాబా రాజ్ భవన్ లో త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించారు. ఈ క్రమంలో తుంగతుర్తి మండల ప్రజల యోగక్షేమాలను తెలుసుకోవడం పాటు తో పాటు మండలంలోని సమస్యల గురించి ఆరాదీసినట్లు తెలిపారు.






## అంటువ్యాధులు అరికట్టుకై అవగాహన కార్యక్రమం

తిరుమలగిరి మే 13 (ప్రజా జ్యోతి):
తిరుమలగిరిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వర్షాకాలంలో వచ్చే వ్యాధులను అరికట్టుట అనే అంశంపై మండల మున్సిపల్ స్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీపీ ఎన్ స్నేహలతసురేందర్ రావు మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ గ్రామాలు మున్సిపాలిటీలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమలు నిర్వహించి పరిసరాలు పరిశుభ్రం చేసి మురికి నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి ఎంపీ ఓకే మార య్య మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మల్లెల వందన సిహెచ్ఓ బిచ్చు నాయక్ తో పాటు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు వార్డ్ ఆఫీసర్లు సమ భావన సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధి కమిటీ సమావేశం






నాగిరెడ్డిపేట్ జూన్ 13(ప్రజా జ్యోతి) మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం జడ్పీటీసీ ఉమన్నగారి మనోహర్ రెడ్డి, ఎంపీపీ వినీత దుర్గారెడ్డి అధ్యక్షతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యకేంద్రంలో స్టాఫ్ నర్స్ ల కొరత ఉందని ఆరోగ్య కేంద్రానికి ముగ్గురు స్టాఫ్ నర్స్ ఉండాల్సింది ప్రస్తుతం ఒక్కరు ఉన్నారని దానివలన గర్భవతులకు డెలివరీ చేయలేకపోతున్నామని జడ్పీటీసీకి ప్రభుత్వ వైద్యాధికారి సృజన్ వివరించారు. 2023-2024 ఆర్థిక సంవత్సరంకు గాను ఒక లక్ష రూపాయలు నిల్వ ఉండగా దాంట్లో 31వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వ వెనుకకు తీసుకోవడంతో 69 వేలు నిల్వఉన్నట్లు వారు తెలిపారు. నేషనల్ క్వాలిటీ ఆస్యూరేన్స్ సర్వీస్ క్రింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 3 లక్షలు రాగ అందులో 25 శాతం సిబ్బందిలో ఖాతాలో జమయ్యాయని మిగతా మొత్తం ఆరోగ్య కేంద్రంలో విద్యుత్, ప్లంబింగ్, త్రాగునీటి సమస్యకు సర్జికల్ వస్తువులు కొనుగోలుకు కమిటీ తీర్మానం ఆమోదించిందని వైద్యాధికారి డాక్టర్ సృజన్ తెలిపారు. అనంతరం మండలానికి నూతనంగా ఎంపికైన ఎంపీపీ వినీతకు వైద్యాధికారితో పాటు సిబ్బంది ఘనంగా శాలువాతో సన్మానించారు.

**వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి..**

ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలందించాలని జడ్పీటీసీ ఉమన్నగారి మనోహర్ రెడ్డి తెలిపారు. అభివృద్ధి కమిటీ సమావేశం అనంతరం ఆసుపత్రిని సందర్శించి వైద్య సిబ్బంది సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. తమను నమ్ముకోని ఆసుపత్రికి వచ్చిన రోగులకు సిబ్బంది సమయపాలన పాటిస్తు సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సృజన్, ఎంపీహెచ్ఓ రామవరావు, సూపెర్వైజర్లు సునంద, శాంతిశ్రీ,సీనియర్ అసిస్టెంట్ కరీముల్లా, ఎంపీహెచ్ఏ మురళి, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం టోల్ గేట్ చార్జీలు పెంచడం సరికాదు

– మండల రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు అంకన్నగారి నాగరాజ్ గౌడ్



కామారెడ్డిజిల్లా దోమకొండ, 13జూన్ ( ప్రజాజ్యోతి) . :కేంద్ర ప్రభుత్వం టోల్ గేట్ ఛార్జీలు మూడు నుంచి ఐదు శాతం పెంచడం సరికాదని బీబీపెట్ మండల రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ : ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని టోల్‌గేట్ ఛార్జీల పెంపును వాయిదా వేసిన కేంద్రం ప్రభుత్వం ఎన్నికలు ముగియడంతో ఈ నెల 3వ తేథీ నుంచి టోల్ గేట్ చార్జీలను పెంచుతూ ఆదేశాలు జారీ చేయడం సమంజసం కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల్లో లబ్ధి పొందడానికి ఎన్నికల వరకు వేచి ఉండి చివరి దశ ఎన్నికలు పూర్తయిన వెంటనే వినియోగదారు రుసుము రేట్ల సవరణ అమలులోకి తీసుకురావడం కేంద్ర ప్రభుత్వానికి తగదన్నారు . టోల్ ఛార్జీల పెంపుతో రవాణా రంగంపై , ముఖ్యంగా రైతులపై పెను భారం పడుతుందన్నారు. ఇప్పటికే ఆకాశాన్నంటిన నిత్యావసర ధరలతో సామాన్య ప్రజలపై భారం పడుతోందని , మళ్ళీ టోల్ గేట్ చార్జీలు పెంచడంతో మరింత భారం పడి రవాణా చేసే నిత్యావసర వస్తువులు, ప్రతి వస్తువు చార్జీలు పెరిగే అవకాశం ఉంటుందన్నారు. కావున కేంద్ర ప్రభుత్వం పునరాలోచించి పెంచిన టోల్ గేట్ చార్జీలను సత్వరమే ఉపసంహరించుకోవాలని ఆయన అన్నారు.

## చిన్నవాల్గోట్ గ్రామంలో వోల్టేజ్ సమస్య పరిష్కారం



సిరికొండ, జూన్ 13 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్ మండలంలోని చిన్నవాల్గోట్ గ్రామంలో విద్యుత్ ఓవర్ లోడ్ తో ఇబ్బందులు పడుతున్నారనే విషయం జూనియర్ లైన్మెన్ సీహెచ్. రజినీకాంత్ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లగా గ్రామంలో అదనంగా 25 కెవిఏ కెపాసిటీ కలిగిన ట్రాన్స్ఫార్మర్ ను గురువారం అమర్చి నట్లు తెలిపారు. గతంలో గ్రామంలో లో ఓల్టేజ్ సమస్య వల్ల వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని డి ఈ డిచ్ పల్లి ఉత్తం జాడే మరియు ఏ డి ఈ డిచ్ పల్లి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా సిరికొండ ఏఈ దాసరి చంద్రశేఖర్ చొరవతో, వెంటనే స్పందించి, అధిక లోడుతో ఉన్న ట్రాన్స్ఫార్మర్ వద్ద అదనంగా నూతన 25 కెవిఏ ట్రాన్స్ఫార్మర్ ను అమర్చటం జరిగిందని,దీనిపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో లోవోల్టేజ్ సమస్య తీరిందని,సమస్య ఉందని వెంటనే తెలియపర్చడంతో జూనియర్ లైన్మెన్ సి హెచ్ రజనీకాంత్ ప్రత్యేక కృషితో ఇది సాధ్యమైందని పలువురు పేర్కొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



మాక్లూర్,ప్రజాజ్యోతి,జూన్ 13 విద్యార్థుల భవిష్యత్తును బంగారు మయంగా మలుచు కోవాలంటే విద్యతోనే సాధ్యమవుతుందని ఎంపీటీసీ కారం సుజాతనవిన్ అన్నారు. మాక్లూర్ మండలం చిక్లీ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు. వేసవికాలం ముగిసిన తర్వాత పాఠశాలలు ప్రారంభం కావడంతో విద్యార్థులకు మంచి విద్యను అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం పాఠశాల ప్రారంభం రోజే పుస్తకాలను అందించడం సంతోషకరమన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో మంచి విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను అవరోధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుజాతనవిన్, పాఠశాల చైర్మెన్ షేర్ ఖాన్,ప్రధానోపాధ్యాయుడు రత్నాకర్, కార్యదర్శి రాజేష్, కారోబారి సాయిలు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ప్రభుత్వము ప్రభుత్వ పాఠశాల పిల్లల కొరకు పంపిణీ చేసిన ఉచిత పుస్తకాలను

## గ్రామ ఎంపీటీసీ చేతుల మీదుగా స్కూల్ పిల్లలకు అందజేత



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 13 కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం భవానీపేట గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గ్రామ ఎంపీటీసీ రాజానర్సు చేతుల మీదుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పిల్లలకు తెలంగాణ ప్రభుత్వం ఉచిత పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు అధిక సంఖ్యలో చేరాలని తెలంగాణ ప్రభుత్వం పాఠశాలలో పిల్లలకు ఉచిత పుస్తకాలు మరియు మధ్యాహ్న భోజనం తో పాటు పిల్లలకు దుస్తులు మరియు నాణ్యమైన విద్యను అందిస్తుందని ప్రజలు ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలను చేర్పించాలని ప్రభుత్వం పిల్లల కొరకు ఎంతో సహాయ సహకారాలు ప్రభుత్వ అందిస్తుందని తమ పిల్లలను ప్రతి ఒకరు పాఠశాలలో చేర్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రకాష్ ఉపాధ్యాయులు బషీర్ లిగ్గారెడ్డి, సుధాకర్, లక్ష్మి, రాజన్, అరుణ, విజయ్, పాఠశాలలో చదువుతున్న పిల్లలు పాల్గొన్నారు.

### నేటి జాబ్ మేళాను

## విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చెరుకుపల్లి జైపాల్ రెడ్డి



కామారెడ్డి జిల్లా దోమకొండ, 13 జూన్ ( ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ( జి జె సి ) లో ఈనెల 14వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు హెచ్ సి ఎల్ కంపెనీ హైదరాబాద్ వారు నిర్వహించనున్న జాబ్ మేళాను ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని దోమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చెరుకుపల్లి జైపాల్ రెడ్డి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ: 2023 - 24 విద్యా సంవత్సరంలో ఇంటర్ పరీక్ష ఫలితాలలో 70% మార్కులు సాధించిన ఇంటర్ బైపీసీ, హెచ్ఈసి , సిఇసి, ఒకేషనల్ విద్యార్థులు తప్పకుండా జాబ్ మేళాలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రిన్సిపాల్ కోరారు. ముఖ్యంగా ఈ జాబ్ మేళాలో పాల్గొని ఎంపికైన విద్యార్థులకు ప్రతి నెలకు పదివేల స్టైఫెండ్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు ఏ. వసంత్ , ఎస్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్టియు జనరల్ కౌన్సిల్ పోస్టర్‌ల ఆవిష్కరణ



సిరికొండ, జూన్ 13 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్ మండలంలోని పెద్ద వాల్గోట్ గ్రామంలో గురువారం బీడీ కార్మికులు, ప్యాకర్ల అధ్వర్యంలో భద్రాద్రి జిల్లా ఇందులో జూన్ 23న జరిగె ఐఎఫ్టియు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈకార్యాక్రమానికి ముఖ్య అతిథిగా కామ్రేడ్ తాళ్ళ రమేష్ హాజరై మాట్లాడుతూ.. కార్మికులు సాదించిన 44 చట్టాలను మోదీ ప్రభూత్వం 4 కోడ్ చెసి కార్మికులహక్కులను రద్దు చేయటం సిగ్గుచేటు అని విమర్శించారు. అంతే కాకుండా దేశంలోని ప్రభుత్వ ఆస్తులు అదాని, అంబానీ లకు చౌకదరలకు దరదాత్తం చెస్తున్నదని అన్నారు. భద్రాద్రి జిల్లా లోని ఇందు లో జరిగే జనరల్ కౌన్సిల్ కు మన ఐఎఫ్టియు ప్రతినిదులు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్ గంగాధర్, గొరేమియ్య,మారుతి,బిరయ్య,సురేష్, బొర్రన్న లతో పాటు బీడీ ప్యాకర్లు, ఐఎఫ్టియు నాయకులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వేను తనిఖీ చేసిన అధికారులు



రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 13 : గతంలో గ్రామాలలో ఏర్పాటు చేసినటువంటి మిషన్ భగీరథ కుళాయిలపై ఇంటింటి సర్వే చేపడుతున్న కార్యక్రమాన్ని డి ఎల్ పి ఓ సాయిబాబా తనిఖీ చేశారు. గురువారం రెంజల్ మండల కేంద్రంతో పాటు గ్రామాలలో చేపడుతున్నటువంటి మిషన్ భగీరథ కుళాయిల ఇంటింటి సర్వేను వారు పరిశీలించారు. మిషన్ భగీరథ యొక్క కుళాయిల ద్వారా వినియోగిస్తున్న నీటి వివరాలను మరియు వాటి పనితీరును గ్రామంలోని ప్రజలు ఇంటికి వచ్చే అధికారులకు కుటుంబంలోని సభ్యుల యొక్క ఆధార్ కార్డుకు సంబంధించిన వివరాలను అందజేయాలని, కుళాయిలకు సంబంధించిన వాటి యొక్క వివరణ యాప్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయడానికి అధికారులకు సహకరించాలన్నారు. ఈ అ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ గౌస్ ఉద్దీన్, పంచాయతీ కార్యదర్శులు రాజేందర్ రావు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గోవులను రక్షించాలి



రుద్రూర్, జూన్ 13 (ప్రజా జ్యోతి) : బక్రీద్ పండుగను పురస్కరించుకొని గో హత్య కాకుండా గోవులను రక్షించాలని విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ నాయకులు గురువారం రుద్రూర్ ఎస్సై అప్పారావుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గో సంరక్షక్ మహేందర్, నితిన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నేతలు

– ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి జూన్ 13 కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛలను అందజేసి, ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో జహీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ శాట్కర్ గెలుపుపై పనిచేసిన కార్యకర్తలకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఇసనపల్లి గ్రామానికి చెందిన కందూరి పెద్ద లింబాద్రి, గ్రామ మాజీ ఉపసర్పంచ్ బంటు రాజేందర్, బాలయ్య, రాజయ్య, తుమ్మల రమేష్, లక్కాకుల శేఖర్, శెట్పల్లి బైరు, దోమకొండ బైరు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

– విద్యార్థులకు బంగారు భవిష్యత్తు – ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ బడులు

– మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 13 : ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని విద్యార్థుల బంగారు భవిష్యత్తును మార్చేందుకై ప్రభుత్వ బడల్లోనే విద్యను అభ్యసించేలా కృషి చేయడం జరుగుతుందని మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం రెంజల్ మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలు బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. ప్రైవేటు పాఠశాలలపై మోజు తగ్గించేందుకు గతంలో ఎన్నడూ లేని విధంగా తల్లిదండ్రుల్లో మార్పు తీసుకురావాలని ప్రయత్నాలు ప్రారంభించిందని, బడిబాట సందర్భంగా ప్రైవేటు స్కూళ్లపై మోజు తగ్గించి, ప్రభుత్వ పాఠశాలల పునర్వైభవానికి తీసుకొచ్చేందుకు కృషి చేసేలా విస్తృత ప్రచారం చేస్తూ, తల్లిదండ్రుల్లో మార్పు తెచ్చేందుకు ప్రయత్నం జరగాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి విద్యాశాఖ అధికారులకు, జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్, తెలుగు మీడియంలో విద్యాబోధనతోపాటు విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోటు బుక్స్, దుస్తులు, మధ్యాహ్న భోజనం అందిస్తోంది. పాఠశాలల్లో తలుపులు, కిటికీలు, బ్లాక్ బోర్డులు, ఎలక్ట్రిక్ స్విచ్ బోర్డులు, ఫ్యాన్లు, మరుగుదొడ్ల తాత్కాలిక మరమ్మతుల పనులన్నింటినీ ప్రభుత్వం ఈ సారి వేసవిలోనే మొదలు పెట్టింది. ఈ పనులకు రూ.667.25 కోట్లు కేటాయించింది. అందులో ఇప్పటికే రూ.147 కోట్లు కమిటీలకు ముందస్తుగా నిధులను మంజూరు చేశారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో కూడా అమ్మ ఆదర్శ పాఠశాల కింద నిధులు మంజూరుతో అభివృద్ధి పనులు పూర్తి చేశారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు చేసే సమయంలో కాంట్రాక్టర్లు, అధికారులు నిర్లక్ష్యంగా వహిస్తే వారిపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థులు తమ చుట్టూ ఉన్న విద్యార్థులకు ప్రభుత్వ అందిస్తున్నటువంటి వసతులకు గురించి, ప్రైవేటు పాఠశాల వెళ్లే విద్యార్థులకు తెలిపి ప్రభుత్వ బడుల్లో చదువుకునేందుకు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డివో సాయగౌడ్, జిల్లా విద్య శాఖ అధికారి దుర్గాప్రసాద్, బోధన్ ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్, ఐకెపి డిపిఎం సంధ్యారాణి, తాహసిల్దార్ శ్రవణ్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీపీ లోలపు రజని, జెడ్పిటిసి మేక విజయ, మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు, ప్రిన్సిపాల్ బలరాం, కస్తూర్బా ప్రిన్సిపల్ శ్యామల, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోబిన్ ఖాన్, మాజీ సర్పంచులు రమేష్ కుమార్, సాయ రెడ్డి, సవిత, మాజీ ఎంపీటీసీ కవిత, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు గడుగు గంగాధర్, అంతిరెడ్డి రాజిరెడ్డి, రత్నాకర్, పులి శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి, జావిద్, గయాసుద్దీన్, సాయ రెడ్డి, గంగకృష్ణ, రాములు, సురేందర్ గౌడ్, సాయిబాబా గౌడ్, నరసయ్య, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బాలుకు రాజ్ భవన్‌కి ఆహ్వానం

– రేపు రాష్ట్ర గవర్నర్ చే ఉత్తమ రక్తదాత పురస్కారం



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 13 ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాదులోని రాజ్ భవన్ నుండి రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలుకు 73 సార్లు రక్తదానం చేయడమే కాకుండా,తల సేమియా చిన్నారుల కోసం 2306 యూనిట్ల రక్తాన్ని సంవత్సర కాలంలోనే సేకరించినందుకు కాను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్ ద్వారా రేపు అవార్డును అందుకోవడానికి ఆహ్వానాన్ని జరిగింది. ఈ పురస్కారానికి ఎంపిక కావడానికి సహకరించిన రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చైర్మన్ రాజన్న, ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, సహకరించిన రక్తదాతలకు,ొ ండ్ క్రాస్ సభ్యులకు, మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రభుత్వ పశు వైద్యశాలలకు తాళం..?

– పట్టించుకోని ఉన్నతాధికారులు – ఆందోళనలో పాడి రైతులు



నాగిరెడ్డిపేట్ జూన్13(ప్రజా జ్యోతి) వ్యవసాయం గిట్టుబాటు కానీ రైతులు దాని అనుబంధరంగమైన పాడి పరిశ్రమను నమ్ముకొని పాడి రైతులు జీవిస్తున్నారు. పశువులు వ్యాధుల బారిన పడినప్పుడు పశువైద్యశాలల్లోహో సిబ్బంది అందుబాటులో లేక పశుపోషకులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని పశుపోషకులు పశు వైద్యశాలలో సిబ్బంది లేక అస్తవ్యస్తలు పడుతున్నామని గ్రామస్థులు తెలిపారు. పేరుకుహోమాత్రం డాక్టర్ పోస్టు ఉన్నప్పటికీ డిప్యూటేషన్ పై ఎల్లారెడ్డి నుంచి పశువైద్యాధికారి డాక్టర్ రవికుమార్ విధులు నిర్వహిస్తున్నారని. పశు వైద్యశాలలో వెటర్నరీ అసిస్టెంట్ గా విజయ,అటెండర్ గా గంగారంతో ముగ్గురు సిబ్బంది ఉన్నా కానీ మండల కేంద్రంలోని పశు వైద్యశాలకు తాళం ఏంటని పశు పోషకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతా అధికారులు స్పందించి మండలంలోని పశు వైద్యశాలలో సిబ్బందిని నియమించి జీవాలకు రక్షణతో పాటు పశు పోషకుల సంక్షేమానికి పాటుపడాలని పశు పోషకులు కోరుతున్నారు.

**వెటర్నరీ డాక్టర్‌ని వివరణ కోరగా..!**

దీనిపై ఇంచార్జి పశు వైద్యాధికారి రవి కుమార్ కు వివరణ కోరగా వెటర్నరీ అసి స్టెంట్‌గా పనిచేస్తున్న విజయ సెలవుపై ఉండడంతో అటెండర్ గంగారం చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వస్తున్నాడని దింతో సిబ్బంది లేక పశు వైద్యశాలకు తాళం ఉన్నట్లు తెలిపారు.

## బొడ్మట్ పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో పాఠ్యపుస్తకాల పంపిణీ



**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** బుధవారం రోజున పాఠశాలలు పునః ప్రారంభం అయినందున మండల పరిధిలోని బొడ్మట్ పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.సుజాత ,అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మన్ కొటంగారి యాదమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయురాలు సుజాత మాట్లాడుతూ.. అమ్మలాంటి ప్రభుత్వ బడి, అమ్మ నాన్నలు పొలం పనులకు వెళితే అక్కున చేర్చుకుని విద్యాబుద్ధులు నేర్పే బడి, సమాజంలో ఎలా బ్రతకాలో నేర్పే బడి , ఉచితంగా పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్, కూర్చోడానికి బెంచీలు,ఇలా విద్యార్థులకు కావలసిన సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయి.అన్నింటికీ మించి అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారు. కాబట్టి తల్లితండ్రులు మీ పిల్లల్ని ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాణి,అశోక్ ,స్వప్న ,లత, విద్యార్థులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ఎఫ్ డి సి చైర్మన్ జన్మదిన వేడుకలు...



**మనోహరాబాద్, జూన్ 13 ( ప్రజా జ్యోతి)** బి ఆర్ ఎస్ రాష్ట్ర ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.గురువారం మాజీ ఎఫ్ డిజి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొని కార్యకర్తలు నాయకులు వేడుకలను జరిపారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని పురం రవి,పార్టీ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, పురం గిర్ధర్,టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి నివాసంలో కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి వంటేరు ప్రతాప్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో ఉంటూ ఉన్నంత పదవులు పొందాలని భగవంతుని వేడుకుంటున్నామని వారన్నారు. గజ్వేల్ నియోజకవర్గానికి సేవలందించే ఏకైక నాయకుడు మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అని నాయకులు కార్యకర్తలు కొనియాడారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**అల్లాదుర్గం జూన్ 13(ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం మండల పరిధిలోని ఐబి చౌరస్తా 161 రహదారిపై రోడ్డు క్రాస్ చేసే క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానికుల పోలీసుల కథనం ప్రకారం అల్లాదుర్గం మండలం చిల్వర్ గ్రామానికి చెందిన తమ్మలి ప్రభాకర్[54] బుధవారం రాత్రి ఐబి చౌరస్తా నుండి తన గ్రామానికి వెళ్తున్న క్రమంలో రహదారి దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ప్రభాకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతున్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపారు.

## అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

* ఏ ఓ లావణ్య

**జహీరాబాద్, జూన్ 13( ప్రజా జ్యోతి న్యూస్ )** మార్కెట్లో ఎరువులు, నాణ్యమైన పత్తి విత్తనాల కొరత అధికంగా ఉందని రైతులకు మోసపూరిత మాటలు చెప్పి ప్రభుత్వం నిర్దేశించిన ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా ఎరువులు, విత్తనాలను విక్రయిస్తే లైసెన్సులను రద్దుచేసి ఉన్నతా అధికారుల ఆదేశం మేరకు కఠినమైన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారిని లావణ్య విక్రయ దారులను హెచ్చరించారు. బుధవారం న్యాల్ కల్ లోని డీసీఎంఎస్, పిఏసీఎస్ ఎరువుల విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులు, అమ్మకాలు చేపట్టిన ధరల వివరాలను పరిశీలించారు. ఒక డీఏపీ బస్తా రూ:1350 కంటే అధికంగా విక్రయిస్తే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు ఏవో కోరారు. న్యాల్ కల్ లోని డీసీఎంఎస్ ఎరువుల విక్రయ కేంద్రంలో 300, గంగ్వార్ కేంద్రంలో 500 డీఏపీ బస్తాలు, పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఖరీఫ్ సీజన్లో రైతులకు సరిపడే విధంగా ఎలాంటి కొరత లేకుండా ఎరువులు, విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు.



# జహీరాబాద్ ఇఎస్ఐ డిస్పెన్సరీ మూతపడి 2నెలల 10 రోజులు

* జహీరాబాద్ ఏరియా నుండి ప్రతినెలా లక్షల రూపాయలు జమ
* వందలాది మంది కార్మికులు, వారి కుటుంబాల ఆరోగ్యాన్ని పట్టించుకోని ప్రభుత్వం, అధికారులు
* డిస్పెన్సరీని సందర్శించి అధికారులతో, పేషంట్స్ తో మాట్లాడిన సీఐటీయూ బృందం
* తక్షణమే డిస్పెన్సరీని ఓపెన్ చేయాలని కలెక్టరేట్ లో సీఐటీయూ ఆధ్వర్యంలో డిఆర్ ఓ కి వినతి



**జహీరాబాద్, జూన్ 13( ప్రజా జ్యోతి న్యూస్)** పట్టణములోని ఈఎస్ఐ డిస్పెన్సరీ గత రెండు నెలల పది రోజులుగా బంద్ కావడంతో కార్మికులు కార్మికుల కుటుంబాలు అనారోగ్య పాలైన వారు పెద్ద ఎత్తున ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ఓపెన్ చేయాలని సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిస్పెన్సరీని సీఐటీయూ బృందం సందర్శించి, కలెక్టరేట్లోని డిఆర్ఓ ని కలిసి ఈ సమస్యపై పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మహిపాల్ మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాంతం నుండి ప్రతినెల 20 నుంచి 23 లక్షల రూపాయలు ఈ ఎస్ ఐ చేరుతున్నా కనీసం అద్దె భవనంలో కొనసాగుతున్న ఐఏఎస్ డిస్పెన్సరీకి రెంటు చెల్లించకపోవడం విడ్డూరంగా ఉందని సిగ్గుచేటని అన్నారు. ప్రతి నెల లక్షలు కాజేస్తున్న ఈఎస్ఐ అద్దె చెల్లించకపోవడం సరైంది కాదని గత రెండు నెలల పది రోజుల నుంచి కార్మికులు పెద్ద ఎత్తున ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అనారోగ్యాల పాలైన కార్మికులు కార్మికుల కుటుంబాలు డిస్పెన్సరీ బందు కావడంతో ప్రైవేట్ హాస్పిటల్ వెళ్ళలేక అనారోగ్యాల పాలు అయ్యి ఇబ్బందులకు గురవుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరైన పద్ధతి కాదన్నారు. రోజు 150 నుంచి 250 మంది కార్మికులు పేషెంట్లుగా డిస్పెన్సరీని సందర్శించే వారని అన్నారు. తక్షణమే డిస్పెన్సరీ కి చెల్లించాల్సిన అద్దె చెల్లించా లని ఓపెన్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం నడుస్తున్న డిస్పెన్సరీలో కూడా కనీస సౌకర్యాలు వైద్య సదుపాయాలు అందే పరిస్థితి లేదని వెంటనే 50 పడకల ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మించాలని కూడా డిమాండ్ చేశారు. లేనట్లయితే సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని అ న్నారు. ఈ కార్యక్రమాల్లో సిఐటియు యం&యం, మహీంద్రా ట్రాక్టర్స్ ప్రధాన కార్యదర్శులు రాజిరెడ్డి, గణేష్, నాయకులు బాలరాజ్, నరేష్, బాబు, నందమ్మ శశికళ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా వేగవంతంగా బడిబాట



* పాఠశాలలో మౌలిక వసతుల కు ప్రభుత్వం కృషి....
* మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్....
* నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి....

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా బడిబాట కార్యక్రమం ఉధృతంగా సాగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి ,కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు.. కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ బడిబాట కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు ఎన్రోల్మెంట్ను పెంచే విధంగా కృషి చేయాలని అన్నారు.. పాఠశాల లో కావలసిన మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జీవితంలో ఎదిగి స్థిరపడాలంటే ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనల తో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని అన్నారు. ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా విద్యార్థులకు ఉచిత యూనిఫామ్ లు పుస్తకాలను అందించడమే కాకుండా నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు పెరిగే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాధా కిషన్, తాసిల్దార్ గ్రేసీ బాయ్, ఎంపీడీవో రఫీకున్నీసా, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ శరణప్ప, మాజీ జెడ్పిటిసి సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాయిని మధుసూదన్, దానం పల్లి నారా గౌడ్, సంగమేశ్వర్ సెట్.అలుగుల సత్యనారాయణ, ఎంపీటీసీలు వీణ సుభాష్ గౌడ్, రాజు నాయక్,ఎంపీటీసీలు వీణ సుభాష్ గౌడ్, రాజు నాయక్, ఆర్ ఎన్ సంతోష్ కుమార్ , పెర్మల్ గౌడ్, గంగారెడ్డి, ఉపాధ్యాయులు అసూరి రామచంద్రాచారి, వెంకటేశం సార్, బొండ్ల శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యా సంస్థలు పుస్తకాల అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలి



**చేర్యాల ప్రజాజ్యోతి :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కమిటీ సమావేశంలో ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఆముదాల రంజిత్ రెడ్డి మాట్లాడుతూ చేర్యాల పట్టణంలో పలు ప్రైవేట్ విద్యా సంస్థలో పుస్తకాలు, యూనిఫామ్ లను బహిర్గతంగా అమ్ముతున్నారని తెలిపారు. స్కూల్లో కూడా విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేసి పుస్తకాల అమ్ముతున్న స్కూల్ లపై చర్యలు తీసుకోవాలని కోరారు. పుస్తకాల పేరు మీద వ్యాపారం చేస్తూ పేద విద్యార్థుల తల్లిదండ్రులతో పై రక్తం తాగుతూ పుస్తకాలు స్కూలోనే కొనాలని డిమాండ్ చేస్తున్నారు లేకపోతే వేరే పుస్తకాలను తెచ్చుకున్న అనుమతి ఇస్తలేరని విద్యార్థులు తల్లిదండ్రులతో ఆవేదన చెందుతున్నారు ప్రైవేట్ విద్యా సంస్థలు ఫీజులను కూడా అరికట్టాలని విచ్చలవిడిగా పైసలు వసూలు చేస్తున్నారని అడ్మిషన్స్ పేరుతో శ్రీ చైతన్య మరియు ఓట్లు ఇంటర్నేషనల్ స్కూల్ అడ్మిషన్ ఫీజు 2500 తీసుకుంటున్నారని వారు అన్నారు తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రైవేట్ విద్యా సంస్థల సోదాలు చేయాలని వారు డిమాండ్ చేశారు విద్యాశాఖ అధికారి తనిఖీలు చేయకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రతి ప్రైవేట్ విద్యాసంస్థలను మేమే తనిఖీలు చేపట్టి పుస్తకాలు అమ్ముతున్న వారిని బయటికి తీస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు తాడూరి భరత్ కుమార్,తుమ్మ నరేష్,శివ,అనిల్ వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సరఫరాపై సర్వే



**పాపన్నపేట,జూన్ 13(ప్రజాజ్యోతి):**రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేర గ్రామాలలో ప్రతి ఇంటికి నల్లా నీటి సరఫరాపై సర్వే చేపట్టినామని ఎంపీవో లక్ష్మికాంత్ రెడ్డి తెలిపారు.మండల కేంద్రం పాపన్నపేటతో పాటు ముద్దపూర్,రామతీర్థం,పలు గ్రామాలలో గురువారం మిషన్ భగీరథ నీటి సరఫరాపై క్షేత్ర స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు సర్వే చేపట్టారు.సంబంధిత వివరాలను ప్రత్యేక యాప్ లో నమోదు చేశారు.ఇందులో భాగంగా పంచాయతీ కార్యదర్శి నయీమ్,పరమేశ్వర్, అనూష, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

-ఎంపీపీ పాండు గౌడ్

**మర్కూక్ జూన్ 13(ప్రజాజ్యోతి )** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో తాడెం రాజయ్య అనారోగ్యంతో మరణించారు విషయం తెలుసుకున్న ఎంపీపీ పాండు గౌడ్ గురువారం మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు వారితో కరుణాకర్, తాడేం గణేష్,కిషోర్,బాబు,సాయి కుమార్ తదితరులు ఉన్నారు

# ఇందుప్రియల్ గ్రామంలో బడిబాట



**రాయపోల్ జూన్ 13 (ప్రజా జ్యోతి):** బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని పిల్లలు బడికి పెద్దలు పనికి వెళ్లాలని చదువుతోనే గుర్తింపు ఉన్నత స్థాయి లభిస్తాయని అంగన్వాడి టీచర్లు మహమ్మద్ సుల్తాన, మంజుల, సువర్ణ అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలో అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య అందించేందుకు గ్రామంలో క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించేందుకు అంగన్వాడీ బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. చిన్నారులకు పౌష్టికాహారంతో కూడిన భోజనం అందిస్తూ ఆటపాటలతో విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు. పిల్లల మానసిక, శారీరక అభివృద్ధికి తోడ్పాటునందించడం జరుగుతుందన్నారు. ఐదు సంవత్సరాల లోపుపిల్లలను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపాలని అవగాహన కల్పించారు. బాడిబాటలో భాగంగా టీచర్లు రెండున్నర నుంచి ఐదేళ్లలోపు చిన్నారులను గుర్తించి వారిని కేంద్రాలకు పంపించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు గౌరవం లభిస్తాయని బాల్య దశ నుంచే పిల్లలకు విద్య, వినయం, క్రమశిక్షణ వంటివి నేర్పించాలని అప్పుడే పిల్లలు జీవితంలో గొప్ప స్థాయికి ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయాలు, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగానికి వెంటనే 2లక్షల రుణమాఫీ చేయాలి

**చేర్యాల (ప్రజాజ్యోతి)** హైదరాబాద్ లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో గురువారం జరిగిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సమావేశంలో రాష్ట్ర కమిటీ పలు తీర్మానాలు చేసినట్లు సిద్దిపేట జిల్లా రైతు సంఘం కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి తెలిపారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, కౌలు రైతులకు రైతు భరోసా, 12 ఎకరాల 30 గుంటలకు రైతు భరోసా కింద చేసి, రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ వెంటనే చేయాలని కోరారు.



## విద్యుత్ షాక్‌తో మేక మృతి...

- విద్యుత్ అధికార నిర్లక్ష్యంతో మూగజీవాను మృత్యువాత



**మనోహరాబాద్, జూన్ 13 ( ప్రజా జ్యోతి )** మండలంలోని కొండాపూర్ గ్రామంలో నిత్యం మేకలు మేపుకుంటూ జీవనం గడుపుతున్న గొల్ల కొమురయ్య మేకలు రోజులాగ గురువారం మేసుకుంటూ గ్రామ శివారులో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రమాదకరంగా ఉండటంతో ఈ ఘటన చోటుచేసుకుంది. మేతకు వెళ్లిన మేకలలో ఓ మేక విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ గురై మృతి చెందింది. దీంతో గొర్ల కాపరి అయిన గొల్ల కొమరయ్య విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే నా మేక మృతి చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాన్స్ఫార్మర్ల వద్ద చెట్ల తీగలు అల్లుకొని ఆకులతో పొదల రూపంలో ఉండి ట్రాన్స్ఫార్మర్ల వద్ద ప్రమాదకరంగా ఉన్నాయి. ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫారం ఏర్పాటు చేసిన సపోర్ట్ వైర్ కు విద్యుత్ సరఫరా కావడంతో గొర్ల కాపరి అయిన గొల్ల కొమురయ్య మేక మేతమేసుకుంటూ వెళ్లి సపోర్ట్ వైర్ కు తగిలి విద్యుత్ షాక్ తో మృతి చెందింది. అని గొల్ల కొమురయ్య తెలిపారు. నిత్యం జీవనోపాధిగా గొర్ల కాపరిగా ఉంటున్న కొమరయ్యకు ప్రభుత్వం ఆదుకోవాలని గొల్ల కొమురయ్య కోరారు.

## సబ్ స్టేషన్‌లో పిడుగుపాటు



**పాపన్నపేట,జూన్13 (ప్రజాజ్యోతి):** ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కారణంగా మండల పరిధిలోని రామతీర్థం సబ్ స్టేషన్ లో గురువారం సాయంత్రం పిడుగు పడింది.దీంతో పవర్ ట్రాన్స్ ఫార్మర్ పగులు వచ్చి,ఆయిల్ నష్టం జరిగింది.కాగా సబ్ స్టేషన్ పరిధిలోని మల్లంపేట,రామతీర్థం,ముద్దాపురం, నర్సింగ్ రావు పల్లి తదితర గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా సంబంధిత అధికారులు ప్రత్యామ్నాయ చర్యలతో విద్యుత్ (కరెంటు) పునరుద్ధరించారు.ఇందులో భాగంగా..విద్యుత్ శాఖ అధికారులు డిఈ కృష్ణారావు,ఎడి మోహన్ బాబు,ఎఈ నర్సింలు,సిబ్బంది ఉన్నారు.

## సిసి రోడ్డుకు అడ్డంగా కరెంట్ పోల్స్



**శివ్వంపేట ప్రజాజ్యోతి:** సిసి రోడ్డుకు అడ్డంగా కరెంట్ ఫోల్స్, సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్,భయం భయం లో స్థానికులు,,,, శివ్వంపేట మండలం నవాబుపేట గ్రామపంచాయతీ పరిధిలోని రాములు తండాలో సిసి రోడ్డుకు కరెంట్ ఫోల్స్,సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ అడ్డంగా ఉండడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది అని,ట్రాన్స్ఫార్మర్ ఇండ్ల మధ్యన ప్రమాదకరంగా ఉంది అని,చిన్నపిల్లలతో భయం భయంగా రోజులు గడపాల్సి వస్తుందని,అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు,ఎలాంటి ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించి వీలైనంత త్వరగా వాటిని తొలగించాలని తండలోని పలువురు కోరుతున్నారు,

## విద్యార్థులకు నూతన వస్త్రాలు అందజేత



**శివ్వంపేట ప్రజాజ్యోతి:** శివంపేట మండలంలోని పెద్దగొట్టిముక్ల, చెన్నాపూర్, టిక్యా (తాండ) లో గల పాఠశాల విద్యార్థులకు,,,,లింగంపల్లి కి చెందిన అంభిక గార్మెంట్స్ అధినేతలు సిద్ధార్థ్ అగర్వాల్,నీరజ్ అగర్వాల్ లు నూతన వస్త్రాలు అందించారు, సందర్భంగా మాట్లాడుతూ,,,,, పిల్లలు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పద్మావతి,చెన్నాపూరు ప్రధానోపాధ్యాయులు లావణ్య, పెద్దగొట్టిముక్ల ప్రధానోపాధ్యాయులు రాజు,శంకర్ మొహసీన, మానస, గజపతి,కృష్ణ సి ఆర్ పి దాసు,తదితరులు పాల్గొన్నారు

## మల్కాపూర్ ఉపాధ్యాయుడికి పదోన్నతి

–గెజిటెడ్ హెడ్మాస్టర్ గా బాధ్యతలు

తాండూర్ జూన్ 13 ప్రజా జ్యోతి :- తాండూర్ మండలం మల్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న లెక్కల ఉపాధ్యాయుడు వైద్యనాథ్ గెజిటెడ్ ఉపాధ్యాయుడిగా బాధ్యతలు చేపట్టాడు. గత ఐదు సంవత్సరాలుగా మల్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తూనే పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడిగా కొనసాగుతున్నాడు . అయితే



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సర్వీస్ ప్రకారం పదోన్నతి కలిపిస్తూ అదే పాఠశాలకు పూర్తిస్థాయి ప్రధానోపాధ్యాయుడుగా బాధ్యతలను అప్పగించేందుకు విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. దీంతో తోటి ఉపాధ్యాయులు ఆయనను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పూల బొకే అందజేసి శుభాకాంక్షలు చెప్పారు. తోటి ఉపాధ్యాయులను స్నేహపూరితంగా పలకరిస్తూ విధినిర్వహణలో బాధ్యతగా మెలిగేందుకు అందరికీ మార్గదర్శకుడుగా పనిచేస్తు పాఠశాలలో మెరుగైన విద్యను అందించదు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారమే మధ్యాహ్నం భోజనం

**నిర్వాహకులకు పలు సూచనలు చేసిన హెచ్ యం నాగప్ప**

తాండూరు జూన్ 13 ప్రజా జ్యోతి :- మెనూ ప్రకారమే మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయాలని మధ్యాహ్నం భోజనం నిర్వాహకులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగప్ప సూచించారు. గురువారం రోజు



విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం తయారు చేస్తున్న వంటకాలను ఆయన పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం విద్యాశాఖ సూచనలను పాటిస్తూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించే విధంగా చూడాలని భోజన తయారీ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం నుండి శనివారం వరకు రోజువారిగా మధ్యాహ్నం భోజనాన్ని విద్యార్థులకు అందించేందుకు ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తామన్నారు. రుచికరమైన భోజనంతోపాటు పౌష్టిక ఆహారాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

## గుంతలో పడితే అంతే సంగతి !

బషీరాబాద్ జూన్ 13 ప్రజా జ్యోతి

నిత్యం తిరిగి వాహనాలు బైకులు ఆటోలు బస్సులు లారీలు ట్రాక్టర్లు



ఎన్నో వెహికల్స్ తిరుగుతుంటాయి బషీరాబాద్ టు జీవన్గి, మధ్యలో క్యాద్గిర గేట్ దగ్గర కల్వర్టు సమీపంలో వర్షం పడి గుంత లోతుగా వెళ్లిపోయింది, రాత్రిపూట వచ్చే వాహనాలు, పగటిపూట చూడకుండా వస్తే ఆ గుంతలో పడితే అంతే సంగతి అవుతుంది, పెద్దగా ప్రమాదం జరగవచ్చు అని ఈ ప్రాంతంలో తిరిగే వెహికిల్ దారులు ఆ గుంతకు అడ్డంగా కట్టెలు వేయడం జరిగింది, వర్షాకాలం స్టార్ట్ అవుతుంది పెద్ద వర్షాలు పడితే గుంత పెద్దగా తయారవుతుంది ఇంకా పెద్ద ప్రమాదం జరగవచ్చు అని అందుకని ముందుగానే ఆర్ అండ్ బి అధికారులు ఆ రంధ్రంలో మూసివేసినట్లయితే ప్రమాదలు జరగకపో వచ్చని నిత్యం తిరిగే గని కార్మికులు, వాహనదారులు, వ్యవసాయదారులు, ప్రజలు ఈ విధంగా అనుకుంటున్నారు.

## పదోన్నతి పొందిన ఉపాధ్యాయుడికి వాకర్ అసోసియేషన్ చే సన్మానం..

పరిగి, జూన్ 13: (ప్రజా జ్యోతి)

పరిగి పట్టణములో వాకర్ అసోసియేషన్ భీమయ్య సర్ అలాగే లాల్య సర్



ఆధ్వర్యంలో గురువారం పిఆర్టియు టియస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి దోమ అమర్నాథ్ దాదాపూర్ ఉన్నత పాఠశాలలో జి హెచ్ యం గా పదోన్నతి పొందడంతో ఈ సందర్భంగా వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాల్ రాజ్, విరానందం, రవీ, పిఆర్టియు టియస్ పూడూర్ మండల ప్రధాన కార్యదర్శి అంజిలయ్య, పరిగి మండల శాఖ ప్రధానకార్యదర్శి మంచనపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొని అమర్నాథ్ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి :ఉద్యోగ భద్రత కల్పించాలి సిఐటియు డిమాండ్

యాలాల్ జూన్ 12 ప్రజా జ్యోతి

యాలాల మండల కేంద్రంలో సిఐటియు తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యం లో ఇచ్చి 7 నెలల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల 7 నెలలు పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని ఈరోజు యాలాల మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశంకు విచ్చేసిన %మీరూ, వూ% లను గ్రామ పంచాయతీ కార్మికులు, %జ×ఖ% నాయకులు కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు %జ×ఖ% నాయకులు కే. శ్రీనివాస్, యు.బుగ్గప్ప లు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొస్తే కార్మికుల వేతనాలు పెంచుతామని కార్మికుల ఉద్యోగ భద్రత కల్పిస్తామని అనేక హామీలు ఇచ్చి ఇంతవరకు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుంది అన్నారు. యాలాల మండల కేంద్రంలో అనేక గ్రామాలలో గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ జీతాలు కనీస వేతనం 26000 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు 7 నెల నుండి పెండింగ్ జీతలు పెట్టుకొని వారితోనే వెట్టిచాకిరి చేయించుకుంటూ కనీస వేతనం 26000 ఉద్యోగ భద్రత గుర్తింపు కార్డులు ప్రమాద బీమా సౌకర్యం అమలు చేయకుండా వేధింపులకు పాల్పడుతున్న పంచాయతీ సెక్రెటరీ స్పెషల్ ఆఫీసర్లపై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 51 అడ్డుపెట్టుకొని గ్రామపంచాయతీ కార్మికులపై వేధింపులకు గురి చేస్తున్న ప్రతి సెక్రటరీ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే, ఎంపీ మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ




కార్మికుల పెండింగ్ జీతాలపై పై అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని, మిగిలిన సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తామని హామీ ఇవ్వడం జరిగింది. గ్రామపంచాయతీ కార్మికులు షబ్బీర్, ఆరిఫ్ రాములు, యాదప్ప, చంద్రప్ప, లచ్చప్ప, మొగులప్ప, శ్యామమ్మ, సరస్వతి, అంతమ్మ, పాల్గొన్నారు

## పిల్లలలో స్ఫూర్తికి మీ విజయాలు దోహదపడాలి

ప్రతిభ ప్రదర్శనకు ఇదొక వేదిక

– పారాస్పోర్ట్స్ ప్రతిభ గుర్తింపు, శిక్షణా శిబిరం ప్రారంభించిన పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి

– జవహర్ నవోదయ విద్యాలయాల నుంచి 400 మంది పిల్లలు హాజరు

శేరిలింగంపల్లి,జూన్13 (ప్రజాజ్యోతి): పిల్లలలో స్ఫూర్తికి మీ విజయాలు దోహదపడాలని పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి తెలిపారు. శారీరకంగా వికలాంగులైన పిల్లల







ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా ఆదిత్య మెహతా ఫౌండేషన్, జవహర్ నవోదయ విద్యాలయ సమితి ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని జేఎన్వీ రంగారెడ్డి క్యాంపస్లో నిర్వహిస్తున్న అతిపెద్ద పారా స్పోర్ట్స్ ప్రతిభ గుర్తింపు, శిక్షణా శిబిరాన్ని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారా స్పోర్ట్స్ గురించి పెద్దగా అవగాహన లేదన్నారు. మీలో ప్రతి ఒక్కరిలో చాలా ప్రతిభ దాగి ఉందన్నారు. మీకు కావలసిందల్లా ఒక వేదిక అన్నారు. ఆ వేదిక ఇదన్నారు. ఈ శిబిరాన్ని మీలో ఉన్న ప్రతిభకు సాన పెట్టడానికి ప్రయత్నం చేయాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ ఈవెంట్లలో పాల్గొనడానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. జవహర్ నవోదయ విద్యాలయాలు, ఆదిత్య మెహతా ఫౌండేషన్ మధ్య అనుబంధం పారా-స్పోర్ట్స్ రంగంలో ఎనలేనిదన్నారు. దీనిని ప్రోత్సహించాలన్నారు. తద్వారా దేశవ్యాప్తంగా ఉన్న పిల్లలకు అవకాశాలను అందిస్తుందన్నారు. మీ విజయ గాథలను చూడటం, తెలుసుకోవడం వల్ల ఎంతో మంది పిల్లలు స్ఫూర్తిని పొందాలన్నారు. ఈ సందర్భంగా సినీ నటి రెజీనా కసాండ్రా మాట్లాడుతూ పతకాలు సాధించి దేశం గర్వపడేలా చేయాలన్నారు. సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు. ఆ సంకల్పంతోనే ఆదిత్యా మెహతా ఫౌండేషన్ స్థాపించారన్నారు. ఇది పారా-స్పోర్ట్స్, పారా-అథ్లెట్లను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉందన్నారు.

బాలికలు సాధించిన విజయాల పట్ల ఎంతో సంతోషంగా ఉన్నానన్నారు. ఇటీవల పోటీలలో అద్భుతమైన విజయం కృషికి నిదర్శనమన్నారు. ఈ యువ క్రీడాకారులు అడ్డంకులను అధిగమించి.. పారా-స్పోర్ట్స్ రంగంలో కొత్త బెంచ్మార్క్ను నెలకొల్పడం గర్వంగా ఉందన్నారు. ఫౌండేషన్ అనేకమంది జీవితాలపై గణనీయమైన ప్రభావం చూపిందన్నారు. ఏడు వేల మందికి పైగా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు, పెద్దలకు పారా-స్పోర్ట్స్లో స్క్రీనింగ్, కౌన్సెలింగ్, శిక్షణ ఇచ్చామన్నారు. ఇది అంత సులభం కాదన్నారు. మాకు మరింత మద్దతు అవసరమన్నారు. ఏఎంఎఫ్ అథ్లెట్లలో జ్యోతి, అర్షద్ రికార్డులను బద్దలు కొట్టారని, పారిస్లో జరిగే పారా-ఒలింపిక్స్కు ఎంపికైన మొదటి భారతీయులు వీరేనని తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుంటాం....

కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్....

కూకట్ పల్లి, జూన్ 13 (ప్రజా జ్యోతి) :

ప్రజా సమస్యల పరిష్కారంలో అటు ప్రభుత్వానికి ఎటు ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజలకు ఎప్పుడు కష్టం వచ్చినా వారికి నిరంతరం అందుబాటులో ఉంటామని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ నాయకులు, అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆయన కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ ని బుధవారం ఆమె కార్యాలయంలో కలిశారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో నాలాలు, డ్రైన్లు పొంగిపొర్లుతున్నాయని వాటికి సైడ్ వాల్స్, దానిపైన స్లాబ్ వేయడం, నాలాల్లో పూడిక తీయడం వంటి పనులపై రమేష్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆమె సానుకూలంగా స్పందించినట్లు రమేష్ తెలిపారు. సమస్యల పరిష్కారంలో స్థానిక సంక్షేమ సంఘాలు కూడా ప్రభుత్వ అధికారులకు సహకరించాలని జనరల్ కమిషనర్ స్థానిక నాయకులకు సూచించారు. వీటితోపాటు నియోజవర్గం లో కూరగాయల మార్కెట్ల ఏర్పాటు, చెత్త తరలింపు, పారిశుధ్య నిర్వహణ వంటి సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చిన రమేష్ అధిక నిధులు అవసరమైన పక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి తాము సమకూర్చగలమని



పేర్కొన్నారు. వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ, బి బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను కాపాడండి....

నకిలీ ఎన్ఓసీలను సృష్టించి కబ్జాలకు పాల్పడుతున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి...


ప్రభుత్వ భూమిని సర్వే చేసిసరిహద్దులు ఏర్పాటు చేయాలి...

నిరుపేద రైతులకు పట్టా పాస్ బుక్కులు కల్పించాలి...

దుండిగల్ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన రైతులు...

కుత్బుల్లాపూర్, జూన్ 13 (ప్రజా జ్యోతి) :

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ గ్రామంలోని సర్వే నెంబర్ 166, 410, 345, 449



లో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నా అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తని చందంగా వ్యవహరిస్తున్నారని స్థానికసీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు, ప్రజలతో కలిసి దుండిగల్ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇప్పటికే బౌరంపేట రైతులు అన్యాక్రాంతమవుతున్న భూములపై ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. అన్యాక్రాంతానికి పాల్పడే వ్యక్తులపై సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా బౌరంపేట గ్రామంలో లోని 166 సర్వే నెంబర్ లో 449.11 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉన్నదని, ఈ ప్రభుత్వ భూమిని గ్రామంలోని పేద రైతులకు పట్టా పాస్ బుక్ లు కూడా జారీచేశారు. అయినప్పటికీ కొంతమంది ఎక్స్ సర్వీస్ మెన్ మరియు రాజకీయ నాయకుల పేరిట నకిలీ ఎన్ఓసీను సృష్టించి ఆయా భూమిని కబ్జాలు చేస్తున్నారని, కావున ఇప్పటికైనా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వ భూమిని సర్వే చేసి, సరిహద్దులు గుర్తించి ప్రహరీ ఏర్పాటు చేసి భూములను అధికారులే బాధ్యత తీసుకొని నిరుపేద రైతులను గుర్తించి పట్టా పాసుబుక్కులు ఇవ్వాలని స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు, రైతులు తహసిల్దార్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యాదిరెడ్డి, విజయ్ గౌడ్, వెంకట్ రెడ్డి, మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు ఆవు మృతి

కేశంపేట జూన్ 13 ప్రజా జ్యోతి

కేశంపేట మండల పరిధిలోని బొదనంపల్లి గ్రామ శివారులో గురువారం సాయంత్రం అకాల వర్షం తో పాటు పిడుగు పడి బోదునాంపల్లి గ్రామానికి చెందిన ఎనం కృష్ణారెడ్డి చెందిన పాడి పశుమృతి చెందింది వ్యవసాయ పొలంలో పశువులను మేపుతుండగా ఒకసారిగా పిడిపడడంతో పక్కనే ఉన్న రైతు కృష్ణారెడ్డికి తృటిలో ప్రమాదం తప్పింది ఆ రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు



## యూపీఎస్సీ నిర్వహించే ఇంటర్వ్యూల శిక్షణకై దరఖాస్తుల ఆహ్వానం

– జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఎన్. మల్లేశం

వికారాబాద్ ప్రతినిధి, జూన్ 13(ప్రజా జ్యోతి): యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షల ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూల శిక్షణకై దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి యన్. మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. 2025 కొరకు యస్.టి, యస్.సి, బి.సి అభ్యర్థులకు హైదరాబాద్ లోని రాజేంద్రనగర్ లో గల గిరిజన ఐఎఎస్ స్టడీ సర్కిల్ లో రెసిడెన్సియల్ పద్దతిలో ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణకై దరఖాస్తు చేసుకోవాలన్నారు. తెలంగాణా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖచే యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్



సర్వీసెస్ పరీక్షలు %-% 2025 కొరకు తెలంగాణా రాష్ట్ర ఎస్.టి, యస్.సి, బి.సి అభ్యర్థులకు హైదరాబాద్ లోని రాజేంద్రనగర్ లో గల గిరిజన ఐఎఎస్ స్టడీ సర్కిల్ ద్వారా రెసిడెన్సియల్ పద్దతిలో ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ ఇచ్చేందుకు అర్హులైన తెలంగాణా రాష్ట్ర యస్.టి, యస్.సి, బి.సి అభ్యర్థుల నుండి ఆన్ లైన్ దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలిపారు. అభ్యర్థులను ఆబ్జెక్టివ్ టైపు, ఆప్టిట్యూడ్ పరీక్ష ద్వారా ఎంపిక చేయబడుతుందని, దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ. 3.00 లక్షలు మించరాదని ఆయన అన్నారు.

అభ్యర్థులు http://studycircle.cgg.gov.in లో లాగిన్ అయ్యి జూన్ 13 నుండి జూన్ 30 వరకు ఆన్ లైన్ ద్వారా మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఆన్ లైన్ అప్లికేషన్ సూచనలకు http://studycircle.cgg.gov.in లేదా http://twd.telangana.gov.in వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ 6281766534 నంబరును అన్ని పని దినాలలో ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 లోపు సంప్రదించాలని పేర్కొన్నారు.

## స్పెషల్ బీఎడ్ చేసిన ఎస్ జి టి ఉపాధ్యాయులు ధ్రువ పత్రాల పరిశీలనకు రావాలి

– జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి

వికారాబాద్ ప్రతినిధి, జూన్ 13(ప్రజా జ్యోతి): జిల్లాలో స్పెషల్ బిఎడ్ చేసిన ఎస్ జి టి ఉపాధ్యాయులు సంబంధిత ధ్రువపత్రాలతో నేడు శుక్రవారం ఉదయం 11 గంటలకు డిఈఓ కార్యాలయంలో హాజరుకావాలని జిల్లా విద్యాశాఖ అధికారిని రేణుకా దేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఒరిజినల్ సర్వీస్ రిజిస్టర్, ఒరిజినల్ సర్టిఫికెట్స్, ర్యాంకు కార్డుతో పాటు అపాయింట్మెంట్ ఆర్డర్ రెండు సెట్ల జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని సూచించారు. అదేవిధంగా సంబంధిత ఫార్మాట్ తీసుకుని రావాలని ప్రకటనలో పేర్కొన్నారు.



## జర్నలిస్ట్ పిల్లలకు ప్రయివేట్ పాఠశాలల్లో ఫీజుల్లో రాయితీ ఇవ్వాలి

జిల్లా విద్యాధికారిణికి వినతిపత్రం అందజేసిన టియుడబ్ల్యూజె-ఐజెయు నాయకులు

వికారాబాద్ ప్రతినిధి,జూన్ 13(ప్రజా జ్యోతి):

వికారాబాద్ జిల్లాలో పని చేసే జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులలో రాయితీ ఇవ్వాలని కోరుతూ జిల్లా విద్యా శాఖ అధికారిణి



రేణుకా దేవిని టియుడబ్ల్యూజె-ఐజెయు వికారాబాద్ జిల్లా నాయకులు గురువారం కోరారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె-ఐజెయు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీధర్, జిల్లా కోశాధికారి కుమ్మరి రాఘవేందర్, జిల్లా నాయకులు చంద్ర శేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఇఒ రేణుకా దేవి మాట్లాడుతూ, వీలైనంత త్వరగా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి దృష్టి కి తీసుకువెళ్లి సర్క్యులర్ జారీ చేస్తామన్నారు.

## దివ్యాంగులు బస్ పాసులను సద్వినియోగం చేసుకోవాలి

– ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్

ఇబ్రహీంపట్నం, జూన్ 13 (ప్రజాజ్యోతి):

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో దివ్యాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ బుర్ర రేఖా మహేందర్ గౌడ్ అన్నారు.



అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలోని అబ్దుల్లాపూర్మెట్ గ్రామపంచాయతీ కార్యాలయంలో హైదరాబాద్ -2 డిపో ద్వారా జారీ అయిన వందమంది దివ్యాంగులకు ఉచిత బస్ పాసులను ఎంపీపీ, జడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్ ఉచిత బస్ పాసులు పొందిన లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ దివ్యాంగులు బస్సు పాసులను సద్వినియోగం చేసుకోవాలని వందమంది దివ్యాంగులకు బస్ పాసులు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ గౌస్ పాషా, ఎంపీడీవో శ్రీవాణి, కార్యదర్శి ప్రసాద్, డిపో అధికారి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు

(తలకొండపల్లి జూన్13/ప్రజా జ్యోతి)

తలకొండపల్లి మండల పరిధి వెల్జాల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా గెలుపొంది ఈరోజు శాసనమండలిలో ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన కల్వకుర్తి నియోజకవర్గం బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్లి వారితో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య

- అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు
- పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



సుల్తానాబాద్ జూన్ 13 (ప్రజా జ్యోతి) ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు గురువారం ఎలిగేడు మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల చదువుతున్న విద్యార్థులకు కిడ్స్ ఫర్ కిడ్స్ ఇండియా ఎన్జీవో వారి సహహారం తో అర్షనపల్లి యువి నేతృత్వంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను స్కూల్ బ్యాగులను అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ కార్పొరేట్ ప్రైవేటుకు దీటుగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని ప్రభుత్వ పాఠశాలలో అనుభవం అర్హత కలిగిన ఉపాధ్యాయులతో నాణ్యతమైన విద్యను విద్యార్థులకు అందిస్తారని ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు మధ్యాహ్న భోజనం ఉచిత దుస్తులు లను ప్రభుత్వం అందజేస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో యువి కుటుంబ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, సమా రాజేశ్వర్ రెడ్డి, అర్శంపల్లి వెంకటేశ్వర్ రావు, తనిపార్తి వెంకటేశ్వర్ రావు, గోవిందా రావు, బూర్ల సిందూజ, పర్శర్ములు, తాటికొండ రమేష్, నరహరి సుధాకర్ రెడ్డి, గొదల శ్రీనివాస్ రెడ్డి, రంగు శ్రీనివాస్,కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారుల పరిపాలన

- సమయపాలన పాటించని పంచాయతీ కార్యదర్శి
- ఇష్టానుసారంగా విధుల నిర్వహణ






శంకరపట్నం, జూన్ 13 (ప్రజా జ్యోతి) మండల పరిధిలోని ఇబ్బందుల్లో కాచాపూర్ గ్రామ ప్రజలు... ఉన్నతాధికారులు స్పందించాలి.ప్రత్యేక అధికారుల పరిపాలనను ఉత్తర్వులను ఆదేశాలను పట్టించుకోకుండా గ్రామపంచాయతీ కార్యదర్శి తమ ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తుందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడారు. కాచాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి గంగా జమున రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను పట్టించుకోకుండా గ్రామంలో మిషన్ భగీరథ సర్వే నిర్వహించడం లేదని బుధవారం 11 గంటలైనా గ్రామపంచాయతీ కార్యదర్శి విధులకు హాజరు కాలేదని గ్రామస్తులు తెలిపారు. తమ ఇష్టానుసారంగా విధులకు హాజరవుతూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమయపాలన పాటించని పంచాయతీ కార్యదర్శి పై శాఖ పరంగా చర్యలు తీసుకొని గ్రామ ప్రజలకు తగినయం చేయాలని కాచాపూర్ గ్రామ ప్రజలు కోరుచున్నారు.

## ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో పట్టుబడ్డ 60 మంది మైనర్లు

- పట్టుబడ్డ మైనర్ల నుండి వాహనాలను స్వాధీన పరుచుకుని వారి తల్లిదండ్రులకు టౌన్ ఏసీపీ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహణ



ప్రజాజ్యోతి కరీంనగర్ క్రైమ్: కరీంనగర్ లో బుధవారంనాడు నిర్వహించిన వాహన తనిఖీల్లో దాదాపు 60 మంది మైనర్లు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతూ పట్టుబడ్డారని టౌన్ ఏసీపీ నరేందర్ తెలిపారు. పట్టుబడిన మైనర్లనుండి వాహనాలు స్వాధీన పరుచుకున్నామని గురువారం నాడు వారి తల్లిదండ్రులని పిలిపించి వారి సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించామని తెలిపారు. మైనర్లు ట్రాఫిక్ నియమాలపై సరైన అవగాహనా లేకుండా డ్రైవింగ్ చేయడం కలిగే అనర్థాలను వారికి వివరించామన్నారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారిగురించి ఉదహరించారు. పట్టుబడ్డ వాహనాలకు జరిమానాలు విధించి విడిచిపెడుతున్నామని , మరొక సారి పట్టుబడితే మైనర్లకు వాహనాలిచ్చే తల్లిదండ్రులపై కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ తో పాటు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఖరీముల్లా ఖాన్ , స్వామి , ఎస్సైలు ఇషాక్ , శనిగల శ్రీకాంత్ లతో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# 96 క్వింటాల అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

- రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠినమైన చర్యలు
- జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్



సుల్తానాబాద్ జూన్ 13 (ప్రజా జ్యోతి) గురువారం పౌర సరఫరాల శాఖ టాస్క్ ఫోర్స్ బృందం నిర్వహించిన ఆకస్మిక తనిఖీలలో 96 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యం నిల్వలు పట్టుకోవడం జరిగిందని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు. జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ సుల్తానాబాద్ మండలంలోని గట్టెపల్లి రేషన్ దుకాణాలను, ఐతరాజుపల్లి ఓపెన్ ఎరియా నందు ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, సుల్తానాబాద్ మండలం గట్టెపల్లి గ్రామంలోని రేషన్ షాపు తనిఖీచేసినప్పుడు 52.5 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఎక్కువగా రేషన్ షాప్ నిల్వలలో గుర్తించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి వద్ద ఓపెన్ ఏరియాలో 43.5 క్వింటాళ్ల రేషన్ బియ్యం గుర్తించామని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వుల ప్రకారం వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందనీ, ఎవరైనా రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోబడ తాయని డిసిఎస్ఓ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి సివిల్ సప్లై డిటి శంకర్ ఎఫ్ ఐ శ్రీనివాస్ ఆర్ ఐ శ్రీవాణి పాల్గొన్నారు.

## రుణమాఫీకి పీఎం కిసాన్ నిబంధనలు అమలు?



శంకరపట్నం, జూన్ 13 (ప్రజా జ్యోతి) తెలంగాణ రైతులకురుణమాఫీకి పీఎం కిసాన్ స్కీమ్ నిబంధనలను అమలు చేసే యోచనలో తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం ఉందంటూ. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారు, ప్రభుత్వ ఉద్యోగులు, %×% చెల్లించేవారు తదితరులకు కేంద్రం పీఎం కిసాన్ అమలు చేయడం లేదు. తెలంగాణ రైతులకు రుణమాఫీకి కూడా పీఎం కిసాన్ మార్గదర్శకాలు అనుసరిస్తే అర్హులైన వారికి, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికి ప్రయోజనం చేకూరుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం

## విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, దుస్తులు పంపిణీ



జమ్మికుంట, జూన్13( ప్రజా జ్యోతి): తెలంగాణా రాష్ట్రంలో పాఠశాలలు పున: ప్రారంభం అవడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కు ఉచిత దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమం లో భాగంగా గురువారం హుజురాబాద్ మండలంలోని తుమ్మనపల్లి గ్రామంలోని ఎంపీపీ ఎస్ ఇప్పలపల్లి పాఠశాల నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్,తుమ్మనపల్లి గ్రామ ఎంపీటీసి రాజేశ్వర్ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు, కాంగ్రెస్ నాయకులు మిడిదొడ్డి అమర్,రమేష్, మహిళా సంఘాల అధ్యక్షురాలు కాశీరెడ్డి జీవిత రెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు..

# చిన్నారి నోట అమ్మపాట..

- సోషల్ మీడియాలో ట్రెండింగ్

రామగిరి, జూన్ 13 (ప్రజాజ్యోతి) : మిట్టపల్లి సురేందర్ రాసిన 'అమ్మ పడే జోల పాట ' సోషల్ మీడియాలో మిలియన్ వ్యూస్ తో ట్రెండ్ అవుతున్న విషయం తెలిసిందే అయితే తాజాగా ఈ పాటను నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థిని జంగ ఆద్య అద్భుతంగా పాడి నేటిజనులను మెప్పించింది. కరీంనగర్ లోని పారమిత స్కూల్ కు చెందిన అద్య పాట పాడగా క్లాస్ టీచర్ సంబంధిత వీడియోను నెట్టింట పోస్ట్ చేశారు. పాటను ఆన్లైన్ లో వీక్షించిన పాట రచయిత మిట్టపల్లి సురేందర్ పాపకి ఫోన్ చేసి అభినందించడం జరిగింది.విద్యార్థులు సెలవులను వృధా చేయకుండా సద్వినియోగం చేసుకొని ఏదో ఒక దాంట్లో నైపుణ్యం సాధించాలని కోరుతూ, ఆద్యను నేటిజన్స్ అభినందించారు.



## ధరణి సమస్యలపై ఆర్డీఓ పరిశీలన



రామగిరి, జూన్ 13 (ప్రజాజ్యోతి) : ధరణి సమస్యల పరిష్కారానికి పది రోజుల గడువును విధించిన సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం మంథని ఆర్డీవో హనుమాన్ నాయక్ రామగిరి మండల తాసిల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. మండలానికి సంబంధించి ధరణి ఫోర్టర్ లో నమోదు అయిన సమస్యల వివరాలను తాసిల్దార్ రామచంద్రరావుతో కలిసి పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సరిత గతిన ధరణి పోర్టల్ లో నమోదైన సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. సీనియర్ సహాయకులు పోనగంటి సంపత్, ఆర్.ఐలు పొట్ట రాజబాబు ,ఆర్.నిహారిక, జూనియర్ సహాయకులు ఏ.రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో ద్విచక్ర వాహనాల వేలం పాట

జమ్మికుంట, జూన్ 13 ( ప్రజా జ్యోతి ) : జమ్మికుంట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో ఈనెల 15 న రెండు ద్విచక్ర వాహనాలకు వేలంపాట నిర్వహించనున్నట్లు జమ్మికుంట ఎక్సైజ్ సిఐ మాధవి లత ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ కరీంనగర్ ఆదేశాల మేరకు జమ్మికుంట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సర్కిల్ పరిధిలో పట్టుకున్నటువంటి రెండు ద్విచక్ర వాహనాలు అయిన స్ప్లెండర్ ప్లస్, టీవీఎస్ ఎక్సెల్ వాహనాలను వేలంపాటలో వేస్తున్నామని సిఐ తెలిపారు... వేలంపాటలో పాల్గొన దలచిన వారు ఈనెల 15 న జమ్మికుంట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో జరిగే వేలం పాటకు ఉదయం 10:30 గంటలకు హాజరుకావాలని ఆమె తెలిపారు. వాహనాలను తీసుకోవాలని అనుకునేవారు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు...



# ప్రభుత్వ పాఠశాలల్లోనే అత్యుత్తమ విద్యా బోధన

- అమ్మ ఆదర్శ పాఠశాల పనులతో కొత్త రూపు
- విద్యార్థులు సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి
- మంచి మార్కులు సాధించాలి - అభివృద్ధి పనులను 100% పూర్తి చేయండి
- నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వండి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనుల పరిశీలన
- విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ




ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ విద్యా బోధనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో ప్రభుత్వ పాఠశాలలకు కొత్త రూపు తీసుకువచ్చిందని తెలిపారు. గురువారం కరీంనగర్ లోని హౌసింగ్ బోర్డు కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. తాగునీటి సదుపాయం, టాయిలెట్స్ నిర్మాణంతో పాటు వివిధ అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. అదేవిధంగా తరగతి గదుల్లో చేపట్టిన విద్యుత్ సరఫరాకు సంబంధించిన పనులను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థులకు స్కూలు యూనిఫామ్స్ పంపిణీ చేశారు. విద్యార్థులతోనూ మాట్లాడారు. విద్యా బోధన ఎలా ఉంది.. మధ్యాహ్న భోజనం బాగుంటుందా.. అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. చక్కగా పాఠాలు విని మంచి మార్కులు సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కడైనా పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పనులు నాణ్యవంతంగా చేపట్టాలని, అదేవిధంగా 100% పూర్తి చేయాలని సూచించారు. పనులు నాణ్యతగా చేపడితే విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు. పనులు పూర్తయిన చోట వెంటనే ఎంబీ రికార్డులు చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పెండింగ్లో పెట్టవద్దని పేర్కొన్నారు. జూలైలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బూట్లు అందించే ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. విద్యాశాఖ అధికారులు ఈ అంశంపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. దీంతో మంచి ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన సాగాలని, ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని సూచించారు. అనంతరం విద్యార్థుల హాజరు.. ఉపాధ్యాయుల వివరాలు.. అభివృద్ధి పనులకు సంబంధించిన ఎస్టిమేషన్ హెచ్ఎంను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రావు, ఎంఈఓ మధుసూదనా చారి తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం రవాణాకు సూత్రధారులు రేషన్ డీలర్ లేనా?.

- డీలర్ల వద్దే యదేచ్చగా పిడిఎస్ బియ్యం అక్రమ కొనుగోలు
- ఇష్టారాజ్యంగా పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా






సుల్తానాబాద్, 13( సుల్తానాబాద్): పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాకు డీలర్లే ప్రముఖ పాత్ర వహిస్తూ ప్రోత్సహిస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు. యదేచ్చగా డీలర్ల వద్దే అక్రమ పిడిఎస్ బియ్యం వ్యాపారులు పిడిఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి తీసుకు వెళ్తున్న, సంబంధిత అధికారులు కనీసం స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఇలా పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ బియ్యం మాఫియా లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీనికి సంబంధిత అధికారుల అండదండలతోనే ఈ తథాగమంతా నడుస్తున్నట్లు తెలుస్తోంది. పేద ప్రజలకు అందాల్సిన పిడిఎస్ బియ్యం డీలర్ల వద్దనుండే అక్రమ రేషన్ బియ్యం వ్యాపారులకు కుమ్మకై ఎంతో కొంత అప్పజెప్పి వారికి అప్పజెప్పడం చూస్తుంటే, అధికారులు ఏం చేస్తున్నారో తెలియని అయోమయంలో ఉన్నారు. వాస్తవంగా ప్రజా పంపిణీ వ్యవస్థలో లబ్ధిదారుడు డీలర్ల వద్దనుండే తనకు రావలసిన బియ్యాన్ని తీసుకొని పోవాల్సి ఉన్న, డీలర్లు అక్రమ పిడిఎస్ బియ్యం వ్యాపారులతో కుమ్మకు కావడంతో ఈ తతంగం అంతా జరుగుతోందని అర్థం అవుతుంది. డీలర్లు అక్రమ పిడిఎస్ బియ్యం వ్యాపారులతో కుమ్మక్కు కావడంతో అసలు రేషన్ దార్లకు బియ్యం లేకపోవడంతో వచ్చేనెల ఇస్తామంటూ చెప్పడం గమనార్హం. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ఈ తథాంగం జరుగుతుంది. మండలంలోని అన్ని రేషన్ డీలర్లే అక్రమ రేషన్ బియ్యం వ్యాపారులతో కుమ్మకు కావడమే ఇందుకుప్రధాన కారణం. ఇప్పటికైనా సంబంధిత జిల్లా పర్యవేక్షణ అధికారులు పిడిఎస్ బియ్యం పక్కదారి పట్టకుండా తగు చర్యలు చేపట్టాలని పలువురు ప్రజలు జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

## నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలకు నిరసనగా ధర్నా రాస్తారోకో



జమ్మికుంట జూన్ 13( ప్రజా జ్యోతి): నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలను సవరించాలని గురువారం ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో జమ్మికుంట బస్టాండ్ వద్ద ధర్నా రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు వాసాల సుధీర్, ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వేజ్ మహమ్మద్ ఆధ్వర్యంలో జమ్మికుంట ఆర్ఓబి బ్రిడ్జి వద్ద రాస్తారోకో ధర్నా నిర్వహించారు. పోలీసులు జోక్యం చేసుకొని ధర్నా రాస్తారోకో ను విరమింప చేశారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ కార్యనిర్వాహక అధ్యక్షులు సజ్జద్ మహమ్మద్ మాట్లాడుతూ 2016లో నీట్ అనే పరీక్షను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందని ఇది ఎంబీబీఎస్ చదవడం కోరకై ఎంట్రెన్స్ పరీక్షగా నీట్ ను నిర్వహించారు. అందులో ఎన్ టి ఏ అనే సంస్థ నేడు ఈ పరీక్షల ఫలితాల విడుదలలో అవకతవకలు చేస్తూ ఈనెల 14వ తేదీన విడుదల కావలసిన పరీక్ష ఫలితాలను 10 రోజుల ముందుగానే విడుదల చేయడానికి ఇది ముమ్మాటికి పెద్ద స్కామ్ అని తేట తెల్లమైందని దీనిపై దేశవ్యాప్తంగా ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ శ్రేణులంతా కలిసి భారీ స్థాయిలో పోరాటాలు చేస్తున్న ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల జీవితాలను ఎంబిబిఎస్ సీటును వారు బ్యాంకులలో లోన్లు తీసుకొని వారి బంగారాన్ని సైతం కుదపెట్టి వాళ్ళ పిల్లల భవిష్యత్తును బంగారమయం చేయాలనే ఉద్దేశంతో వారు రెండు సంవత్సరాలు అప్పులు చేసి నీట్ కోచింగ్ లకు పంపిన కూడా నేడు ఈ ప్రభుత్వం వారిపై కనీస కనికరం లేకుండా చేస్తుందని నీట్ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేశారు...ఈ కార్యక్రమంలో చాంద్ పాషా , ఫయాజ్ , అనిల్, సురేష్ వేణు , శశి, సాయి తదితరులు పాల్గొన్నారు..

# అక్రమ వెంచర్లతో ప్రభుత్వ ఆదాయానికి గండి

రామగిరి, జూన్ 13 (ప్రజాజ్యోతి) అక్రమ వెంచర్లు ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున ప్రభుత్వ ఆదాయానికి గండి పెడుతున్నారని ఇజ్జగిరి వెంకటేష్ జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బుదవారం రామగిరి ఎంపీఓ సమ్మి రెడ్డికి జిల్లా ఉన్నతాధికారులకు చేసిన పిర్యాదు పత్రాన్ని మండల పరిషత్ కార్యాలయంలో అందజేశారు. మండలంలోని రత్నాపూర్ గ్రామ శివారులోని సర్వే నం: 165/%ఊ/1,165/ఊ/2,165/ఊ%/3 లో అక్రమంగా రియాల్ ఎస్టేట్ వెంచర్ వేసి అనధికారంగా గజనికి రూ.7500లతో ప్లాట్ల విక్రయాలు జరుపుచున్నారనీ, దీనికి మండలానికి చెందిన కొందరి అధికారులు వెంచర్ ఓనర్లకు వత్తాసు పలుకుతూ నిబందనలకు విరుద్ధంగా ప్రభుత్వానికి చెల్లించవలసిన వివిధ అనుమతుల రుసుములను పక్కదారి పట్టిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి పెడుతున్నారనీ పేర్కొన్నారు. ఈ అక్రమ వెందర్ లో ప్రభుత్వ అనుమతి లేకుండా, నాలా కన్వర్షన్ కాకుండానే వ్యవసాయ భూమిలో చేస్తున్న క్రయ విక్రయాలపై దృష్టి సారించి అధికారులపై, వెంచర్ యజమానులపై తగు చర్యలు తీసుకోని, అక్రమ వెంచర్ల వలస ప్రజలు ఎవరూ మోసపోకుండా న్యాయం చేయగలరని విన్నవించారు.



## అందుబాటులో అత్యాధునిక సంతానోత్పత్తి చికిత్స

- తిరుపతి, రాజమండ్ లో రెండు ఫెర్టీ 9 ఫెర్టిలిటీ సెంటర్లు
- లోగో విడుదల చేసిన ఫెర్టిలిటీ సెంటర్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి

సోమాజిగూడ ( ప్రజాజ్యోతి ) : ఆంధ్ర ప్రదేశ్ లోని తిరుపతి, రాజమండ్రి లో రెండు ఫెర్టీ 9 ఫెర్టిలిటీ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన లోగోను గురువారం సోమాజిగూడ




ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఫెర్టీ 9 ఫెర్టిలిటీ సెంటర్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తిరుపతి, రాజమండ్రిలో మా మద్దతును కోరుతున్న ప్రతి జంటకు వ్యక్తిగతీకరించిన, సమర్థవంతమైన చికిత్స ప్రణాళికలను అందించనున్నామని అన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సిఈఓ వినేష్ గాధియా మాట్లాడుతూ ఈ విస్తరణ మరిన్ని కుటుంబాలకు అత్యాధునిక సంతానోత్పత్తి చికిత్సలు, కారుణ్య సంరక్షణను అందించడం మా మెషిన్ లో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని అన్నారు. ఇప్పటి వరకు 12,000 విజయవంతమైన గర్భాలతో మా బృందం మా శ్రేష్ఠతను కొనసాగించడానికి మరింత మంది జంటలు వారి తల్లిదండ్రుల కలలను సాధించడంలో సహాయపడటానికి అంకితం చేయబడిందన్నారు.

## ‘ డాలర్ ‘ బ్రాండ్ అంబాసిడర్‌గా సూపర్ స్టార్ మహేష్ బాబు

- ఔటర్ వేర్, ఇన్నర్ వేర్ లో అత్యంత విశ్వసనీయ పేర్లలో ఒకటి
- 2027 నాటికి దక్షిణదిలో యాభై బ్రాండ్ అవుట్‌లెట్ లే లక్ష్యం
- 2024 - 25లో యాభై శాతం అమ్మకాలు కూడా..

బంజారాహిల్స్(ప్రజాజ్యోతి) : భారత్‌లో ఔటర్ వేర్, ఇన్నర్ వేర్ వ్యాపారంలో అత్యంత విశ్వసనీయ బ్రాండ్ ‘డాలర్’ దక్షిణాది మార్కెట్ కోసం




బ్రాండ్ అంబాసిడర్‌గా సూపర్ స్టార్ మహేష్ బాబును నియమించుకుందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ డాలర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌ను 1972లో భవానీ టెక్స్‌టైల్స్ పేరుతో దిన్ దయాల్ గుప్తా ప్రారంభించారు. భారత్‌లో ఈ బ్రాండె 15 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉంది. ఈ ఏడాది గ్రూప్ 11 నుంచి 12 శాతం వృద్ధిని లక్ష్యంగా చేసుకుంది. సౌత్ ఇండియా స్ట్రాటజీలో భాగంగా డాలర్ ఇండస్ట్రీస్ ప్రస్తుత సంవత్సరంతో పోలిస్తే దక్షిణాది మార్కెట్ నుంచి దాదాపు 50 శాతం అమ్మకాల వృద్ధిని లక్ష్యంగా చేసుకుందని అన్నారు. ఈ సందర్భంగా డాలర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వినోద్ కుమార్ గుప్తా మాట్లాడుతూ దక్షిణాది మార్కెట్ల నుంచి మా ఉత్పత్తులకు మంచి స్పందన వస్తుందన్నారు. డాలర్ ఎప్పుడు సరసమైన ధరలకే నాణ్యమైన ఉత్పత్తులను వినియోగదారులకు అందజేస్తుందని తెలిపారు.

## 300 కోట్లు ఫండింగ్ సమీకరించిన ఇండ్‌కల్ టెక్నాలజీస్ సిరీస్

జూబ్లీహిల్స్,( ప్రజాజ్యోతి ) : భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ స్టార్టప్‌లలో ఒకటైన ఇండ్‌కల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సుమారు 300 కోట్లు సేకరించిందని ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ రౌండ్‌కు మారిషస్ ఆధారిత ఏరీస్ ఆపర్చునిటీస్ ఫండ్ వెల్లడించని వాల్యుయేషన్‌లో నాయకత్వం వహించింది. బెంగళూరుకు చెందిన ఇండ్‌కల్ టెక్నాలజీస్ 2020లో ప్రారంభమైనప్పటి నుండి వినియోగదారు ఎలక్ట్రానిక్స్ మరియు ఉపకరణాల రంగంలో అపూర్వమైన వృద్ధిని సాధించింది మరియు ఈ సంవత్సరం మార్చిలో ఒక మైలురాయి సంవత్సరాన్ని కలిగి ఉంది, ఈ వృద్ధి సమయంలో 1000 కోట్ల స్థూల రాబడిని అందుకుందని అన్నారు. కొత్త అత్యాధునిక ఆర్ అండ్ డి సౌకర్యం ద్వారా ఎయిర్ కండీషనర్లు, టెలివిజన్లు, వాషింగ్ మెషీన్లు మరియు రిఫ్రిజిరేటర్లు వంటి ఉత్పత్తుల యొక్క అత్యుత్తమ ఉత్పత్తి అభివృద్ధి మౌలిక సదుపాయాలకు మద్దతు ఇవ్వడానికి వ్యూహాత్మక పెట్టుబడిదారుల ద్వారా సరికొత్త క్యాపిటల్ యొక్క ఇన్ఫ్యూషన్ చేయబడిందని అన్నారు. కొత్త మూలధనం కంపెనీ ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోను మెరుగుపరచడానికి, పంపిణీని విస్తరించడానికి మరియు విస్తృత సేవా నెట్‌వర్క్ ను ఏర్పాటు చేయడానికి కూడా ఉపయోగించబడుతుందని అన్నారు.

## పావెస్టోన్ టెక్నాలజీ లో పెట్టుబడికి కోల్‌రూట్ గ్రూప్ ఇండియా సుముఖత

హైదరాబాద్ ( ప్రజాజ్యోతి ) : 9.9 బిలియన్ల బెల్జియం ఆధారిత కోల్‌రూట్ గ్రూప్‌లో భాగమైన కొల్రుట్ గ్రూప్ ఇండియా 900 కోట్ల కార్పస్‌తో పావెస్టోన్ టెక్నాలజీ ఫండ్స్ కు 150 మిలియన్లను పెట్టుబడి పెట్టడానికి



సిద్ధంగా ఉందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది 2023లో పిఐ వెంచర్స్ తర్వాత వారి విసి ఇన్వెస్ట్‌మెంట్‌ల పోర్ట్‌ఫోలియోలో కోల్‌రూట్ గ్రూప్ ఇండియాకి రెండవ పెట్టుబడిని సూచిస్తుందన్నారు. కోల్‌రూట్ గ్రూప్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ హరి సుబ్రమణియన్ మరియు పార్ట్‌నర్ కోరిస్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఇండియా మాట్లాడుతూ భారతదేశం యొక్క బలమైన టెక్ పర్యావరణ వ్యవస్థ, అభివృద్ధి చెందుతున్న స్టార్ట్-అప్ సంస్కృతి మరియు నైపుణ్యం కలిగిన వర్క్‌ఫోర్స్ లోతైన సాంకేతిక పోకడలను నడపడానికి సిద్ధంగా ఉన్నాయి. డీప్‌టెక్‌లో ఈ పెట్టుబడులు, మా వ్యాపార పర్యావరణ వ్యవస్థపై సానుకూల ప్రభావాన్ని చూపే ఎప్పటికప్పుడు మారుతున్న సాంకేతిక ప్రకృతి దృశ్యంపై మేము పల్స్ కలిగి ఉంటామన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

- ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన శిక్షలు తప్పవు
- ట్రాఫిక్ ఎసిపి జి శంకర్ రాజు

ఖైరతాబాద్, ( ప్రజాజ్యోతి ) : రోడ్డు ప్రమాదాల నివారణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యతని, ఎల్లప్పుడూ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని బేగంపేట్ ట్రాఫిక్ ట్రేనింగ్ ఇన్స్టిట్యూట్ ఎసిపి జి శంకర్ రాజు అన్నారు. గురువారం ట్రాఫిక్ ఎసిపి జి శంకర్ రాజు ఆధ్వర్యంలో బంజారాహిల్స్ లోని హయత్ ప్యాలస్ హెూటల్ సిబ్బంధికి రోడ్డు ప్రమాదాలు, నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది హైదరాబాద్ లో రోడ్ ప్రమాద మృతుల్లో పాదచారులు 43 శాతం ఉన్నారని తెలిపారు. 2023 సంవత్సరంలో 2370 ప్రమాదాలు జరుగగా 280 మంది చనిపోయారని, అందులో 121 మంది పాదచారులు ఉన్నారు అని, కావున పాదచారులు రోడ్ దాటేటప్పుడు తప్పకుండా జీబ్రా లైన్ వద్ద మాత్రమే రోడ్ దాటాలని, ఫుట్ పాత్ లను ఉపయోగించుకోవాలి అన్నారు. సిటీలో ఇప్పుడు స్కై బ్రిడ్జిలు కూడా వున్నాయని, వాటిని కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చాలా మంది పాదచారులు వాటిని ఉపయోగించడం లేదు అన్నారు. అందరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని, వాహనం వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. సిగ్నల్ పడినప్పుడు ఆగే ఓపిక కూడా కొందరు వాహనదారులకు లేకుండా పోతుండటం బాధాకరం అన్నారు. త్వరగా వెళ్లాలనే ఆత్రమే ఇలాంటి రోడ్డు ప్రమాదాలకు కారణమని, కొంతమంది నగరవాసులు ట్రాఫిక్ నిబంధనలు యథేచ్ఛగా ఉల్లంఘిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారని తెలిపారు. కేవలం బైకులే కాకుండా ప్రైవేట్ బస్సులు, ఆటోలు, కార్లు కూడా రాంగ్ రూట్లో ప్రయాణిస్తున్నాయని, దీంతో నగరంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ జామ్ అవుతుందని, కొన్నిసార్లు ప్రమాదాలు జరిగి తీవ్రంగా గాయపడటం, మరణించిన సంఘటనలు




కూడా గతంలో సంభవించాయి అని గుర్తుచేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్నారని, ఇది చట్టరీత్యా నేరం అని హెచ్చరించారు. సిబ్బందికి కలిగిన సందేహాలను కూడా ఆయన వివరించారు. ఈ కార్యక్రమములో బంజారా హిల్స్ ట్రాఫిక్ సిఐ ఓం సాయి ప్రకాష్ గౌడ్ , పిసిలు అయాన్, కృష్ణ, హెూటల్ మేనేజర్ రాములతో పాటు సుమారు 120 మంది హయత్ ప్లేస్ హెూటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిగ్ 'సి' లో శాంసంగ్ గెలాక్సీ AI సూపర్ సేల్

హైదరాబాద్(ప్రజాజ్యోతి)

మొబైల్ ఫోన్ల రంగంలో దిగ్గజ సంస్థ శాంసంగ్ కు చెందిన గెలాక్సీ AI సిరీస్ మొబైల్స్ సూపర్ సేల్ తమ సంస్థ షోరూమ్ లలో జూన్ 14 తేదీ నుంచి ప్రారంభమవుతుందని తెలుగు రాష్ట్రాలలో నెంబర్ వన్ మొబైల్ రిటైల్ విక్రయ సంస్థ బిగ్ 'సి' ఫౌండర్ సీఎం డి శ్రీ బాలు చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలోనే




కాకుండా అంతర్జాతీయంగా కూడా అత్యంత పేరు ప్రఖ్యాతులు పొందిన మొబైల్ తయారీ కంపెనీ సాంసంగ్ అత్యాధునిక గెలాక్సీ AI సిరీస్ మొబైల్ ఫోన్ల సూపర్ సేల్ తెలుగు రాష్ట్రాలలోని తమ షోరూమ్లన్నింట్లోనూ ఈనెల 14వ తేదీ నుంచి విక్రయించనున్నట్లు తెలిపారు. అత్యంత అధునాతనమైన ఫీచర్లతో కూడిన ఈ AI సిరీస్ మొబైల్స్ ప్రారంభపు ధర రూ.39,999 గా ఉందని ఆయన తెలిపారు. అత్యంత అధునాతనమైన ఈ శాంసంగ్ గెలాక్సీ AI సిరీస్ స్మార్ట్ ఫోన్లు అద్భుతమైన సాంకేతికతకు ప్రతిరూపాలని ఆయన పేర్కొన్నారు. చూడచక్కని ఆకర్షణీయమైన రంగులతో, డిజైన్లతో రూపొందించబడిన ఈ గెలాక్సీ AI సిరీస్ స్మార్ట్ ఫోన్లు కస్టమర్లకు అద్భుతమైన సాంకేతికతనే కాక చక్కని అనుభూతులను కూడా అందిస్తాయని ఆయన పేర్కొన్నారు.

**AI సిరీస్ యొక్క ప్రత్యేక ఫీచర్లు:**

సర్కిల్ టు సెర్చ్, లైవ్ ట్రాన్స్లేట్ చాట్ అసిస్ట్, నోట్ అసిస్ట్. 50MP అడాప్టివ్ పిక్సెల్ టెక్నాలజీ తో కూడిన కెమెరా, నైటోగ్రఫీ, AI ఎడిట్ కెమెరా, గేమింగ్, స్నాప్ డ్రాగన్ 8 జెన్ 3. బిగ్గర్ వేపర్ ఛాంబర్, 2600 నెట్స్ అడాప్టివ్ డిస్ప్లే వంటి అత్యంత అధునాతన ఫీచర్లు ఎన్నో ఈ గెలాక్సీ AI సిరీస్ ఫోన్లు కలిగి ఉన్నాయని ఆయన వివరించారు.

ఈ మొబైల్స్ కొనుగోళ్ల కొరకు తమ షోరూమ్స్ అన్నిట్లోనూ జీరో డౌన్ పేమెంట్, 24 నెలల నో కాస్ట్ EMI వంటి సదుపాయాలు లభిస్తాయని ఆయన తెలిపారు. అంతేకాక ఈ మొబైల్స్ కొనుగోలుపై రూ. 16000 వరకు ఇన్ స్టంట్ క్యాష్ బ్యాక్, రూ 18,000 వరకు ఎక్స్ఛేంజ్ బోనస్ వంటి ఆకర్షణీయమైన ఆఫర్లు లభిస్తాయని ఆయన వివరించారు. తెలుగు రాష్ట్రాలలోని ప్రజానీకం అంతా ఈ శాంసంగ్ గెలాక్సీ AI సిరీస్ ఫోన్లను కొనుగోలు చేసి ఈ అత్యాధునిక సాంకేతికతను, అద్భుతమైన ఆనందానుభూతులను సొంతం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# ఆగస్టు 15 నాటికి ఎన్మార్కు.. లింకు కెనాల్ పూర్తి

మొదటిపేజీ తరువాయి..

మంత్రులకు సాగునీటి పారుదల శాఖ అధికారులు వివరించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పంప్ హౌజ్ -1 వద్దకు చేరుకుని పంప్ హౌస్ పనులను పరిశీలించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పంప్ హౌజ్ - 1 కంట్రోల్ రూమ్ లో పవర్ సప్లై ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మంత్రులతో కలిసి ప్రారంభించారు. అనంతరం సీతారామసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ వి.కే. రామారం గ్రామం వద్ద ఉన్న పంప్ హౌజ్- 2 పనులను మంత్రుల బృందం పరిశీలించింది. అక్కడి నుండి అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం పూసగూడెం గ్రామంలోని సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్



ప్రాజెక్టు పంప్ హౌజ్ -3 ని సందర్శించి పనులను పరిశీలించారు. కెనాల్ వెంట 63 కిలోమీటర్లు ప్రయాణం చేసిన మంత్రుల బృందం 6 గంటల పాటు సీతారామ ప్రాజెక్టు పనుల పరిశీలించింది. పనుల పరిశీలన అనంతరం ఉపముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇప్పటివరకు జరిగిన ప్రాజెక్టు పనులు, కొనసాగుతున్న కెనాల్స్ పనులు, భూ సేకరణ, ప్రాజెక్టు పూర్తి కావడానికి కావలసిన నిధులు, ఎదురవుతున్న సమస్యలను ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు మంత్రులకు వివరించారు.

సమీక్ష లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నాటికి ఎన్మార్కు లింకు కెనాల్ ను పూర్తి చేసి లక్షా ఇరవై వేల ఎకరాలకు గోదావరి నీళ్లను అందిస్తుందని తెలిపారు. కేవలం రూ. 2654 కోట్లతో పూర్తయ్యే రాజీవ్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులను సీతారామ ప్రాజెక్టుగా రీ డిజైన్ చేసి 20 వేల కోట్ల రూపాయలకు గత ప్రభుత్వంలో పెంచారన్నారు. దశాబ్ద పాలనలో సీతారామ ప్రాజెక్టుపై ఎనిమిది వేల కోట్ల రూపాయలను ఖర్చు పెట్టిన గత ప్రభుత్వం ఒక్క ఎకరానికి కూడా సాగునీరు ఇవ్వలేదన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్షలు చేశామన్నారు. సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయడానికి సమీక్షంచమన్నారు. సీతారామ ప్రాజెక్టు కు ఎన్ఎస్పిఎల్ కెనాల్ కు లింకు చేయడానికి 9 కిలోమీటర్లు ఉన్న ఎన్మార్ లింక్ కెనాల్ ను పూర్తి చేయడానికి 72 కోట్లు రూపాయలు మంజూరి చేశామన్నారు. ఎన్నికల కోడ్ ముందు ఈ పనులను సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వైరాకు వచ్చి శంకుస్థాపన చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా పంప్స్ ట్రయల్ రన్ చేయడానికి కావలసిన పవర్ సప్లై కోసం నిధులు ఇచ్చామన్నారు. పంప్స్ ట్రయల్ రన్ ప్రాసెసింగ్ కొనసాగుతుందని చెప్పారు. ఎన్మార్ లింకు కెనాల్ ను రాజీవ్ కెనాల్ గా నామకరణం చేస్తున్నట్టు వెల్లడించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ పంప్ హౌజ్ 1, 2, 3 డిస్ట్రిబ్యూటరీ ప్యాకేజీ పనులు తొందరలోనే మొదలు పెడతామని వెల్లడించారు.

సమీక్ష లో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టుకు 90400 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి కేవలం 93000 ఎకరాల కొత్త ఆయకట్టు మాత్రమే సాగులోకి తీసుకువచ్చిందని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు 27 వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి గత ప్రభుత్వం ఒక ఎకరం కూడా కొత్త ఆయకట్టు తీసుకురాలేదన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు 9000 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఒక ఎకరం కొత్త ఆయకట్టుకు కూడా నీరు ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వం మొదలుపెట్టిన ఏ సాగునీటి ప్రాజెక్టులను 10 సంవత్సరాల పాలనలో పూర్తి చేయలేదని అన్నారు. తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలో ఎక్కువ మొత్తంలో సాగునీరు ఇవ్వడానికి ఇరిగేషన్ శాఖ ప్రణాళికను తయారు చేసుకొని ముందుకు పోతున్నదని వివరించారు. 2000 కోట్లతో పూర్తయి రాజీవ్ సాగర్ ను సరైన కారణం లేకుండా రీ డిజైన్ చేసి 20 వేల కోట్ల రూపాయలకు గత ప్రభుత్వం పెంచడం వెనుక ఆంతర్యం ఏంటో ప్రజలకు అర్థం చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం గోదావరి నది జలాలను ఉమ్మడి ఖమ్మం జిల్లాకు తీసుకొచ్చి సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. రీడిజన్ పేరిట తప్పుడు నిర్ణయం తీసుకొని రాష్ట్రానికి హార్దిక భారం మోపినప్పటికీ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు సీతారామ ప్రాజెక్టు పూర్తి కావడానికి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కేంద్ర పర్యావరణ శాఖలో ఉన్న స్ట్రీలను తొలగించి పనులు పూర్తి చేయడానికి కృషి చేస్తామన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్ మరమ్మత్తులను యుద్ధ ప్రాతిపదిక పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు రైతులకు మేలు జరిగే విధంగా భారీ మధ్య చిన్న తరహా సాగునీటి పెండింగ్ ప్రాజెక్టును ఖమ్మం జిల్లాలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, 1997- 98 లో దుమ్ముగూడెం ప్రాజెక్టు పేరున ప్రారంభమై, రాజశేఖర్ రెడ్డి హయాంలో ఇందిరా రాజీవ్ ప్రాజెక్టుగా మారి, ఇప్పుడు సీతారామ ప్రాజెక్టుగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో 400 కోట్లతో ప్రారంభించిన పనులను బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టు రీ డిజైన్ చేసి ఖర్చును 20 వేల కోట్లకు పెంచిందని, కానీ పనులు పూర్తి చేయలేదని అన్నారు. ఇప్పటివరకు ఒక ఎకరానికి కూడా నీరు అందజేయలేదన్నారు. నేటి వరకు 9,000 కోట్ల పని పూర్తయిందని, సాంకేతిక పరంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రాజెక్టును పూర్తి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గానికి కొత్త ఆయకట్టు పెరిగేలా కృషి చేస్తామన్నారు.

రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వం ఆలోచన లేకుండా ప్రాజెక్టుకు సంబంధించిన ముఖ్యమైన పనులు పూర్తి చేయకుండా నిధులు ఖర్చు చేయడంతో పరిస్థితి బూడిదలో పోసిన పన్నీరులా మారిందన్నారు. గోదావరి నీళ్లతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 1,20,000 ఎకరాల ఆయకట్టు, నాగార్జునసాగర్ కాల్వ కింద నీరు అందేలా ప్రయత్నిస్తామన్నారు. ఉమ్మడి జిల్లా రైతులకు న్యాయం చేసేందుకే నలుగురం మంత్రులం వచ్చామన్నారు. ప్రణాళిక బద్ధంగా పనిచేసి ఆగస్టు 15 కల్లా జిల్లాలోని రైతులకు సీతారామ ప్రాజెక్టు ద్వారా నీరు అందేలా చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ సిబ్బందిని మంత్రి ఆదేశించారు. కొత్తగూడెం,ఇల్లందు, పినపాక నియోజకవర్గాల రైతులకు ఆయకట్టు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు రామసహాయం రఘురాం రెడ్డి, బలరాం నాయక్, ఎమ్మెల్యే లు పాయం వెంకటేశ్వర్లు, రాందాస్ నాయక్, కూనంనేని సాంబశివరావు, తెల్లం వెంకట్ రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఇరిగేషన్ సిఇ శ్రీనివాస రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రమంజిల్ నూతన ప్రభుత్వ పాఠశాలకు స్థలం కేటాయింపు : కాంగ్రెస్ నాయకులు

సోమాజిగూడ (ప్రజాజ్యోతి) : ఎంతో మంది విద్యార్థులకు భవిష్యత్తును ఇచ్చిన సోమాజిగూడ డివిజన్ లోని ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాల నేడు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతుంది. విషయం తెలుసుకున్న స్థానిక ఖైరతాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే విజయారెడ్డి, ప్రొఫెసర్



కోదండరాం తో పాటు స్థానిక నిమ్స్ ఆసుపత్రి డైరెక్టర్ తదితరులు పాఠశాలను గురువారం సందర్శించారు. పాఠశాలకు రావడానికి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు, పాఠశాలకు రావడానికి రహదారుల సమస్య తదితర సమస్యలను గుర్తించారు. ఎర్రమంజిల్ లోని మహిళా డిగ్రీ కళాశాల నుండి పాఠశాలకు వంద ఫీట్ల రోడ్ అవసరం అని గుర్తించారు. అలాగే మోర్ సూపర్ మార్కెట్ ఎదురుగా నూతన ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి స్థలం కేటాయించడం జరిగిందని, అందుకు తగిన ఏర్పాట్లు జరుగుచున్నాయని, మూడు నెలలలో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ చీఫ్ గణపతి తదితరులు పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాలను తిరిగి తెప్పించడం దారుణం

మొదటిపేజీ తరువాయి..

వరకు తెలుగు పాఠ్యపుస్తకాల్లో కేసీఆర్ పేరు ఉండడంతో ఆ పుస్తకాలను తిరిగి తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలపై సబిత స్పందించారు. కేసీఆర్ ఫొటో, కేసీఆర్ గుర్తు తొలగించాలనే ఆలోచనను పక్కన పెట్టి పాలనపై దృష్టి పెట్టాలని రేవంత్‌కు సబిత సూచించారు. ఆరు నెలలైనా ఈ ప్రభుత్వం పాలనపై దృష్టి సారించలేదు అనడానికి ఈ వ్యవహారమే ప్రత్యేక నిదర్శనం. తమిళనాడులో స్టాలిన్ ముఖ్యమంత్రి కాగానే జయలలిత ఫొటోతో ఉన్న బుక్స్, బ్యాగ్స్‌ను యధావిధిగా విద్యార్థులకు ఇచ్చి తమ హుందాతనాన్ని చాటుకున్నారు. పక్క రాష్ట్రం సీఎం చంద్రబాబు.. జగన్ బొమ్మతో గల కిట్లను పంపిణీ చేయాలని, ప్రజా ధనం వృధా చేయకండని ఆదేశించి ఎంతో హుందాగా వ్యవహరించారు. మరి మీ హుందాతనం ఎక్కడికి పోయిందని రేవంత్‌ను నిలదీశారు.

విద్యార్థులకు ఇచ్చిన బుక్స్‌లో కేసీఆర్ పేరు ఉందని, బుక్స్ వెనక్కి తెప్పించడం, ఆ పేజీలను చింపేయడం, ఆ పేజీలపై మరో పేజీ అతికించడం సమంజసమా..? ఈ అనాలోచిత చర్యల వల్ల ప్రజాధనం వృధా కాదా..? చింపేసిన పేజీల వెనుకాల వందేమాతరం, జనగణమన గేయాలు, ప్రతిజ్ఞలు ఉన్న పట్టింపు లేదా..? కేసీఆర్ మీద కోపంతో జాతీయ గీతాన్ని కూడా అవమానిస్తారా..? ఈ ప్రభుత్వానికి ఇది తగునా..? అని సబిత ప్రశ్నించారు. తాము పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ ఆలస్యంగా అందించే సంస్కృతికి ముగింపు పలికి, ఆరు నెలల ముందు నుంచే ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్లి వాటిని విద్యార్థులకు అందించే ప్రయత్నం చేశామని సబిత గుర్తు చేశారు. తాము ఏటా 23 లక్షల మంది విద్యార్థులకు రూ. 108 కోట్లు వెచ్చించి రెండు జతల యూనిఫామ్స్, రూ. 200 కోట్లు వెచ్చించి 1.90 కోట్ల ఉచిత పుస్తకాలను ముద్రించి సకాలంలో అందించామన్నారు. ఇక రాష్ట్రంలో తొలిసారిగా ఏ ప్రభుత్వం చేయని విధంగా రూ. 34.70 కోట్లతో 11.27 లక్షల మందికి వర్క్ బుక్స్, రూ. 56.24 కోట్లతో 12.30 కోట్ల ఉచిత నోట్ బుక్స్ పంపిణీకి శ్రీకారం చుట్టామని గుర్తు చేశారు. విద్యార్థులందరికీ తాము జూన్ 12వ తేదీనే యూనిఫామ్స్, పుస్తకాలు అందజేశాం. ఈ ఏడాది బుక్స్‌తో పాటు బ్యాగ్స్ ఇవ్వమని కేసీఆర్ ఆదేశంతో విద్యాశాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. దాన్ని అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పటికైనా హుందాగా ప్రవర్తించండి. పాలన మీద దృష్టి పెట్టమని ఈ ప్రభుత్వానికి సలహా ఇస్తున్నాను అని సబిత పేర్కొన్నారు. ఇకపోతే సీఎం రేవంత్ సర్కార్ సంకుచిత రాజకీయాలపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మండిపడ్డారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు అన్ని తెలుగు పుస్తకాల్లోని ముందుమాటలో కేసీఆర్ పేరుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఓర్వలేకపోతుందన్నారు. ఇప్పటికే విద్యార్థులకు పంపిణీ చేసిన 2 కోట్ల పుస్తకాలను మళ్లీ వెనక్కి తీసుకోవాలని అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై దేశపతి శ్రీనివాస్ స్పందించారు. 2014లో కొత్త పుస్తకాలు రూపొందించలేదు..



# నీట్‌లో 1563 మందికి గ్రేస్‌మార్కుల తొలగింపు

మొదటిపేజీ తరువాయి..

రద్దు చేయాలని కమిటీ నిర్ణయించింది. వారికి మళ్లీ పరీక్ష రాసేందుకు అవకాశం కల్పిస్తాం. జూన్ 23న పరీక్ష నిర్వహించి ఈ నెల 30వ తేదీలోగా వారి ఫలితాలను ప్రకటిస్తాం‘ అని ధర్మాసనానికి కేంద్రం వెల్లడించింది. ఆ తర్వాతే కౌన్సెలింగ్ ఉంటుందని తెలిపింది. ఒకవేళ మళ్లీ పరీక్ష రాయొద్దని అనుకునే వారు.. గ్రేస్ మార్కులు లేకుండా ఒరిజినల్ మార్కులతో కౌన్సెలింగ్‌కు వెళ్లొచ్చని పేర్కొంది. ఇక, నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణలకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ జరిపింది. వెబ్ కౌన్సెలింగ్‌పై స్టే ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. కౌన్సెలింగ్ యథాతథంగా ఉంటుందని చెప్పిన ధర్మాసనం.. ఈ పిటిషన్లపై రెండు వారాల్లోగానే సమాధానం చెప్పాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కి నోటీసులు జారీ చేసింది. అనంతరం దీనిపై తదుపరి విచారణను జులై 8వ తేదీకి వాయిదా వేసింది. జులై 6వ తేదీ నుంచి నీట్ కౌన్సెలింగ్ ప్రారంభం కానుంది. ఈ ఏడాది నీట్ ప్రవేశ పరీక్ష మే 5న దేశవ్యాప్తంగా 4,750 కేంద్రాల్లో జరిగింది. దాదాపు 24 లక్షల మంది అభ్యర్థులు రాశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులు సాధించారు. హరియాణాలోని ఒకే పరీక్షా కేంద్రానికి చెందిన ఆరుగురు విద్యార్థులకు తొలి ర్యాంక్ రావడంతో అనుమానాలు తలెత్తాయి. ఇంత మంది టాప్ ర్యాంకును పంచుకోవడం వెనుక గ్రేస్ మార్కులు కారణమని ఇటీవల విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలోనే 'ఫిజిక్స్ వాలా' విద్యాసంస్థ వ్యవస్థాపకుడు అలఖ్ పాండే దీనిపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ విద్యార్థులకు ర్యాండమ్‌గా 70 నుంచి 80 మార్కులు కలిపారని అన్నారు. ఇదిలావుంటే నీట్ పై సుప్రీంకోర్టు తీర్పును కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్వాగతించారు. నీట్ లో అవకతవకలపై కేంద్ర ప్రభుత్వం సీరియస్ యాక్షన్ తీసుకుంటుందన్నారు. నీట్ పరీక్షలో సమస్యలకు కారణమైన వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన విషయంలో.. రాజకీయాలు చేయొద్దని సూచించారు. 24 లక్షల మంది విద్యార్థులు నీట్ పరీక్షకు రాశారని చెప్పారు. వీరిలో 15వందల 63 మంది విద్యార్థులకు సంబంధించిన సమస్యను పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. దేశంలో నీట్, ఏఇఇ, తదితర పరీక్షలను విజయవంతగా నిర్వహిస్తోందన్నారు మరోవైపు 15వందల 63 మంది విద్యార్థుల గ్రేస్ మార్కులను తొలగిస్తున్నట్లు తెలిపింది. వీరికి జూన్ 23న మళ్లీ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపింది. మళ్లీ పరీక్షలు రాసే విద్యార్థులకు ఈమెయిల్, మెసేజ్ ల ద్వారా సమాచారం అందిస్తామని తెలిపింది

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967